శ్రీ ర స్తు.

శ్రీరామబ్రహ్మ గురవేనమః.

భాగవతుల కృష్ణదాసులవారిచే

రచియింపఁబడిన,

శ్రీ శుద్ధనిర్గుణతత్త్వ కందార్థములు.

197

ఇది,

అచలపరిపూర్ణులగు వారలకు మిక్కిలి యుపయోగార్థమై

సీతారామాఖ్యచే

తాత్పర్య విశేషార్థ సహితము వ్రాయఁబడినది.

3814

186

చెన్నపట్టణము.

ప్రాతచాకలపేటయందుండు

పమ్మి * త్యాగరాయసెట్టిగారి

శ్రీ రాజరాజేశ్వరీ నికేతన ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడియె.

10—11—1922

ఈగ్రం,

[గ్రంథము నింటాపీరెట్.] [వెల అణాలు. ౧౨.

శిష్యుడు గురుపాదముల

గురుడుశిష్యునికి లెన్సగా బో

శ్రీరస్తు.

విషయసూచిక.

విషయములు.	కందార్థసంఖ్య.
* అవతారిక. ఈ గ్రంథము వినుడని లోకమును ప్రార్థించుట ఈ గ్రంథముయొక్క మహాత్మ్యమునున్ను, ఎవరికొఱకీ గ్రంథము చేయబడెననుటయును, లోకముయొక్క మిథ్యతయును దెల్పుట.	౧,౨,౩,౮
ఈగ్రంథముయొక్క వస్తునిర్దేశము అనగా యెందుకొఱకీ గ్రంథమును జేసినదనుటయు, ఈగ్రంథము దేనిని దెలియజేయునదనుటయు దెల్పుట.	౪,౬,౨౧
గురుపరంపర, వారిప్రార్థన.	౫,౭
పెద్దలను, ఇందుంతప్పులను దిద్ది, ఒప్పులను గ్రహింపుడని ప్రార్థన.	౧౦,౧౫,౧౮
ఈగ్రంథమునందు వ్యాకరణసంబాధములైన తప్పులుండుననుట.	౧౧
ఛందశ్శాస్త్రము దెలియకయే గ్రంథమును రచియించి నందులకు కారణము.	౧౨
పునరుక్తిదోషమునకు సమాధానము.	౧౩
ఆంధ్రకవిత్వంబని దీనిని రోయకుడనుటకు కారణము.	౧౪
తప్పొప్పులు దెలియని దుష్టులదూషణ.	౧౬
సజ్జనులకును దుర్జనులకును భేదము.	౧౭, ౨౪౭, ౨౬౯, ౨౮౨, ౨౮౫, ౨౮౬.
ఆగామికథను దెలుపుట.	౧౯
ఈగ్రంథము గురుశిష్యసంవాద రూపమనుట.	౨౦
గ్రంథము నింతపెద్దదిగా పెంచినందులకు కారణము.	౨౧
శిష్యుడు గురుపాదములను శరణుజొచ్చుట.	౨౨
గురుడుశిష్యునికి తెన్నగా బోధించెదనని ధైర్యముచెప్పుట.	౨౩,౨౯

విషయములు.	కందార్థసంఖ్య.
సాధన లేవియువలదనియు ఒక్క పరిపూర్ణబోధయే గొప్పదనియు, దానిని నీకు ఉపదేశము చేసెదననియు గురుడు చెప్పుట.	౨౪
శిష్యుడు గురుని పరిపూర్ణమెలుకల నెఱిగింపుమని యడుగుట ఎలుకను వదలుటకు మార్గమును దెల్పుమనియు నడుగుట.	౨౫
గురుడు శిష్యునికి మొదట పరిపూర్ణమును పిదప యెలుకను దెలిపి యెలుకను విడిపింప జేయుదునని జెప్పుట.	౨౬
శిష్యుడు గురుని పొగడుట, ప్రార్థించుట.	౨౭, ౨౮
పరిపూర్ణమెలుకల గుఱించి చెప్పుట.	౩౦
శిష్యుడు మరల యుపదేశము చేయుడని ప్రార్థించుట.	౩౧
పరిపూర్ణముయొక్క వివరము. ౩౨, ౩౩, ౩౪, ౩౫, ౩౬, ౩౭, ౩౯, ౪౧, ౪౨, ౪౩, ౪౪, ౪౫, ౫౫, ౬౩, ౬౪, ౭౧, ౭౭, ౭౮, ౧౦౩, ౧౩౭, ౧౩౮, ౧౩౯, ౧౪౨, ౧౪౭, ౧౬౩, ౧౮౮, ౧౮౯	
ఎలుకయొక్క వివరము. ౩౮, ౪౦, ౪౬, ౪౭, ౪౮, ౪౯, ౫౦, ౫౧, ౫౨, ౫౫, ౫౬, ౫౭, ౬౨, ౬౩, ౬౫, ౭౧, ౭౪, ౭౫, ౭౬, ౭౭, ౧౦౪, ౧౦౫, ౧౦౬, ౧౧౩, ౧౩౨, ౧౪౦, ౧౪౩, ౧౪౮, ౧౪౯, ౧౫౧, ౧౫౨, ౧౫౩, ౧౫౪, ౧౫౬. ౧౫౯, ౧౬౧, ౧౬౨, ౧౬౩, ౧౬౪, ౧౬౯, ౧౭౦, ౧౭౨, ౧౭౯, ౧౮౧, ౧౮౭, ౧౮౯	
నిర్గుణదేవ్యము.	౪౫
ఎలుక పరిపూర్ణము నెఱుగనలయుననుట.	౫౨, ౫౮
పరిపూర్ణమును గన్న వెంటనె యెలుక తానె మాయమైపోవుననుట. ౫౩, ౫౪, ౫౮, ౬౦, ౬౯, ౭౦, ౭౨, ౭౩, ౭౪, ౯౨, ౯౩, ౯౬, ౯౭, ౧౦౧, ౧౦౫, ౧౨౬, ౧౩౫, ౧౪౫, ౧౬౭, ౧౭౩, ౧౭౪, ౧౮౨, ౨౦౦	
ఎలుకను (స్వప్నమునందు చూడుము) లేక నశింపజేయు మనుట. ౫౭, ౬౨, ౮౬, ౮౭, ౮౮, ౯౧, ౯౪, ౯౮, ౯౯, ౧౦౪,	
ఎలుకనుత్యపించి పరిపూర్ణమును దెలియుట మేలిమార్గమనుట.	౫౯
ఎలుక పోయినపిమ్మట నెఱుగునదేదియు లేదనుట. ౬౦, ౯౦, ౯౫, ౧౭౨, ౧౭౭	

విషయములు. కందార్థసంఖ్య.

గురుడే యెఱుకను పోగొట్టుటకు సమర్థుడు. ౬౬,౧౦౧.౧౦౨, ౧౩౪,౧౪౧, ౧౫౯, ౧౬౩, ౧౬౪, ౧౬౮,౧౮౦,౧౯౧,౧౯౨, ౨౦౬,౨౦౭,౨౦౮,౨౦౯,౨౧౦,౨౧౭,౨౨౨

మిథ్యయైనయెఱుక నిత్యమైన పరిపూర్ణమునం దేలాగు కలిగె ననుటకు సమాధానము. ౬౭,౬౮

లోకమునకు కారణమేదియనుట. ౭౬

ఆకాశముయొక్క వివరము. ౮౨

కొందరు, చంచలాత్ములు, ఒకప్పుడు ఎఱుకయున్నదనియు, మరియొకప్పుడు లేదనియు చెప్పుదురు. ౮౩

ఎఱుకయొక్క వివరము (లేదని తెలియజేయుట). ౭౯, ౮౪, ౮౭, ౮౮, ౮౯,౯౨,౯౩,౯౪

సంసారమబద్ధమనుట. ౮౫, ౧౦౬, ౧౨౩, ౧౩౨, ౧౩౫, ౧౩౬, ౧౪౪,౧౭౬,౧౯౦,౧౯౧

పరిపూర్ణ మెఱుకల సంబంధము. ౮౬,౮౯,౯౮,౯౯,౧౨౮

ఎఱుకచే పరిపూర్ణము నెఱుగుము. ౯౫, ౧౫౦, ౧౫౪, ౧౫౫, ౧౫౬, ౧౬౦

సంకల్ప స్వరూపము. ౧౦౦

ఇంకేమతమును నీకునలవడు పరిపూర్ణబోధయే యుత్తమ మయినది. ౧౦౭,౧౦౮,౧౦౯,౧౧౦,౧౨౮,౨౦౨

పరిపూర్ణమును గనుము. ౧౧౧,౧౨౩, ౧౨౪,౧౩౧, ౧౩౬,౧౩౭, ౧౩౮, ౧౪౪,౧౪౫

ఈబోధ నీ కిష్టమైనయెడల గ్రహింపుము. ౧౧౨

లోకులమాటలను వినకుము. ౧౧౫,౧౧౬,౧౧౭,౧౧౮,౧౧౯,౧౨౦ ౧౨౩,౧౨౫,౧౨౬,౧౨౭,౨౧౩

మాయయొక్క చిత్రము. ౧౨౧

పరిపూర్ణమునందు ప్రపంచాదులు లేవనుట. ౧౨౩

మూఢులు పరిపూర్ణముయొక్క సత్యతను తెలియజాలరు. ౧౩౦

నేననునది యేది. ౧౩౧

విషయములు.	కందార్థసంఖ్య.
గురుశుశ్రూషాఫలము.	౧౩౩
పరిపూర్ణ మెఱుకను తెలియజాలదు.	౧౪౬
నేను అనునది నిజముకాదనుట.	౧౫౭
ఎఱుకలోని సమాచారములు పరిపూర్ణము నెఱిగినపిమ్మట గానరావు.	౧౬౭, ౧౭౧, ౧౮౩, ౧౮౮, ౨౦౨
ఎఱుకను త్యజింపనివారి సాంగత్యమువద్దనుట.	౧౬౬
పరిపూర్ణమును గన్నపిదప యెఱుకను గ్రహింపరు.	౧౭౭, ౧౮౫, ౧౮౬
ఎఱుకనుత్యజించిన పరిపూర్ణమును గ్రహింపుము.	౧౮౩, ౧౯౨, ౧౯౮
గురుబోధ.	౧౮౪, ౨౦౩, ౧౫౩
కుజనులకీబోధందెల్పకుము.	౧౮౯, ౨౪౧
ఎఱుకను వదలిన యాతఁడెట్లుండును.	౧౯౩, ౧౯౪, ౧౯౫, ౧౯౬, ౧౯౭, ౨౪౬
బోధను మఱువకుము.	౧౯౯
మొదట వినదని చెప్పి పిదప పరిపూర్ణబోధ కావలయునను వారి విధము.	౨౦౧
పరిపూర్ణమును బోధించు గ్రంథములను వినుము చదువుము.	౨౦౩, ౨౦౪, ౨౦౫
దుష్టసంగతి వలదనుట.	౨౧౪, ౨౧౫, ౨౧౯
సద్గురులక్షణము.	౨౧౮, ౨౨౬, ౨౭౦
మంత్రములు, వాటిలక్షణము.	౨౧౯, ౨౨౦, ౨౨౧
గురుని కర్తవ్యమనుట.	౨౨౩, ౨౨౪
శిష్యుని దృష్టాంతము జూపుమనుట.	౨౨౫
ఎవరు గురువులుకారు.	౨ ౬, ౨౩౫
గురుశుశ్రూషావిధము.	౨౨౭, ౨౨౮, ౨౨౯, ౨౩౦, ౨౩౧, ౨౩౨, ౨౩౭, ౨౩౮, ౨౩౯, ౨౪౦
అహంకారులు సద్యైన శిష్యులుకారనుట.	౨౩౩, ౨౩౪,
గురునింద గూడదు.	౨౩౬
పరిపూర్ణబోధ యెక్కుడనుట.	౨౪౨

విషయములు.	కందార్థసంఖ్య.
గురుశిష్యు లెట్లుండవలయుననుట.	౨౪౩, ౨౪౪, ౨౪౫, ౨౫౦, ౨౬౭
శిష్యుడు గురునకు దూరముగా నుండవలయుననుట.	౨౪౭, ౨౫౭
గురుశుశ్రూష జేయుము.	౨౪౯, ౨౫౮
పరిపూర్ణబోధయందు వింత లేవియు లేవనియుండువారి బ్రతుకు.	౨౫౦
తనవారి సాధులపై భక్తి యుండనేరదు.	౨౫౨
పరిపూర్ణజ్ఞుల కేఈమర్మము దెలియును.	౨౫౪, ౨౫౫, ౨౬౮, ౨౭౧, ౩౦౧
నీవు నన్నాశ్రయించితివి గావున నేనీకీబోధ దెల్పితిని.	౨౫౦, ౨౬౬, ౨౮౩, ౨౮౪
గురుశిష్యులు ఒకరినొకరు మరువకూడదు.	౨౫౯, ౨౬౨
ఇంకెవ్వరీబోధను నీకెఱిగింపరు.	౨౬౦
ఎఱుక మార్గములు.	౨౬౧
పెద్దలను నిందజేయకుము.	౨౬౩
నీకు పెత్తనమువద్దు.	౨౬౪
గురుడు శిష్యున కడుగకయే ఉపదేశము చేయును.	౨౬౭
దుర్జనునకు జ్ఞానము కలుగనేరదు.	౨౭౩
దుష్టులు నాగ్రంథమునందు తప్పులే వెదకుచుందురు.	౨౭౪
శిష్యుడు గురునితో యెఱుక తొలగిపోయెనని జెప్పుట.	౨౭౬, ౨౭౮, ౨౭౯, ౨౯౫, ౨౯౬, ౨౯౭
మరల గురుడు బోధించుట.	౨౮౦, ౨౮౫, ౨౮౬, ౨౮౭, ౨౮౮, ౨౮౯, ౨౯౦, ౨౯౧, ౨౯౨, ౨౯౩, ౨౯౪
నీవు నాకు సరియైనశిష్యుడు అని చెప్పుట.	౨౮౧
శిష్యుని ఎన్నెన్నో బాధలం బెట్టితినని గురుడు జెప్పుట.	౨౮౨
కృష్ణదాసులవారి నిశ్చయము.	౨౯౮
కృష్ణదాసుల వారి వంశవర్ణన.	౨౯౯
కృష్ణదాసులు దేశాటనము జేసితిననుట.	౩౦౦
ఫలశ్రుతి.	౩౦౨

విషయసూచిక సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీ శుద్ధనిర్గుణతత్త్వ కందార్థములు.

తాత్పర్య విశేషార్థము.

కందార్థం॥ జనులార జననమరణము । లనుదోలఁగం ద్రో
యఁజాలు లక్షణయుతమై । వినువారికిఁ గనువారికిఁ । దనలా
వెచ్చిఁ గించు దీనిఁ దప్పకవింటే ♦ అప్పుడె వారలెప్పుడుగంటే ♦
గనుక వినబుద్ధయితే వినుఁడు చదివెదమీకె । కనుఁగొన మన
సైతే కనుఁడీపుస్తకమంత తప్పకవింటే ♦ అప్పుడె వారలెప్ప
డు గంటే । ౧॥

తా. ఓమనుష్యులారా; చావుపుట్టుకలనుండి విడిపించి, ఆ
త్మస్వరూపమును నెఱిగించునదియు నైన, పై జెప్పబోయెడు సీగ్రం
థాంశములను బాగుగా నెఱుగుడు. దీనిని చదువగలవారు చదువుడు.
లేని యెడల నే జదివెదను. మీరాలాలకింపుడు. దేనినైనను పూర్తి
గా జేయుట మంచిదని తాత్పర్యము. ౧॥

కం॥ వినవలె కనవలె ననుచును । మనమందునఁ గోర్కె
గల్గు మనుజులె వినుఁడీ । వినఁజేసెద గనఁజేసెద । ఘనముగు
నీబోధ వినఁగఁగన వొల్లనట్టి ♦ వారు చనుఁడు తోఁచిన
త్రోవఁబట్టి ♦ తినుమంటెపులి వల్లదని లోకులన వింటి । గను
కనిది వినవలెనన నోరాడదు వినఁగ గన నొల్లనట్టి ♦ వారు
చనుఁడు తోఁచిన త్రోవబట్టి॥ ౨॥

తా. ఓమానవులారా; ఈ గ్రంథమును చదువ వలయునని
కోరిక యున్నవారలే చదువుడు. వినవలయునన్న వాంఛ గలిగినవారే
వినుడు. చదువను, వినను, నిష్టములేనివారు, యిష్టమువచ్చిన తెరు

వున నేగుడు. తినుమని యెంతవేడినను పులిభుజింపదను లోకోక్తి వినలేదా. ఇష్టము లేనివారి నెంత వేడినను వారికి యిష్టములేని పనిని చేయరు. కావున నేనట్టివారిని చదువుడని, వినుడని వేడను. ఇష్టమున్న యెడల వినవచ్చురు, చదువవచ్చును. లేనియెడల నూరకయుండవచ్చును. ౨॥

కం॥ ననుమిము నే గని పుస్తక । మును జేసితి దీని మీరు
ముదమున వినుఁడీ । యనుటయు మిము నను మీరలు । గ
నుఁగొని వినుపించుమనుట కల యట్టిమాట ♦ బోధను మే
ల్కొఁగనలేదెచోట ♦ ఘనులార యిటువంటి కలలో ముచ్చ
టలాడి । గనుగొని మీరుమేల్కని మేల్కొల్పుఁడు నన్ను
కల యట్టిమాట ♦ బోధను మేల్కొగనలేదె చోట॥ ౩॥

తా. ఓజనులారా ; మిమ్ముఁను నేనుజూచి, నేనీ పుస్తకమును వ్రాసితిని ; మీరు దానిని వినవలయునని వేడుటయు, మీరు నన్ను గాంచి మాకాపుస్తకమును వినిపింపుడనుటయు, నివన్నియు స్వప్నము. జాగ్రత్తతో జేరినవి కావు. జాగ్రతకు నీ ప్రపంచ జ్ఞానము లేదు. మనమీ స్వప్నములోనే అన్నిపనులు చేయుచును. మీరు ఈ కల నుండి లేచి నన్నును లేపుడు. మనయింద్రియములకు గోచరమగు నీ వస్తుప్రపంచమంతయు మిథ్య అబద్ధము.

వి. అవస్థలు మూడువిధములు, సుషుప్తి, స్వప్నము జాగ్రత్త అని, ఇందు సుషుప్తి (నిద్ర) అవస్థయందు, బుద్ధి యొక్క వ్యాపారమేమి యుండదు. స్వప్నావస్థయందు బుద్ధికి నబద్ధమునవి నిజముగా దోచును. (మిథ్యయైన ప్రపంచము నిత్యముగా తోచుచున్నది.) జాగ్రదావస్థయందు నిజము నిజముగా తెలియబడును. మిథ్యయైన ప్రపంచమును మనము సత్యమని దలచుచున్నాము గాన మనము స్వప్నమునం దున్నాము. 3.

కం॥ ఒరులోరులు నేను నేననిఁ యొరులను దను నెన్న జెలుఁ
గకున్న బయలులో । సరుదెంచి తన్నుఁ దాఁగని । పరులను గ
ని లెన్సయేను బరులని యనుచు ♦ నెఱిఁగెడు నెఱుక బయలుం
డఁ గనుచు ♦ నిరతము తానెందు నిలువ కుండుటకునె । విర

చించితి నెఱుక వినినదిల్లదు నేను బరులని యనుము♦ నెఱిగెడు
నెఱుక బయలుండఁగనుచు॥ ౪॥

తా. తనకును నితరులకును భేదమునెంచని పరిపూర్ణమును, తనకును నితరులకును భేదముపాటించు నెఱుక తనకుగల వివేకముచేత నెఱింగి, తన యబద్ధతను తెలిసికొని వఱుగె త్రిబోవునని తెలుపుట కొఱకై యీ గ్రంథమును జేసితినని భావము.

వి. ఎఱుకయనగా ప్రపంచసంబంధవివేకము. ఈ వివేకముచేతనే, పరిపూర్ణమును నెఱుగవలయును. పరిపూర్ణమనగా పరబ్రహ్మము. పరిపూర్ణమును దెలిసికొన్నపుడు, యెఱుకయొక్క యబద్ధము బైటపడును. ౪.

కం॥ శ్రీమించు నచలబోధను । నే మహాత్ముండు చేసి
యొగఁ జల్లెను సీ । భూమిన్ సుజనులకొఱకై । రాముండ
గు గురుని శివరామదీక్షితులన్ ♦ దలఁచి యప్పారావు గుణ
తతులన్ ♦ ప్రేమతో బొగడెదొ భూమిసద్గురుని । రామ
సీతారామ స్వామికిన్ మొక్కి శివరామదీక్షితులన్ ♦ దలఁచి
యప్పారావు గుణతతులన్॥ ౫॥

తా. ఈలోకమునందు,సజ్జనులకొఱకై, యేమహాత్ముడు,యచలబోధను ప్రకటింపజేసెనో,అట్టిశివరామదీక్షితులనుహృదయమునందు నర్చించి, అప్పారావులవారి సద్గుణములను బ్రస్తుతించి, పరమసీతారామస్వాములకు దండప్రణామంబు లాచరింతు నని భావము.౫.

కం॥ ఎఱుకనుగలలోపలనే । నరుదెంచితి మీరలటు లరు
దెంచితిరీ । యెఱుకనను నేనుమీరలు । నెఱుకతోడను వాడి
మనుచు నెఱఁగెడికొఱకు ♦ గ్రంథముఁ జేసితి నెఱిఁగియీవరకు♦
గురుబోధంచు మమీరు నరులారిచేకొంటి । యెఱుకనుకలలోని
నెఱిఁగినదిల్లదం చెఱిఁగెడికొఱకు ♦ గ్రంథముఁజేసితి నెఱిఁగి
యీవరకు॥ ౬॥

తా. ఓజనులారా ; ఎఱుకయనెడు స్వప్నమునందు మనమందరము జన్మించితిమి. ఈస్వప్నమునందే మృతిజెందువారము. పరిపూర్ణము యొక్కబోధ (జ్ఞానము) వలన యెఱుక యనెడు స్వప్నము నశిం

చును. దీనిని గురువుయొక్క నుపదేశముగా గ్రహింపుము. దానికే యీగ్రంథమును జేసితి నని భావము.

వి. ఎఱుక ప్రపంచ సంబంధమై నవివేకము కావున యిది నిజముగాని జ్ఞానము నిజమైనదిగాదు. ౬.

కం॥ శ్రీమత్సీతారామ। స్వామి కృపంజెప్పనయ్యె సదస
ద్రహితం। బేమి పదార్థమొ దానిని। నీమహిఁ గందార్థములుగ
నిదివినరయ్యా ♦ యోజనులార యిటుగానరయ్యా ♦ వేమాఱు
నేనిమ్ము వేఁడుకొంటియ సుమ్మీ। నామీఁద కృపఁజేసినను జదువు
మని మీరలిదివినరయ్యా ♦ యోజనులార యిటుగానరయ్యా॥ ౭॥

తా. శ్రీమత్సీతారామస్వాములవారి కృపచే, సత్తును నసత్తును గానిది యైన పరిపూర్ణముయొక్క బోధను, కందార్థములుగా వ్రాసితి. నాపై ప్రీతియుంచి నన్ను చదువుమని వినుము. లేదా మీరలే చదువుకొనుడని తా.

వి. సత్తనగా నీశ్వరుడు. అసత్తనగా జీవుడు జీవేశ్వరుల రెంటికిని భిన్నమైనది పరిపూర్ణము. అదియే పరమాత్మ. ౭.

కం॥ శివరామదీక్షితులశి। ష్యనయుండప్పయ్యమంత్రి యత
నిశిష్యుఁడే। భువిపరశురామవంశో। ద్భవు సీతారాములతని
భక్తుఁడ సుమీ ♦ తద్బోధప్రయుక్తుఁడ సుమీ ♦ స్తవనీయు
లగుమీ రుత్సాహముతో నీక। థ వినుఁడు నేఁగందార్థములచే
వినుపింతు భక్తుఁడ సుమీ ♦ తద్బోధప్రయుక్తుఁడ సుమీ॥ ౮॥

తా. శివరామదీక్షితులవారిముఖ్యశిష్యుఁడు అప్పయమంత్రి. అతని శిష్యుఁడు పరశురామవంశోద్భవుడైన సీతారామస్వాములు. నేనువారిశిష్యుఁడను. అచలబోధను నెఱిగినవాఁడను. పూజ్యులగుమీరు నీకథను వినుఁడి. నేనుకందార్థరూపముగా నచలబోధను నెఱిఁగింతును. ౮.

కం॥ మనసిచ్చి వినుఁడి యికఁనొక। మనవిదినా పాలిగురుని
మదిలోపలనే। నునుచుకొని పద్దలాజ్ఞను। బనిబూనుక చేసితిట్టి
పరముల విన్నఁగ ♦ దప్పొప్పు లేర్పఁడ దిద్దుఁడన్నఁగ ♦ ఘనమతి
మంతులు గనుకఁ బ్రార్థించితి। నను మీకటాక్షేక్షణాల పీఠిం
పుమఁబదముల విన్నఁగ ♦ దప్పొప్పు లేర్పడ దిద్దుఁడన్నఁగ॥ ౯॥

తా. నాగురువును మనస్సున నెంచుకొని పెద్దలాజ్ఞచేతనేరచి యుంచిన నీకందార్థములయందలి తప్పొప్పుల నేర్పఱచి, తప్పులను దిద్దుదురని బుద్ధిమంతులను వేడుచున్నాను. నను శ్రీకేగంటిజాపుల జూచుచు నీ పద్యములను వినుఁడని భావము. ౯.

కం॥ విని మీరిది దిద్దుండని। పనివడి ప్రార్థింపనేలపరుసము
నినుమే। నసువర్ణముఁ జేయుననునె। తనకై తానెను సన్నిధా
నమందుంటే ♦ తెల్పుఁడీ యనుమానమిందుంటే ♦ మనవిఁజే
యునేపాలిమ్మని వేఁగతల్లినిఁ । దనకై తాని స్పను దయచేసి
తాసన్నిధానమందుంటే ♦ తెల్పుఁడీ యనుమానమిందుంటే॥౧౦॥

తా. మిమ్ములను నీగ్రంథమునందున్న తప్పులను దిద్దుడని నే వేడుట పనావశ్యకము. ఇనుముస్పర్శవేదికడకు బోయిన తరువాత తనుబంగారముగా మార్పుమని వేడవలయునా. స్పర్శవేదికదగ్గరనున్న నే యినుముతనకుతానే బంగారమగుచున్నది. ఇందులోనేమైనను దోషమున్న యెడల తప్పక తెలియజేయుడు. గోవు తనదూడ తన్ను పాలిమ్మని నడగకయే, దగ్గరనున్నదూడకు పాలిచ్చుచున్నదిగదా. అట్లనడుగకయే మీరలీ, గ్రంథమును చదువునప్పుడు తప్పులను దిద్దుదురని భావము. ౧౦.

కం॥ అప్పకవీయాంధ్రగ్రంథము। లొప్పుగ మాఘాదు లే
నునొఁజదివి కృతిజె। దప్పని కవులకు సమముఁగ। దప్పులు
లేకుండఁజెప్పఁ దరమౌనెకృతిజె ♦ యూహను జేసితి మఱినేనీకృ
తిజె ♦ గొప్పపక్షులతోటి కొమనపక్షులు సాటి। యుప్పరవీ
ధినిఁగూటాడటందుకుఁదరమా నెకృతిజె ♦ ఊహనుజేసితిమఱి
నేనీకృతిజె॥ ౧౧॥

తా. అప్పకవీయము మొదలగు నాంధ్రగ్రంథములను, మాఘము మొదలగు సంస్కృతకావ్యములను, బాగుగా చదివినకవులతో సరిగా కవిత్వముచెప్పుటకు నాకుశక్యమా, (కాదనిభావము.) ఈగ్రంథమును యూహచేత రచించితిని, ఆకాశమార్గమునందు నెగురుటకు, చిన్నపక్షులు పెద్దపక్షులతోసాటియగునా (కాదనిభావము) అట్లనే నును గొప్పకవులతో సాటికానని భావము. ౧౧.

కం॥ ఛందము తెలియఁగక పద్యము। లెందుకుఁ జేసెదవటంచు నిలజనులన నే। సందేహింపక చేసితి । నిందునఁదప్పున్న మీరర విదిద్దెదరనుచు ♦ నేఁజదివినఁజెవియొగ్గివినుచు ♦ నందముగాఁ జి త్తమందిట్లు తలపోసి । కందార్థములు మీముందర। బెట్టితి నివి దిద్దెదరనుచు ♦ నేఁజదివినఁజెవియొగ్గివినుచు॥ ౧-౨॥

తా. నన్ను ఛంధశ్శాస్త్రమును చదువకనేల నీపద్య కావ్యమును రచియించెదవని యనేకులునా క్షేపించిరి. నేనును, దప్పులున్న యెడల మీరు దిద్దుదురనియు, చదివిన నాసక్తితో వింతురనియు, మనస్సునయెంచి, నీగ్రంథమును, భయములేక రచించి మీముందఱనుంచితినని తా. ౧-౨.

కం॥ పునరుక్తిగలిగియుండిన । వినికోపము సేయవలదువేఁ డుకొనియెదన్ । వినువారలుదూరార్థముఁ । గనవలెదగ్గఱటం చుఁ గల్పించినాను ♦ తెలియకగాదీ గ్రంథములోను ♦ జననిజ నకులుదాముతనయులపునరు క్తి । వినఁగోరుదురుతప్పించకనేన ది తెలిసి కల్పించినాను ♦ తెలియకగాదీగ్రంథములోను॥ ౧౩॥

తా. ఈకందార్థములయందు, నొకమాఱుజెప్పినదే మరలమరల జెప్పియుండినయెడల, పునరుక్త (మరలజెప్పుట) దోషమనియెంచినా మీద కోపపడవలదు. తెలిసికొనుటకు కష్టమైన యంశములను.శీఘ్ర ముగా మీరు నెఱుగుటకొఱకై నట్లుజేసితిని. కావలయుననియే నట్లు జేసితిని గాని తెలియమిచేత గాదు. తమబిడ్డలు యనేకమార్లు చెప్పిన దే చెప్పుచున్నను, తలిదండ్రులు సంతోషింతురుగాని కోపపడరు. అట్లు మీరును నామీద కోపపడవలదు. అనిభావము. ౧౩.

కం ॥ ఇదియాంధ్రకవిత్వంబని । మదికోయగఁదగదుదీని మర్మమరయుఁడీ । పదియాఱువన్నెపసిఁడిని । ముదమునఁ దోల్ పెట్టుచముట్టకుండుదురా ♦ లోకులుచేతఁపట్టకుండు దురా ♦ యిదిగాకకులహీనుఁడిచ్చిన ద్రవ్యము।విదితముగానెం తవేత్తలైనను దానిముట్టకుండుదురా ♦ లోకులుచేతఁబట్టకుం డుదురా॥ ౧౪॥

తా. ఇది తెనుగుగ్రంథమని దీనిని నగౌరవముగా జూడవలదు. ఇందలి సారమును బాగుగా గ్రహింపుము. మేలిబంగారమును దోలుపె

ట్టియుండుంచినను వానిని లోకులు గ్రహింపకుందురా (గ్రహింతురని భావము.) ధనమును కులభ్రష్టుఁడిచ్చినను కులీనులు గ్రహింపకుందురా గ్రహింతురు. అట్లే మీరును నీ గ్రంథమును సందులో జెప్పబడియుండు విషయము కొఱకై గ్రహింపుఁడని భావము. ౧౪.

కం॥ ఆసాంతంబీగ్రంథము । ప్రాస యతుల్యబ్దగణము భావము యుక్తుల్ । సూచి సరిపడని చోటను । నీసభలోఁ బెద్దలెల్ల నివిదిద్దవలెను ♦ దిద్దినది నామదికందవలెను ♦ మీసాటివారికి వేసటలిందుం డు। నాసాటివారి బ్రతుకేసాటిగాకుండు నివిదిద్దవలెను ♦ దిద్దినది నామదికందవలెను ॥ ౧౫॥

తా. ఈ పద్యములయందు, నేమైనను యతి ప్రాస, గణములయొక్కయు ; భావములయొక్కయు దోషములున్నచో వాటిని విసుకుజెందక దిద్ది నాకు దెలుపవలయును, మీవంటి గొప్పవారలే విసుకుజెందనయెడల మే మేమాత్రము భావము. ౧౫.

కం॥ తప్పొప్పులు రెండెఱుగని। తప్పెతనందుండుదీనిఁ దప్పనగాయుక్। తప్పునుపరుసకుఁజెప్పెదఁ దప్పును చాలించుమనుచు సభవారువినఁగా♦ సరేన చేయుని సభవారిల్లనఁగఁ ♦ జెప్పిన వినకుండు తప్పవాని దెసుఖ్ము। దప్పంగలిగిన వెనుక గొప్పవారి ద్దొను సభవారువినఁగ ♦ సరేన చేయుని సభవారిల్లఁగా॥ ౧౬॥

తా. తప్పనకును, సరికిని భేదము నెఱుఁగజాలని దోషము, తమయందుండఁగా, నీపద్యములయందు దోషములు జూపకు నాతప్పును మనుష్యులమాటలు సరిగావు. అట్టివారు లేమియు మాట్లాడవలదు. సభ్యులందఱు సరియనిన్ముగ్ధ దానిని తప్పని చెప్పుట సరిగాదు. ఒప్పును తప్పని చెప్పినవాఁడు గొప్పవాఁడు కానేరఁడు. ౧౬.

కం॥ ఇలుసొచ్చి గ్రామసింహాను। కిలదొంతులు గూల్చి నింటిగరిత లొరుగుఁడొం । తులు చక్కఁజేతు సటునటె। యిల సుకవిజనో క్తితప్పలెంచు మ్ర జ్ఞుఁడు♦తప్పొప్పులుగాంచు సజ్జనుఁడు♦తులలేనిబుద్ధిమంతులు సర్వజ్ఞులుమీరుఁ। దెలియునాతెలఁపు నేఁ దెలిపెద నికతప్పలెంచు దుర్జనుఁడు ♦ తప్పొప్పులు గాంచు సజ్జనుఁడు॥ ౧౭॥

తా. గృహములయందు, కుక్క లుదూరి, కుండలనుబద్దలుచేసిన యెడల, కులభామినులు వాటిని బయటపడతోతురు. అట్లే సజ్జనులైనవారు, నామనస్సును బాగుగా నెఱిగి నాయందలితప్పులను దిద్దుదురని తా.

కం॥ తనగొప్పనెంచ రేమో। జనులనితలపోసిసాధు జనకృత కవితల్। విన రితరులువినం గోరిన; వినకనరా దనుచుమనసు విరుచుదుర్జనుఁడు॥ వినిపించునువేడ్క సజ్జనుఁడు॥ కనవచ్చు ముంజేతి కంకణాలకువేడ్క। ఘననిల్వుటద్దముగావలెనా॥ మనసు విరుచుదుర్జనుడు॥ వినిపించునువేడ్క సజ్జనుఁడు॥ ౧౮॥

తా. లోకులు తన్నుగొప్పవానిగా నెంచవలయునని, సాధువులురచియించిన గ్రంథములను చదువవలదని, దుర్జనుడైనవాడు బోధించును. సజ్జనుడు వినుడని వినిపించును. చేతనున్న కంకణములను చూచుకొనుటకు గొప్పనద్దము గావలయునా, అట్లే స్పష్టములయిన విషయములను దెలిసికొనుటకు గ్రంథములు కావలయునా యనిదుర్జనుడు జెప్పి యందఱను జెఱచును. సజ్జనుడు మంచి గ్రంథములను వినిపించునని భావము. ౧౮.

కం॥ ఆగామికథనునిట్లని। బాగుగవినిపింతుఁజెవులపండువుగాఁగ। న్నాగమనిగమోపనిష। త్సాగరమథితార్థమెల్లసాంగోపాంగముగ॥ దయతోవినుఁడీ సాంగోపాంగముగ॥ ప్రాగర్థచరమార్థయోగములకునం। యోగముగావించి నేగుర్తెఱిగినంత సాంగోపాంగముగ॥ దయతోవినుఁడీ సాంగోపాంగముగ॥ ౧౯॥

తా. ఇక నీగ్రంథమున చెప్పబోవు విషయమును ముందుగా నే మీకు దెలిపెదను. వేదములందుండు నుపనిషత్తులను మహాసముద్రమును బాగుగాచిలుకుటచే (చదువుటచే కలిగిన సారము [యనగా నాయనుభవమును] మీకు బాగుగా వినిపించెదను. జీవాత్మ పరమాత్మ రెండును గొక్కటేయను నిజమైన విషయమును నే నెఱిగినంతవఱకు మీకు జెప్పెదను. మీరు పెద్దబుద్ధితోసి వినుడని భావము. ౧౯.

కం॥ మోదమునఁ బ్రొద్దుపోకను। వాది ప్రతివాదులగుచు వరగురుబిష్యుల్। వాదించిరనుచునొకసం। వాదముఁ బన్నితి

నిగలఁగ వదలక వినుఁడీ ♦ మొదటినుండి తుదవఱ్ఱకుఁ గనుఁడీ ♦ వే
దాంతార్థమును వేత్తలు మీరిందు । నేఁదేది సవరించు డిదె నా
విజ్ఞాపన వదలకవినుఁడీ ♦ మొదటినుండి తుదవఱ్ఱకుఁ గనుఁడీ॥ ౧౦॥

తా. కాలహరణము కొఱకై, వాదిప్రతివాదుల వలె గురు శి
ష్యులు వాదించునట్లు గురుశిష్య సంవాద రూపకముగ నీగ్రంథమును
రచియించితిని, దీనిని మీరు యేకచిత్త పరాయణులై యాలకింపుడు.
వేదాంతశాస్త్రజ్ఞులు, యిందలితత్త్వమునందు నేమైనను పొరబాటు
లున్నచో దిద్దుమని నాప్రార్థన యనిభావము. ౧౦.

కం॥ కొంచెములో సరిపుచ్చక । పెంచితి నీగ్రంథమునుచుఁ
బెద్దలలుగకఁడీ । మించిన వేద్యను వినుఁడీ । పెంచిన యర్థంబు
నే జెప్పెద లోకు లెల్ల ♦ నర్థము తెలిసి మదినుల్లసిల్లఁ ♦ బెంచితి
పెంచితి కొంచెముఁ వెడలుపు । నుంచుండె నదిలోతెంచెంచి నా
మదినిఁ జెప్పెద లోకులెల్ల ♦ నర్థము తెలిసి మది నుల్లసిల్ల॥ ౧౧॥

తా. నామనోతత్త్వమును, లోకులందఱు పొరబాటులేక సరి
గా తెలిసికొని సంతోషమును జెందుటకై, నేనీగ్రంథమును కొంచెము
చిన్నదిగా చేయక విస్తరించితిని. ౧౧.

కం॥ సాధన సంపత్తియుగల । సాధకుఁ డొకఁడుండు ఘోర
ద సంసారములో । బాధపడలేక తన పు । ణ్యోదయమున
గురుని గాంచి యురుతరభక్తిన్ ♦ కోరెను మోక్షము
యుక్తిన్ ♦ బోధజేయు పుణ్యపురుష మాకొల్లను । సాధించఁ
దగు ముఖ్యసాధనమెదియను నురుతరభక్తిన్ ♦ కోరెను మోక్ష
మార్గముతో యుక్తిన్॥ ౧౨॥

తా. సాధనచతుష్టయము యొక్క సంపదగల యొకానొక పు
ణ్యపురుషుడు ఈ సంసారాబ్ధియందలి కష్టములు భరియింపజాలక తనని
పుణ్యముచేత నొకగురుని జూచి, భక్తితో ఓ పుణ్యమూర్తి నావంటి
యజ్ఞానికి జ్ఞానోపదేశము చేయుము. నేను చేయవలసిన ముఖ్యమైన
కార్యమెద్దియో తెల్పుమని ప్రార్థించి నమస్కారము చేసెను.

శి. వేదాంతోపదేశము ముముక్షువులకును జేయుదురు. ముంగానే
యిష్టము లేనివారు వినవక్కరలేదని చెప్పబడియున్నది గదా; ఉ

2

ప్రదేశమున కర్తృడైన వాడు నధికారి యనంబడును. అధికారి సాధనచతుష్టయ సంపత్తి గలిగి యుండవలయును. అవి యెవ్వి యనగా; మొదటిది. వివేకము. [జగత్తునకున్ను, ఆత్మకున్ను, భేదమునెంచు జ్ఞానము] రెండవది. వైరాగ్యము. [భోగసాధనమైన సకల విషయములయందును గల దుఃఖదోషముల నెఱింగి వాటిని త్యజించు మనోభావము.] మూడవది. శమాదిషట్కము [1] సమము. మనస్సును విషయములనుండి నిగ్రహించుట [2] దమము (ఇంద్రియములను ఇతరవిషయములనుంచి నాకర్షించుట,) [3] శ్రద్ధ (గురువచనమునందు భక్తి) [4] సమాధానము (మనస్సును యేకాగ్రముగా నుంచుట.) [5] ఉపరతి (ఒకమారు త్యజించిన వస్తువు మరల తెటస్థించి నపుడు తిరస్కరించుట) [6] తితీక్ష. ఆకలి దప్పి మొదలగునాటిని సోస్పుట (ఈపై చెప్పబడిన ఆరున్ను శమాదిషట్కమనబడును.) నాలుగవది ముముక్షుత్వము. మోక్షమునందిచ్ఛ ముముక్షుత యనంబడును. ఇవియన్నియుగలవాడే యధికారి, మూలమునందు పుణ్యపురుషుడని యు చెప్పబడియున్నది. దానియొక్క యర్థమేమనగా, మలవిక్షేప దోషరహితుడని, ఆవరణము కుమానుదోషములు గలవు. అవియెవ్వియన మలము (పాపము,) విక్షేపము, [మనస్సు నొకచోట యనగా పరబ్రహ్మయందు కదలక నిలువలేక పోవుట,] ఆవరణము [జ్ఞానికానుంట] అధికారికి మొదటి రెండు దోషములును యుండకూడదు. మొదటిది గంగాది స్నానములవల్లను, రెండవది దేవోపాసన వల్లనున్ను పోవలయును, తరువాత జ్ఞానబోధ వల్ల మూడవ దోషము పోయి మోక్షమునొందగును. ౨౨.

కం॥ శరణాగతుండగు శిష్యుని । గరుణామృత దృష్టిచేత
గని మోదమును । ప్పిరికొను మృదువాక్యములను । బరిమ
దయాళిండను గురుండు భక్తిపిసుమనను ♦ సంశయ మింక
బాధింపదనెను ♦ పరిపూర్ణ మొకటి లేనియెఱు కొకటియుం
డు । బరిపూర్ణ మెఱుకల నెఱిగి యెఱుకనుమాను భక్తవిను
మనను సంశయ మింక బాధింపదనెను॥ ౨౩॥

తా. నీవే గతియని శరణుచొచ్చిన శిష్యుని ప్రేమతో వీక్షించి సతిని లేవనెత్తి, సంతోష మతిశయిల్ల, నతనితో నిప్రకారముగా నుం

డెను. ఓ శిష్యా నే జెప్పబోవు దానిని శ్రద్ధతో వినుము. నీ కింకమీఁదట ప్రపంచము మొదలగువాటిని గుఱించి, సందేహము లేమియు యుంటవు సత్యమైనటువంటి పరిపూర్ణమనియు, అసత్యమైనట్టి యెఱుకయనియు రెండుగలవు. నీవు రెంటిని బాగుగా జెలిసికొని సబద్ధమైన యెఱుకను వదలి పెట్టుము. ఆవదలి పెట్టుటతోడనే, యెఱుకతో సంబంధించిన నీప్రపంచమును గుఱించిన దుఃఖములు నశించును ప్రపంచము మొదలగునవి సబద్ధమని నెఱుంగుదువు.

వి. దుఃఖములు మూఁడువిధములు, అవి యెట్టివియన అధ్యాత్మికము, అధిభౌతికము, అధిదైవికము, వీనిని తాపత్రయ మనియు నందురు; ఆత్మను ఆశ్రయించి యున్నట్టి స్థూల సూక్ష్మ శరీరాదికము వలన పుట్టిన దుఃఖము, అధ్యాత్మికము; ఉ॥ రోగము, క్షుధ, దప్పి మొ॥ జ్ఞానేంద్రియములకు విషయమైనవాటివల్లగలిగిన దుఃఖము. అధిభౌతికము. ఉ॥ చోరులు సర్పములు మొదలగు వాటివలన గలుగు దుఃఖము. జ్ఞానేంద్రియములకు విషయముకాని వాటివలన గలిగిన దుఃఖము. అధిదైవికము. ఉ॥ పిశాచములు గ్రహములు మొదలగు వాటివలన గలుగుదుఃఖము. ౨౩॥

కం॥ ఏ సాధనముం జేయకు మే సాధనసంకటంబు లేకయె విను మా
యయ్యా । నే సాధువుచే విన్నది । యే సాధన జేసి బోధ నెఱిఁ
గొంటి నెటుల్ బోదు ♦ సాధనలందు ముక్తి రాదు ♦ ఏ సాధనల జోలి
యే నొల్లననిసిన్ బానఁ జేసితి నేను పరిపూర్ణబోధనే నెఱిఁగిం
టి బోరు ♦ సాధనలందు ముక్తి రాదు॥ ౨౪॥

తా. ఓ శిష్యా ; హఠయోగము మొదలగు అష్టాంగయోగాభ్యాసలను వదలి పెట్టుము. వాని వలన యుక్తయోగము లేదు నే సాధువులచే యుపదేశము పొందినదై నీ యుచలబోధను, నీకు నుపదేశించెదను. యోగాభ్యాసము చేయ నని ప్రమాణము చేయుము.

వి. యమ నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణ, సమాధులనునవి. అష్టాంగ యోగములు. ఇవి శరీర దార్ఢ్యమునకు పనికివచ్చునేగాని బోధను తెలియ జేయవు. ౨౪.

కం॥ గురువరి పరిపూర్ణం బన । నెఱుకైన నవి యందు నెట్టు

లెఱు కుద్భవము । దెఱుక చను చోటు నెయ్యది । యెఱుకను
నేనెట్లు విడుతు నెఱిఁగింపు మనెను ♦ అంతనె గురుఁ డెఱిగింతు
ననెను ♦ చరణ ధూళిని రెండు కరములఁ గొని తన । శిరమున
ధరియించి శరణని యాశిష్యుఁ డెఱిఁగింపు మనెను ♦ అంతనె
గురుఁ డెఱిఁగింతు ననెను. ౨౫॥

తా. ఆశిష్యుఁడు గురుపాదములకు ప్రణమిల్లి యిట్లని యడిగెను. అయ్యా, పరిపూర్ణమనియు నెఱుక యనియు రెండు గలవనియు నందులో పరిపూర్ణము నిజమనియు ఎఱుక యబద్ధమనియు సెలవిచ్చితిరి. అట్టి లేని యెఱుకకు జన్మ స్థాన మెద్ది. దానిని త్యజించు టెట్లు, దానిని తెలుపుము. ౨౫.

కం॥ మొదట నచలము నెఱిఁగించెద । విదితముగా లేనియె
ఱుక వివరింతుఁ బయిన్ । మదినెఱుకను విడిచి పిదప । మది
లో నామాట నమ్మి మఱి వింటివేని ♦ సంశయ బుద్ధి మానితి
వేని ♦ పరమగురు నినుఁ జూచి బళిపెబాసీ శ్రోత వ । కెదురు
లేదను నట్టు లిలలో చేసెద మఱి వింటివేని ♦ సంశయ
బుద్ధి మానితివేని॥ ౨౬॥

తా. శిష్యా ; నీకు మొదట నచలమైన [నిత్యమైన] పరిపూర్ణమును తెలియజేసెదను. పిమ్మట చలనమైన (అనిత్యమైన) లేని ఎఱుకను నెఱిఁగించెదను. కడపట నెఱుకయొక్క యబద్ధతను తెల్పుదును. నామాటను నమ్మి నడచుకొంటివేని, నిన్ను పరమగురుడు మెచ్చునట్లు జేసెద నని భావము. ౨౬॥

కం॥ మీరెంత వారు గనుక నె । వ్వరితో మీపాద సేవ సిద్ధిం
చుటకై । లేరింక వారు జగమున । లేరని నామదికిఁ దోఁచెఁ
దెన్నగ వినుఁడీ ♦ ఆజ్ఞను మీరు లేదు గనుఁగొనుఁడీ ♦ యేరీతి
వినుమంటె నారీతి వినియెద । మీరానతి యిమ్ము నామదిక
దోఁచె దెన్నగ వినుఁడీ ♦ ఆజ్ఞకు మీరు లేదు గనుగొనుఁడీ॥ ౨౭॥

తా. అయ్యా ; మీరు మహాత్ములని తెలిసి గదా మీదగ్గరకు వచ్చితిని లోకములో మీకు సమానులు లేరని నేను నమ్మెదను. మీ రానతిచ్చిన నట్లు నడచెదను. నా కుపదేశము జేయుము. ౨౭.

కం॥ ముద్దుల నైనను దొల్తురు । బాగున్న
పాల్పేతురు మీ । పద్దికి వచ్చిన గని పరి । శుద్ధ
సూక్తులు చెప్పి ♦ అందుకు దగిన యుక్తులు గుప్పి ♦ పెద్దలచ
మీ ప్రసిద్ధి విని వచ్చితి దిద్దండి నేనట్టి బుద్ధిహీనుండ నన్ను సూ
క్తులు చెప్పి ♦ అందుకుఁ దగిన యుక్తులు గుప్పి॥ ౨౮॥

తా. ఓ స్వామీ; తమరెంతటి నవివేకి నైనను, వివేకముగలవానినిగా జేయుదురు. పామరుల, పామరత్వమును నశింపజేయుదురు. బుద్ధిహీనుడైన నాకు నచలబోధను నందుకు దగిన యుక్తియుక్తములైన పాటువలతో నాకు దెలియునట్లు నుపదేశింపుము. తమయొక్క పాండిత్యము జగద్విఖ్యాతముగా నున్నది. ౨౮.

కం॥ మూటిగను బోధ నామది । నాటెన దింకఁ జాలు చాలు
నని నీనైనీ । నోటను బలికెను దాకను । పాటువలను జెప్పుచుం
దు నరెరా నామాట ♦ రాఁగోరుదు మఱినే నీమాట ♦ మూటికొ
క్కటి చెల్లుమాటని దెలియుము । మాటిమాటికినట్టి పాట లేటికి
నింకనరెరా నామాట ♦ రాఁగోరుదు మఱినే నీమాట॥ ౨౯॥

తా. ఓ స్వామీ; ఈ పరిపూర్ణ బోధను నేను మనఃపూర్వకముగా నమ్మెదను. ఈ బోధ నాకు బాగుగా పట్టినది. నీవింక చాలునను వరకు నేను పాటువలను జెప్పుచుందును. ఊరక మాట్లాడే దానివల్ల నేమి ప్రయోజనము. ౨౯.

కం॥ తా నే ననకను నుండిన । దానికిఁ బేరేమి బయలు
దా నే నను నద్దె । నే ననెదవు నేనెవ్వరు । లే నెఱుకని నమ్మి
యుండి లేనే లేనను మీ ♦ అట్టులంటు లేనే లేపుసుమీ ♦ లేనే
లేనని నేను లేక పోయిన నెనుకఁ । దానుండు కద యంటిదా
నెట్లెఱిఁగెద నీవు లేనే లేనను మీ ♦ అట్టులంటె లేనే లేపుసుమీ॥ ౩౦॥

తా. తాను, నేను, అని చెప్పుచుండుటయే (అహం భావము) అపూర్ణమగుటంబడును, నేను, నేను అని జెప్పదవేల, నేను, యను నీవు యెవ్వడవు అబద్ధమె నటువంటి నిత్యమైనదన్ని అయినవి నేకము [జూసిన లేని ఎఱుకను] అబద్ధమని యెఱిగిన తరువాత ఈ భేదముండదు. ఎఱుక నే

యబద్ధమైన తరుణమం యెఱిగేవాడైన నీవునిజమూ. ఉండేదిన్ని యెఱిగేదిన్ని అబద్ధము. ౩౦.

కం॥ సురాజ్ఞ యిచ్చి యుంటిరి। నేరుపుతో బయలు నెఱుక
నెఱింగించి సయిగ। పేరణతు నెఱుకసని। యెట్లారీతిని నెఱు
గవలెను మయ్యా (మొక్కెదను♦అనుమానము చేయకెయ్యె
డను ♦ సారెకు మీపాద జలజయుగ్మము నాహ। త్సారం స
ముగ నిల్పి సలుపుచు పూజనో యయ్యా (మొక్కెదను. అను
మానము చేయకెయ్యెడను॥ ౩౧॥

తా. ఓ; స్వామి, మొదట పరిపూర్ణమును, పిమ్మటయెఱుకను విశదముగాజెప్పి తరువాత యెఱుకను నాశము చేయుమని జెప్పితిరి. మీరుచెప్పిన ప్రకారము చేయుదును. నేనుమిమ్మ నెప్పుడును భజించుచుందునని నమస్కారముగావించెనని. తా. ౩౧.

కం॥ పుట్టుట గిట్టుట లేకయుం। బుట్టెడు గిట్టెడునెఱుకను పోడి
మెఱుంగక। పట్టుపలెం గనల కుండును। బట్టబయల్ ఇట్టి
చక్కం భావింపం దగును ♦ నెఱుక చేత సేవింపం దగును ♦
పట్టిమాశల చేతం బట్టుపడకను సి గుట్టుదేశిక గొప్ప గట్టిగం ద
లుసుక భావింపం దగును ♦ నెఱుక చేత సేవింపదగును॥ ౩౨॥

తా. జననమరణములు లేని పరిపూర్ణము చలనమేమియు లేక చటువలె స్థిరముగా నుండును. జననమరణములతో గూడినది యెఱుక, అట్టి యెఱుకచేతనే పరిపూర్ణమును నెఱుగవచ్చును. లేనిపోని యాశలను వదలిపెట్టి, గురుముఖముగా నుపదేశము జెందిన యెడల, నాయెఱుక యొక్క సాహాయ్యమువలననే పరిపూర్ణమును నెఱుగవచ్చును. ౩౨.

కం॥ ఎఱుకైన రీతినుండును। నెఱుక నవశ్యంబలంచు నె
న్నిన యెఱుకగ। ఎఱుగుదు ననిసను నెఱుకే। యెఱుగుటదు
ర్లభముసుమ్మి యీయుత్త బయలు ♦ ఎఱుగు నె యెఱుక
నెఱుకని బయలు ♦ పెరుగదు విరుగదు మెరుగదు తరుగదు
అఱుగదు కరుగదు తినుగదు మొరుగదు ఈయుత్త బయలు♦
ఎఱుగునెయెఱుక నెఱుకని బయలు॥ ౩౩॥

తా. శిష్యా; యెఱుక దాను అన్నివిషయములను నెఱుగుదునని

యెంచును. ఎఱుక నెఱుకను నిత్యమని యెఱుగును. పరిపూర్ణ మెఱుకను నిత్యమని యెఱుగదు. పరిపూర్ణ మెఱుకను యెఱుకగా [అనగా నిజమైన జ్ఞానముగా] నెంచదు. పరిపూర్ణమునకు పెరుగుట విరుగుట యెఱుగుట తగ్గుట కరుగుట తిరుగుట నొడుగుట మొదలగు నవస్థలు యేమియు లేవు ఎఱుక తన్ను తాను నిజమని యెంచును పరిపూర్ణ మట్లు యెంచదు. 33.

కం॥ పలుకునఁ బలుకగ రాకను । దలపోసెద మనిన మ
దికిఁ దగులక యెప్పుడున్ । మఱలు గ్రుచ్చ సందు లేకను । గలి
గినదే బ్రహ్మ బయలు గదర మాయన్న ♦ యిదిగో చూడు
కదల కున్న ♦ పలుకన్నఁ బలుకక తెలుపన్న తెలియక ♦
చలిమంచు నాలుక నలియక నీ చూడు గదర మాయన్న ♦
యిదిగో చూడు కదలకున్న॥ 34॥

తా. శిష్యా: పరిపూర్ణమును మాటలు వర్ణింపజాలవు. మనస్సు సంకల్పించి గుర్తించి యాలోచన చేయుటకు [మననము] నసాధ్యము. అదియు త్రిగుణములకు లొంగని బ్రహ్మమై యున్నది. అంతా వ్యాపించియున్నది. తానేమియు కదలదు. మనస్సునకు యాలోచించుట కిట్టిదని చూపగా నెఱుగను, అనగా మనస్సునకు తెలుపోయదు, చలికి నలుకదు. ఎండకు యెండదు. నీటను తడవదు. ఎల్లప్పుడును నొకటే రీతిగా నుండును — దీని గురుముఖముగా తెలిసికొనుము. 34.

కం॥ నామమ్మి ధ్యేయ మెయి చూపెద। కామ క్రోధాదికముల గ
లయు నదికే మే। బాపు తెలుగ దితరులు। నన్నే మనిరను
మాయ పల్కెడి బట్టబయలు♦ దీనిక గ్రమ్మెక్కెడ దిరిగి చేసేలు♦
నామరూప క్రియలైన లన్నియు విడాచి। యేమని యనరాక
యేకమై యున్నది యింబట్టబయలు ♦ దీనిక గ్రమ్మెక్కెడ దిరిగి
చేసేలు॥ 35॥

తా. శిష్యా పరిపూర్ణము తన శక్తిని యితరులకు తెలుపదు. అరిషడ్వర్గములకు లోబడదు. త్రిగుణములుండుట నలుగు యెఱుకించిన పాపములును దాటిపోవును. తన్ను యితరులు భావించిన గాని చూపించిన గాని బయలు పలుకదు. అట్టి పరిపూర్ణమును. దేవతలందరు గ్రమ్మె

శ్రీసద్గురుతత్వ కందార్థములు.

శుద్ధ రూపక్రియావృత్తులను. మిాతినది దానిని ఇట్టిద నిచెప్పుటకు వలవి కాక యున్నది. అది ఒకటేను దానికి రెండవది లేదు.

౩. మనుష్యునకు శత్రు రూపమైనదిగా అరిషడ్వర్గము. మనుజుని నివి ఆరు విధములైన సంకెళ్ళ వలె బంధించి యున్నవి అవియెవ్వియన కామము, క్రోధము లోభము, మోహము, మదము, మాత్సర్యము. ౩౫.

క॥ దానము ధర్మము సగుణ । ధ్యానము ప్రతిమార్చ
నంబు జప తప తీర్థ । స్నానములు ముక్తిదము లని । మానవు(
లొనరించు బయలు మాటాడ దేము ♦ ఎటుకే లేదు మాటాడ
దేమి ♦ జ్ఞానులు కానలేక సిపనక నేననక నొక్క । మేనైన
తాగాక మితిమిాతి యున్నది మాటాల దేము ♦ యెటుకే
లేదు మాటాడ దేము॥ ౩౬॥

తా. శిష్యా మనుష్యులు దానము. [ఈవి] ధర్మము [న్యాయమార్గమున నడచు కొనుట.] ప్రతిమార్చనము. [విగ్రహములను ఆరాధించుట.] జపము [దేవతా నామస్మరణ జేయుట.] తపము [ఒక దేవుని గురించి, ఆహారాది నియమములతో తపస్సు జేయుట.] తీర్థస్నానములు [గంగాదినదులయందు, స్నానము జేయుట.] మొదలగు కార్యములను మోక్షము కొఱకు జేయుదురు. పరిపూర్ణమునకు యెటుక [అనగా ప్రపంచ సంబంధమైన వివేకము] లేదుగాన, దానికి నేను నను అను, భేదబుద్ధి లేదు అదనన్నిత్రి వ్యాపించి యున్నది. దానికి స్థూల శరీరము మొదలగు శరీరములు లేవు. ౩౭.

క॥ పంతింతోసు యున రాదివింతలు చేయునది యున్నవిధ
ములగనికే । చింత లెటుంగని దిబయు । లెంతోసు నేవియ్న
వింతుపిలుబూడ వృక్షగా ♦ జలుపుట వినుట కదు పద్దకథగా ♦
సంతతి మొకరీతి సకల దేశముల యం । దంతట నిండి యున్న
దగా పరిపూర్ణము. ఇదిక మాద వృక్షగా ♦ చెలుపుట వినుటకదు
పద్దకథగా॥ ౩౮॥

తా. పరిపూర్ణము ఉనాలి యును చిన్నాటును పిలుకాదు. అది పవింతయును నెఱుగదు. దానికి యేవిధమున విచారమును లేదు. యెల్ల

తాత్పర్య విశేషార్థము.

చోట్లయందును నెల్ల కాలముల యందును నొకటే విధముగ పరిపూర్ణమును వ్యాపించి యుండునట్టి పరిపూర్ణమును, నీ కెట్లు నొకటగు తనయా త్మస్వరూపమని. తాత్పర్యము.

కం॥ ఆకాశాదిక భూతా । నీకాత్మక మగుచు నీయాజగమున్నెట్టి । దాకడ పోకడ గలదై । ప్రాకటముగ దీని
లోను బట్టబయలిదిరా ♦ కాదని యన్న వట్టిపల్కిదిరా ♦ లోక
త్రయము తనలో పల దిరుగంగ। జోకతో నుత్త దానిజో తెలుగ
దిది యే మొబట్టబయలిదిరా ♦ కాదనియున్న వట్టిపల్కిదిరా॥ ౩౮॥

తా. శిష్యా, ఎందుకవలన నెఱుగబడుచున్నది జగత్తు పంచభూతములయొక్క వికారముగాను. వి. అప్పు, [జలము] పృధివి, (మన్ను) ఆకాశము, అగ్ని, వాయువు యివి పంచభూతములు. ఎందుక వుత్పత్తి నాశములతో గూడుకొన్నది. ఆయెందుక చేత తెలియబడుచున్న పరిపూర్ణము జూడుము. అదియే సత్యమైన పరిపూర్ణము. ఇదియే నబద్ధమైన యెందుక. ఎందుకవల్ల తెలియబడు నీజగత్తంతయు పరిపూర్ణమునందే గనబడుచున్నది. పరిపూర్ణమునకై తేనో నెందుకయొక్క సమాచారమే మియు దెలియదు. ౩౮.

కం॥ తెంకోప గింతములుగా । దండే ఝషాదికము లన్ని
తనలోపలను । ద్దండతె నుండిన బోయిన । నిండుసముద్రం
బు నెఱుంగ కుండు నెప్పటికి ♦ బరిపూర్ణమిట్లుండు నెప్పటికి
ఎండమావుల రీతినుండెడు బ్రహ్మాండ। ముండిన బోయిన రెం
డు గుర్తెఱుంగక యుండు నెప్పటికి ♦ బరిపూర్ణమిట్లుండు నె
ప్పటికి॥ ౩౯ ॥

తా. శిష్యా, మహాసముద్రమునకు నెట్లైతే తనయందుమత్స్యాదిజలజంతువులు వుండియుండేది లేనిది తెలియదో నట్లు నీపరిపూర్ణమును మహాసముద్రమును తనయందు గాడమావులవలె నెందుకను వోచు, బ్రహ్మాండముయొక్క యుత్పత్తి నాశములను నెఱుగదు. ౩౯.

కం॥ యెందుకతో వచ్చిన విశ్వం। బెందుకతో జనుగాని
నిన్నివి బయలై తే। యెందుకతో రాదెందుకతోం బో। వెందు
కతో సందేము లేదు, ఇది నిశ్చయమురా।ఉండుండి యీయె

(౧) శుద్ధనిర్గుణతత్త్వ కందార్థములు.

ఉ॥ రా! యెఱుక నెఱిగిన వస్తువెఱుకని దెలియుము।
ఎఱుక వలన వెలుగదు బయలిట్టిదట్టిదియన నిది నిశ్చయమురా!
ఉంచుండు. యూరామెఱుకతానౌర॥ ౪౦॥

తా. ఎఱుకవలన నెఱుగబడ్డ నిజగత్తాంతయు, ఎఱుకతోనే నశించును. పరిపూర్ణమట్లుగాదు. అదియెఱుకవలన కలుగలేదు. కావున నది యెఱుకతో నశింపదు. పరిపూర్ణమునకు నెఱుకతో నేలాటి సంబంధమున్ను లేదు. తానెల్లప్పుడున్ను నొక్కటే విధముగా నుండును. ఎఱుక యొక్కనునికి యెఱుకకే దెలియును. పరిపూర్ణమునకు యెఱుక ఇట్టిదని తెలియదు. ఎఱుక తాను తానని సహాంభావమును బొందియుండును. ౪౦.

కం॥ రవి తమసమున్న దెలుగునె। ప్రవిమల దానాగ్ని
చెదలుం బట్టు పెలుగునే। దినమును రాత్రియు రాత్రిని, దన
మెఱుగునె లేమి లక్ష్మీదేవి యెఱుగునా! అన్నము భూ
దేవి యెఱుగునా! భవనాశస్థితిలు కాపాడేటి యెఱుకను।
భవనాశస్థితి లేని బయలెట్లెఱుగును లక్ష్మీదేవి యెఱుగునా!
అన్నము భూదేవి యెఱుగునా॥ ౪౧॥

తా. శిపాక్షసూర్యుడంధకారమునెఱుగడు. ప్రజ్వలించుచున్న కార్చిచ్చునకు చెదలు అనునది యేమో తెలియదు. పగటికి రాత్రిగూర్చి దెలియదు. రాత్రికి పగటి సమాచారమేమియు తెలియదు. దారిద్ర్యమును లక్ష్మీదేవియు నెఱుగదు. ఉద్ధమ్మును నైవేద్యమున్నదో యేమో దెలియదు. అట్లె ప్రతివస్తువులకును దానికి విరోధమైన గుణములు గలిగిన వస్తువుయొక్క సమాచారమేమియు దెలియదు గదా; కావున, జననమరణములతో గూడిన యెఱుకయొక్క సమాచారము, దానికి విరోధములైన గుణములు గలిగినదనగా జననమరణములు లేని పరిపూర్ణమునకు యేలాగు దెలియగలదు. అనగా దెలియదనుట. ౪౧.

కం॥ ఎఱుకైన భూతపంచక। మెఱుకకు జననము లుకలి
యుహ్వాదయము గళమున। శిరమును నయ్యేను గ్రమమున।
ధరణిమొదల్ చేసియిట్లు తెలియా గురుదెఱుగు! గగనము బ

యిలం చనరాని దెఱుఁగు ♦ నెఱుఁగ కాకాశమె పరిపూర్ణమను
చు కొం । దఱు బల్కిరిదివిని గుఱిదప్పి యుండేవు తనయా గు
రైఱుఁగు ♦ గగనము బయలంచన రాని దెఱుఁగు॥ ౪౨॥

తా. శిష్యా; ఆవిఱుకకు పృథవ్యాదిపంచభూతములే నాధారము. అదివాటితోనే జేయబడియున్నది. దాని గాలుసేతులు పృథివి వలన గలిగినది. దానినడుము అప్పువల్ల గలిగెను. హృదయము (గుండెకాయ) తేజస్సుచేత గలినది. కంఠము వాయువు వలన గలిగెను. శిరము నాకాశము వల్లనున్న గలిగెను. దీనినినీప్రులెస్సగా నెఱుగుము. కొందఱు పరిపూర్ణము పంచభూతములలో నొక్కటైన నాకాశమే యని జెప్పెదరుగాని నది వట్టిమాట, నిజముగాదు. అంతయు వ్యాపించియుండు పరిపూర్ణమును నొక్క నాకాశమని జెప్పుట తప్పుగదా. ౪౨.

కం॥ విత్తే చెట్టయిపుట్టును । విత్తేవిత్తనము రీతి వెలయును
ధరపై। విత్తునకుఁ జెట్టుకు వేఱే । విత్తన మొకటున్న దనిన విన
గూడదోయీ ♦ తనకుఁదాఁబుట్టును వినవోయీ ♦ విత్తుచెట్టు
లంటెంటి విధమీ భూమెఱుఁగ వి। ట్టు త్తబయ లెఱుఁగదు నత్తుచి
త్తును రెంటి విన ♦ గూడదోయీ ♦ తనకుఁదాఁ బుట్టును
వినవోయీ॥ ౪౩॥

తా. శిష్యా; ఒకచిన్నవిత్తునుండి నొకగొప్పవృక్షముపుట్టును మరల నావృక్షమునుండి యే యనేకవిత్తులు కాయును. విత్తును. వృక్షమున్ను నొకదానికొకటి పరస్పరము కారణములుగా నుంటున్నవిగాని వీ రెంటికన్న కారణమయిన వస్తువు వేరేయింకొకటి లేదు. విత్తునకును వృక్షమునకును గల సంబంధము భూమి యెఱుగదుగదా, అదేప్రకారముగా పరిపూర్ణముకును సత్తుచిత్తుల సంగతి నేమియు దెలియదు. ౪౩.

వి. చిత్తు అనగా జ్ఞానము సత్తు అనగా నిత్యమైనది.

కం॥ చెట్టు మూలము విత్తునకుఁ జెట్టుకు మూలంబు విత్తు
క్షితిపై నెంచుకో । బుట్టినఁ వచ్చిన రెంటిని । గట్టిగఁదా నెఱు
గకుండు గదరాయీ నేల ♦ నసింతెఁ గనునోన వేల ♦ పుట్టు
చు గిట్టుచు నాలుపాంచు తను వెఱుక। ఇట్టి విచిత్రము లెన్నటె
ఱుఁగదు బయలు గదరా ఈనేల♦ నవిరతిఁగనుఁగొన వేల॥ ౪౪॥

తా. శిష్యా; విత్తునకు కారణము వృక్షము. వృక్షమునకు కారణమువిత్తు, భూమికి నివి యుండేదిలేనిది యనే సమాచార మేమియు దెలియదు. అదేవిధముగా పరిపూర్ణము జననమరణములతో గూడి నటువంటి యెఱుకనుగాని నీ జగత్తును గాని నెఱుగదు. ౪౪.

కం॥ కనుమూసినఁ గను దెఱచిన । కనుమఱుగింతైన లేక
కానంబడుచుండు । గనుఁగొనశక్యముఁగాకను । ననిశము నొకరీతి
నుండు నతడే నిర్గుణుఁడు ♦ వినికని వెతల నతఁడొందఁ డెపుడు ♦
వెన్నెల లోపల వెలగ కాయలరీతి । నున్నవిశ్వము నెఱుకనె
న్నడు నెఱుగనియతడే నిర్గుణుడు ♦ వినికని వెతల నతడొందఁ
డెపుడు. ౪౫॥

తా. కన్నుమూసికొని యుండినను, లేక దెఱచుకొని యుండినను పరిపూర్ణము, స్పష్టముగా కనబడుచుండును. అటుల గనబడుచుండినను దానిని ఇట్టిదని చెప్పుటకు నసాధ్యముగా నుండును. వాక్మానసముల రెంటికిని గోచరముగానిదిగా నుండును. అట్టివానినే పరిపూర్ణమందురు. వాడేనిర్గుణుడు. అతని నీప్రపంచమును గుఱించి గాని లేక యెఱుకను గుఱించిగాని నేమియు దెలియదు. వెన్నెలయందు వెలగ కాయలుగనబడుకీతి, వానినియందును జగత్తు మొదలగునవి దోచుచుండును. ౪౬.

కం॥ ఎఱుకే దేహేంద్రియములు । నెఱుకే వర్ణాశ్రమ
మును నెఱుకే శ్రుతులుం ఎఱుకేనీవును నేనును । నెఱుకేసతి
సోదరాదు లెఱుఁగుము వత్సా ♦ నేఁదీర్చెదనిదిగో సంశయము ♦
హరిహరబ్రహ్మాది సుర నరగిరిసరి । తరుమృగ చరాచరము
లెఱుకయునియెఱుగుమువత్సా ♦ నేఁదీర్చెదనిదిగోసంశయము॥ ౪౭॥

తా. బిడ్డా; మన దేహము, కర్మేంద్రియములు జ్ఞానేంద్రియములు. బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులనెడుచతుర్వర్ణములు. బ్రహ్మచర్యగార్హస్థ్య వానప్రస్థ సన్యాసాశ్రమములు, వేదములు, స్మృతులు, నీవన్నియు యెఱుకనేగాని వేరుగాదు. నీవు, నేను అనుటయు నెఱుకయే. భార్య, సోదరులు మొదలగువారును లెఱుకే త్రిమూర్తులును, కొండలు మొదలగు నచేతనములును, దేవతలును, మనుష్యులును, మృగము

లును యెఱుకే. నేను నీయభీష్టమును దీర్చెదను. ౪౬.

వి. వాక్పాణి పాదపాయూపస్థలను నయిదును కర్మేంద్రియములుత్వక్చక్షుశ్శ్రోత్ర జిహ్వా ఘ్రాణేంద్రియములను నయిదును జ్ఞానేంద్రియములు.

కం॥ ఎఱుకే విద్యావిద్య। నెఱుకే ప్రణవంబు నాదమెఱు
కే కళయు । న్నెఱు కే బిందువు చిత్స । త్తెఱుకేయానందమని
యు నెఱుఁగు సమబుద్ధి ♦ నీనామాట లెఱుకేనిబుద్ధి ♦ యెఱు
కే నిర్గుణ సగుణమెఱుకే యెఱుగున నిట్టు । లెఱుకను నిదియెం
త యెఱుఁగ జేసితి నీవిట్లెఱుగు సమబుద్ధి ♦ నీనామాల లెఱుకే
నిబద్ధి॥ ౪౭॥

తా. శిష్యా; విద్య, అవిద్య, ఓంకారరూపమైన ప్రణవము, నాదము, కళ, బిందువు, చిత్తు, ఇవన్నియు యెఱుకనేగాని వేఱుగాదు. ఆనందము ఇప్పుడు నీవు నేనుమాట్లాడు మాటలున్న, సగుణ నిర్గుణబ్రహ్మములయందలి భేదమున్న ఎఱుక. యేఎఱుక తన్ను దానిట్లు దెలిసికొనును వీటిని నేను నీకు జెప్పుచున్నాను. నీవున్న సరియైన బుద్ధితో నెఱుగుమని. తా. ౪౭.

వి. పరివిచారము చేయుటకు ముందఱ నిజముగా దోచుచు, విచారముజేసిన వెనుక సబద్ధముగా దెలియబడునో అదియే అవిద్య.

కం॥ ఎఱుకే యిహాపర సౌఖ్యము । లెఱుకే జ్ఞానంబు
జ్ఞేయ మెఱు కే మోక్షం । బెఱుకే భక్తి విరక్తులు । నెఱుకే
సంకల్ప మనియు నెఱుఁగు సత్కీర్తి ♦ ఎక్కడికొర యెఱుకే
సంపూర్తి ♦ యెఱుకే జీవుఁడీశుఁడెఱుకే తదేకాంతి । మెఱుకే
సర్వమునే గుర్తెఱిఁగి చెప్పితి నీకిలెఱుఁగు సత్కీర్తి ♦ యెకడ-
డికొర యెఱుక సంపూర్తి॥ ౪౮॥

తా. ఈలోకమునందును, పరలోకమునందును, గలుగుసౌఖ్యములున్న, ఎఱుకయొక్కవికారమే. జ్ఞానమున్న, జ్ఞానసాధనమున్న. ఎఱుకయే, మోక్షమనునదియు ఎఱుకయే. భక్తి, వైరాగ్యములున్న నెఱుకయే. తుదకు సంకల్పముకూడ యెఱుకయే. పరిపూర్ణము నెఱుగకముందఱ, ఎఱుకకు సంపూర్తి కలుగనేరదు, జీవేశ్వరులు, ప్రత్యేకము

గా నైనను కలిసియైనను ఎఱుక యొక్క వికారము లేను. నేనుసర్వమును దెలిసినవాడనుగాన నీకుజెప్పుచున్నాను, నీవు దీనిని బాగుగా దెలిసి కొని యశస్సును జెందుము. ౪౮.

కం॥ చింతలతోఁటననెఱుకే। వింతలపుట్టిల్లనంగ వెలసిన
దెఱుకే। తంతుల పేటననెఱుకే। పంతములకు జూడ మూలబ
లమన్న దెఱుకే♦ జగజ్జాల స్థలమన్న దెఱుకే♦ భ్రాంతుల కెల్ల
ను పట్టణమనఁజెల్లి। కాంతల పురుషులఁ గలిగించుటకు మూ
లబలమన్న దెఱుకే♦ జగజ్జాల స్థలమన్న దెఱుకే॥ ౪౯॥

తా. శిష్యా; ఎఱుక ఎల్లదుఃఖములకున్ను పుట్టినిల్లు సమస్త ఆశ్చర్యములకున్ను తిరుగుచోటు తంత్రములకు నెల్లకాపురము ఎల్ల పంతములకున్ను ఆధారము. ప్రపంచ సంబంధమైన వింతల కన్నిటికి జన్మస్థానమైన ఈజగత్తంతయు ఎఱుకయె. సర్వవిధములైన భ్రాంతులకును నివాసస్థానము. ప్రజాసృష్టికిని మూలకారణమైనదయు నెఱుకే.

కం॥ అన్నియుఁ దానై తనకవి। యన్యగ వేఱనుచు నోటఁ
బలుకుచు మఱితా। నన్నిఁటి నెఱిఁగెడి యెఱుకై। యున్నానని
యెఱుక కెఱుకే యూహింపుచుండు♦తనలోఁదానె మూహింపు
చుండు నెన్నో విచిత్రాలి యెఱుక సేతలువింటె। యున్నదిలేదు
లేకున్నది కలదని యూహింపుచుండు ♦ తనలోఁదానె మూ
హింపుచుండు॥ ౫౦॥

తా. సర్వము తానుగా యుండగా, అన్నిటిని తనకంటె భిన్నమైనవిగా జెప్పుచుండును. మఱియు తాను అన్నిటిని ఎఱుగుటకు సమర్థమనియు ఎఱుక తనలోతాను నూహించుచుండును. తనమీదనే మాహా వికారము జెందియుండును ఉన్నది లేనట్టును, లేనిది ఉన్నట్టును యుండు నీయెఱుకయొక్క కార్యములు చూడగా, ఆశ్చర్యమగుచున్నది. ౫౦.

కం॥ వినుమూర్ణ నాభితా బు। ట్టినమీదట సృజనసేయు
టసము హరించుట ఘనమగు పట్టణకోట్లను। దనలోపలి దాఁ
చుకను దానట్టెదనును♦ అట్లనె యెఱుక తాఁ బుట్టికనును♦
పసిబూని బ్రహ్మాండ సంతములను। క్షణములోపలఁ ద్రుంచి

కనరాక వేవేగఁ దాఁ పట్టుచునును ♦ అట్లనె యెలుక తాఁబుట్టి
కనును ॥ ౨౧॥

తా. శిష్యా; సాలెపురుగు ఎట్లైతే తాను తన దేహమునుండియే దారమునుదీసి, పెద్దపెద్దగూడులను అల్లి కడపట తాను ఊరుపేరు లేక మాయమైపోవునో. అట్లే ఈ ఎలుకయు. బ్రహ్మనాశమునందు పుట్టి అనేకకోట్ల జీవరాసులను సృష్టించి, తాను మాయమైపోవును. తాను దీనికన్నిటికి సాక్షిగానుండును. బ్రహ్మాండమంతయు సృజించి, దానిని మరల నశింపజేసి మాయమైపోవును. ౨౧.

కం॥ తలిదండ్రులు జీవేశులు । నిలవ్యోమము లేమి మేలునె
ఱుక మరపులుఁ । కలమేల్కలు రుక్మాస్త్రం । బులుసీరన్నము
లు ప్రకృతిపురుషుండాల్ మగండు ♦ గానై యెలుక కెలుకన
బడదు ♦ తెలిసిబయలున్న దని తెలిసిన తెలివిచేతనె దీనిదీసి
వేయుము ప్రకృతి పురుషుండాల్ మగడుఁ గానై యెలు కనె
లు కనబడదు॥ ౨౨॥

తా. శిష్యా; తల్లియు, తండ్రియు సత్తైన ఈశ్వరుడును, అసత్తైన జీవుడును, పృథివ్యాకాశములును, దారిద్ర్యమును, భాగ్యమును, జ్ఞాపకమును, మరపును, స్వప్నజాగ్రదావస్థలు, వెలుతురు చీకటియు, నీరును, అన్నమును, ప్రకృతియు, పురుషుడును, జాయయు పతియు ఇవన్నియు ఎలుకవల్ల గలిగినవి. ఎలుకను సరియైన జ్ఞానమని చెప్పెను. ఇన్నివిధములైన రూపములలోనుండు ఈ యెలుక సాహాయ్యమునసే పరిపూర్ణమును బాగుగా గుర్తెరుగుము. ఆ పరిపూర్ణమును దెలిసికొని బ్రహ్మజ్ఞాని అయిన వెంటనే ఈ ఎలుకను నశింపజేయుమని తా. ౨౨.

కం॥ ఒక దేహధారితనువున । సకలావస్థలు జనించి చనిన
విధమున । స్వకలంకమైన బయలున బ్రకాశితమై లేని యెలుక
బయలుండఁజూచి ♦ తనముచ్చట పరికించి లేచి ♦ యొకకాంతి నే
పైన నుండులకును లేక సకలము తన వెంటఁ జనుదేరఁ బట్టి
బయలుండఁజూచి ♦ తనముచ్చట పరికించి లేచి॥ ౨౩॥

తా. ఒకానొకనాఁడు, తద్రోగ నివారణముయిన వెంటనె రోగ

ములుయెట్లైతే తనకుతానె మాయమైపోవునో, అట్లెపరిపూర్ణజ్ఞానముగలిగిన వెంటనే యెఱుక, కొంతసేపైనను నిలువక తన పరివారముతో మాయమైపోవునని. తా. ౫౩.

కం॥ మెలకువ సుషుప్తిలోపల । నేలాగునఁ దనకుదానె యే తెంచెనొగు । ర్తాలీల బయలులోపల । వాలాయము తనకుఁదానె వచ్చునోయన్నా ♦ వచ్చిపోచ్చి చచ్చునో యన్నా ఈలోపలనే బట్టబయలున్న దెత్తిగిఁతే। నేలోకమునవిల్వఁజాల దెఱుఁగకుం డె వచ్చునోయన్నా ♦ వచ్చిపోచ్చి చచ్చునోయన్నా॥ ౫౪॥

తా. ఎటులనయితే ప్రాణికి నిద్రయందుకూడ అప్పుడప్పుడు మెలకువ కలుగుచుండునో అట్లె పరిపూర్ణము నందుకూడా, అప్పుడప్పుడు ఎఱుకయొక్క వాసన కనబడుచుండును యెఱుక తనకుతానే పెఱుగును; మరల నాశమును జెందును; మరల జన్మించును. అట్లు జనన మరణావస్థలకు నెల్లపుడును, లోబడియుండును. అయితే మరణము జెందుటకు ముందే దానిని గూల్చి పాఱదోలిన యెడల మరల జననము జెందదు. ౫౪.

కం॥ ఆటాడి యాడకుండును । ఆటాడిన మేనిబొమ్మ యాటాడకనే। యాటాడు నెఱుక యనియెడి । యాటాడింప చేరి వాఁడు అతఁడేకర్త ♦ అంతరికినియదలడు కర్తా ♦ చేటుపాటులు రెండుచే వచ్చుఫలములు । మారికనుభవించిమరణ జననము పొందనతఁడేర కర్తా ♦ అంతటికి నీ యచలముకర్తా॥ ౫౫॥

తా. శిష్యా; ఎఱుకయనుసూత్రధారి శరీరములనెడుబొమ్మలను ఆడించుచుండును పరిపూర్ణమందు సమస్తవస్తువులునుడుండుటచేత, పరిపూర్ణము కర్తగాదు. కర్తయును భోక్తయును రెండుగానిది పరిపూర్ణము. వృద్ధిక్షీణములు, జనన మరణములు మొదలగు నవస్థలతో గూడినది ఎఱుక. అదియె కర్తయు భోక్తయుగానున్నది. ౫౫.

కం॥ దేహమును జూచుకన్నులు । దేహమునకు వేరులేని తీరున నెఱుకే । కోహంకర్తృత్వపదా। సోహంసోహం బటంచుఁజూచుచుండు నుసుఱు ♦ తనకుఁదానె దోఁచుచుండునుసుఱు ♦ దేహీ దేహములు నీ తెరగునఁ బ్రసరించి । దేహముగాని విదేహా

గాఁ దన్ను దాఁజూచుచుండు సుమీ ♦ తనకు దానె దోఁచు
చుండు సుమీ॥ ౫౬॥

తా. కంటికి చేతనీస్థూల దేహమును జూడనగును. దేహముయొక్క యునికిని నేమియులక్ష్య పెట్టక, ఎఱుక సోహం [నేనే బ్రహ్మము] కస్త్వం [నీవెవ్వడవు] తవదాసోహం [నేను సేవకుడను] అని దానెఱుంత యుండి నియెంచుచుండును. దేహము దేహి [దేహమునుధరించునది] యు దానయ్యు, దాను దేహముగాదనియు. వి దేహియనియు నెఱుకదలచుచుండును.

వి. సోహం, అనిజెప్పుటనద్వైతసిద్ధాంతము. దాసోహమనుట విశిష్టాద్వైతసిద్ధాంతము ఇట్టి మతత్రయములను జెప్పబడెను. ౫౬.

క॥ పిండ బ్రహ్మాండంబులు। రెండును నీరెంటిలోని రెం
డహములును। ఖండములు నాల్గుగూడి యు। ఖండంబగు నెఱు
కహంపు గనదానా [illegible] ♦ యుపవల్పిన ఘనుఁడే చెలినంద్రీ ♦
ఖండా ఖండములుగఁ గనుఁగొను నెఱుకను। [illegible] దాము నేటి యు
ద్దండుల కలయంగ గనరా [illegible] ♦ యుదదెలి [illegible] ఘనుఁడే
తెలిసెంద్రీ ॥ ౫౭॥

తా. పిండము, బ్రహ్మాండము, జీవాత్మ, పరమాత్మ, ఈనాలుగును గూడి యెఱుకయగును. అట్టియఖండమైన యెఱుక నగును. అట్టి ఖండముల యొక్క కూడికచే గలిగిన యెఱుకను, తాము తాము అని అహంభావము వదలి యుండు వారిని, స్వప్నములందు గోచరించు విషయములుగా నెంచును. అట్లగా నిజముగాదని యెంచుము, ఇట్టి సదుపదేశము జేసిన వారితో [illegible] కులు అనుభావము.

వి. పిండముగా [illegible] భూతములుకాదు [illegible]. అదియే [illegible] ము బ్రహ్మాండమనగా పెద్దగోళము. పంచభూతవికారమైన సూక్ష్మ [illegible] తి. అదియే సృష్టిప్రపంచము. అహంకారము [illegible] ఆత్మ పరమాత్మలుగా నుండునోపు. ౫౮.

క॥ పరిపూర్ణ మొకటి దక్కని। [illegible] ప్రపంచ మెల్లం
దగఁ దెలియుము [illegible] యెఱుకే య [illegible] నెఱుకే పరిపూ
ర్ణము [illegible] నెఱుక [illegible] ♦ యుంకొక [illegible] తెలిసి [illegible] నెఱిఁ

A

గేది, యెఱుక పుట్టువుపూాల మెఱుగనిదీ యెఱుఁకే । యెఱు
కేదాఁ బుట్టినఁ దెఱుఁగ జో తె లేదందెఱుక నెఱిఁగేది ♦ ఇంకొక
టిలేదీరెంటి నెఱిఁగేది॥ ౫౮॥

తా. పరిపూర్ణమునకంటె యితరమైనవస్తు ప్రపంచమంతయు నె
ఱుక యని మనస్సునందు బాగుగా దెలిసికొనుము. ఎఱుక. పరిపూ
ర్ణము నెఱుగుటకు సాధనము. తన్ను తా నెఱుగునదియు నెఱుకేపరి
పూర్ణమున్ను, యెఱుక నున్ను, యింకనేదియు నెఱుగజాలదు.
ఎఱుకకు తనజన్మస్థానము దెలియదు. మఱియు, యెఱుక తన జనన
మును దెలిసికొను నప్పుడు, తనయొక్క యబద్ధతనుగూడా దెలిసికొ
నును. ౫౮.

కం॥ పాపములు పుణ్యములు భువిఁ। బాధింపుచుండు యెఱు
కచేత భ్రమసినవారికి । బాధింపవు నెఱుకని నెఱిసినఁ। లను
లను జిత్తమందు దగఁ దెలిసి కొనుమిా ♦ ఆగామిబోధను తెన్న
వినుమిా పాపలలో శుద్ధ స్ఫటికసన్నిభమైన । ఆపో జ్యోతిని ప్ర
త్యగాత్మని మదిలోనఁ దగ దెలిసికొనుమిా ♦ ఆగామి బోధను
తెన్నవినుము॥ ౫౯॥

తా. ఎఱుక నిజమను భ్రాంతిజెందియుండు వారికి పుణ్యపాప
ములు పొందుచుండును. ఎఱుకనుండి విముక్తులైన తపోధనులను పా
పపుణ్యము లేవియు నాశ్రయింపవు. దీనిని బాగుగా దెలిసికొనుము. నా
లోపు జననమరణములనుగుఱించి పండితులుపలుకనెఱుగుదురు. కంటిపా
పల నడుమ స్వచ్ఛమైన స్ఫటికమువలె ప్రకాశించుచుండునది యైన
ఆపోజ్యోతిని జీవాత్మనుగా నెఱుగుము. ౫౯.

కం॥ ఎఱుకన్నను మఱుపన్నను । నెఱుకకు నెఱుకన్న
దేహియన మాయయునకు గుఱుతు గను సాక్షియనఁగ । స్ఫు
రణయనం ద్రష్టయనఁ దాను మొక్కలేరిగా ♦ యిది లేకుం
డు మూఢ మొక్కలేరిగా ♦ మఱి చరాచరములు మర్మ మెఱిఁగె
రిగిన । యెఱిఁగి తానే, యెఱిఁగి పోయెడి దన్న మూఢు
మొక్కలేరిగా ♦ యిది లేకుండు మూఢు మొక్కలేరిగా॥ ॥

తా. ఎఱుక, యెఱుకయుమఱుపు, దేహి (దేహమునుధరించు

నది) **మాయ**, సాక్షి స్ఫురణ (స్ఫురించునది అనగా వస్తుశాస్త్రజ్ఞాన ము,) ద్రష్ట (చూచువాడు, స్వయంజ్యోతి (తనంతటదానే ప్రకాశిం చునది.) అను పేర్లచే దెలియబడుచున్నది. ఇవియంతయు ఎటులకు పర్యా య పదములుగా నెటుకచేతనే దెలిసికొనుము. చలముయొక్క (అన గా నిత్యముకాని వాటియొక్క (లేక యెటుకయొక్క సబద్ధతను; అచ లము యొక్క [అనగా నిత్యమైనదానియొక్క] లేకపరిపూర్ణముయొ క్క సత్యతను, దెలిసికొన్న వెంటనే, ఎటుక తాను మిధ్యయని దెలిసి కొని **మాయ**మైపోవును. కావున నాయెటుకవలననే నివియంతయు దె లియబడును. ఇంక దేనిచేతను దెలియబడవు. ౬౦.

కం। **అనుమానము** మదనుంచక। వినుముంకను నటుక పే రు వివరించెద బుద్ధ్యనచిత్తంబన **మానస**। మనిన నహంకా రమనిన నంతఃకరణంబ♦సంకల్పమంచని యిచ్ఛయనినా♦తా ను నితరులని తానుగ్రెక్కెడి దన్న। తెనుగని యితరులదాను దెలిసెడి దన్న నంతఃకరణనా♦ సంకల్పమంచని యిచ్ఛయ నినా॥ ౬౧॥

తా. శిష్యా; ఇంక సంశయము నెటుకకా పేరుయొక్కవలన గ్రే వివ రించెదను. దానియొక్క వుత్పత్త్యర్థము జెప్పి నిసంశయముల బాపెద ను. బుద్ధి, చిత్తము, మనస్సు అహంకారము, అంతఃకరణము, సంకల్ప ము, యిచ్ఛ మొదలగు పేర్లన్నియు నెటుకకే పేర్లు. ఇతరులకంటెత న్ను వేరుగా దెలిసికొనునదియే యెటుకయనబడును.

వి॥ బుద్ధి, మనస్సు. చిత్తము, అహంకారమను నీనాల్గును జేరియం తః కరణమగును. మనస్సు, విషయములను దెలిసికొనును. చిత్తము దానియొక్క యుక్తాయుక్తతలను బరిశీలించును. బుద్ధి విషయముల న్నిటిని, నాచేపోవుకార్యములు కొనును. మరిచి పోకుండునట్లుజేర్చిపెట్టు ను. అహంకారము, ఈవిషయములను నేనుచేయుచున్నాను. వీటికినేనె కర్తయని యహంభావమును వహించును. ఈనాల్గును జేరి యంతఃకర ణమగును. ఇచ్ఛయనగా నొకవస్తువుపై నాశ జెందుట, ఆవస్తువును పొం దవలయునని ప్రయత్నించుట సంకల్పము. ౬౧.

కం॥ విను మితరులు మెఱుకనుసా । క్షనిపలికిరి నేనుసాక్షి
సహామనినీతో। వినునట్లు చెప్పియదివే । అనఁగూడదు రెండు
నొకటే యని తెలుసుకోరా ♦ మాటలభేదమని కనుక్కోరా ♦
అనరాని వినరాని కనరాని బయలందు♦ తనకై తా నరుదెంచి
తనకై తాఁ జనునొకటేయని తెలుసుకోరా♦ మాటలభేదమని
కనుక్కోరా॥ ౬౧॥

తా. జనులందరు నెఱుకనుసాక్షియని జెప్పుచున్నారు. నేనునీతో సాక్షిఅహమని చెప్పితిని. జనోక్తియు, నేజెప్పినదియు విరుద్ధార్థకములని యెంచకుము. అహమన్నను నెఱుకయన్నను నొక్కటే, అవిభిన్నములు గావు. వినుటకును, కనుటకును నలవిగానిదియు, వాఙ్మనసగోచరాతీతమయినదియునైన పరిపూర్ణమను మహాసముద్రమునందు యెఱుక జననమరణావస్థల నొందుచుండును. అహమునకును నెఱుకకును శబ్దభేదమొకటిదక్క నర్థభేదమించుకయు లేదు. ౬. ౧.

కం॥ వర్ణములైదొక కోటను । బన్నుగ కలసినది హృదయ పద్మంబునందు । న్నెన్నెన్ని పరుజనులెరుకనం । దున్నదనుచు
శ్రుతులు పలుకుచున్నవినుమ్మా ♦ తెలియుట మోక్షమన్నవినుమ్మా ♦ వర్ణెలన్నియు మిగుచుయున్న వస్తువుజూడ । నెన్న దెలియఁ
గక యన్నోరీతులఁ బలుకుచున్నవి సుమ్మా ♦ తెలుసుట మోక్ష
మన్నవి సుమ్మా॥ ౬౨॥

తా. హృదయపద్మము పంచవర్ణములచే నొప్పునట్లు జనులు చెప్పుదురు. శ్రుతులును నాహృదయపద్మమునే నెఱుకకు వాసస్థానముగా జెప్పుచున్నవి. ఆశ్రుతులే, హృదయపద్మమును దెలిసికొనుట మోక్షమనియు దెలుపుచున్నది. ఇట్టివర్ణములతో గూడినదియని చెప్పుటకు నలవికాని నచలమైనపరిపూర్ణమును దెలిసికొనక, శ్రుతులుపిచ్చిపిచ్చిగాఁ జెప్పుచుండును. ౬. ౩.

కం॥ చులకగమునకర్త నొక్కటి3 । తెలియఁదపినసందియము
లుదయించును దీనం । బలుకుచున గలిగిన యర్థము । పలుకును విడ
నాడి నిల్వఁబడుచోటెంకేది ♦ గాంచును నొక్కపలుకేమైనది ♦
తెలియుమిలాగునఁ దలివి దేహములయ్యే । తెలివే తనువును

బాసి తెలివే స్థిరముగ నిల్వంబడు చోటెంకేది ♦ రెండును నొక్క-
పలుకేయొకది॥ ౬౪॥

తా. శిష్యా, నీకు నేనిప్పుడు ముక్తినిపొందుటకు నత్యంతసులభమైన మార్గమును నుపదేశించెదను. శబ్దార్థము శబ్దమును విడిచి యెక్కడికి. పోవనగును. శబ్దార్థము శబ్దములోఁగూడనేయుండును. శబ్దముయొక్క నాధారము లేక శబ్దార్థము నుండఁజాలదు. అట్లె తెలివియు దేహముయొక్క నాధారము లేక నుండఁజాలదు. ఎటులయితే శబ్దమును తదర్థమును జేరి నొక శబ్దమే యగుచున్నదో యట్లె దేహమున్ను తదాశ్రయంబు తెలివియు రెండును జేరి నొక్క శరీరమే యగును. ౬౪.

కం॥ ఎటులకై నభూతములనీ । వెఱుఁగుమాక సముగాద్భవిం
గలమునునీ। స్థిరుడై నేలయగనే । నెఱిఁగ నద్ధతిన నీకు నెఱిఁగిం
చినను ♦ ముజ్జగములయ్యెను పీట్లలోను ♦ పరిపూర్ణమందుఁ
గన్పుతమకుందామే। ముక్తికొన రానట్టి మార్గముగలపీటి నెఱిఁ
గించినాను ♦ ముజ్జగములయ్యెను పీట్లలోను॥ ౬౫॥

తా. పంచభూత వికారమగు నెఱుకను బాగుగా దెలిసికొనుము. పృథివ్యాది భూతముల వలన నెఱుక కలిగినదని నీకుముందటనే జెప్పియున్నాను. ఈపంచభూతములవలననే నీత్రిలోకమును సంభవిల్లెను, పరిపూర్ణమునందు నన్నిటిని సృష్టిసంభవనాశముల జెందుచుండు నెఱుకయొక్క వృత్తులను నీకు దెలియ జెప్పితిని. ౬౫.

సీ॥ ఎఱుకన్న త్రిసంతలియుఁగ । సరసిజ గర్భుమతై నఁజా
లని నెడిదో । [illegible] । యెఱుఁగుమనసవట
మాటలివివింతగాక ♦ తెన్నుమువానికిఁక రాకపోక ♦ అరమరలేక
సద్గురుమూర్తి చరణ సం । కరుహద్వయాన్విన నెఱుఁగ నిన
రుమాట లివి వింతగాక ♦ తెప్పుము వానికిఁక రాకపోక॥ ౬౬॥

తా. ఎఱుక యొక్క జన్మస్థాన మిదియని జెప్ప చతుర్ముఖునకే నలవిగాదన, సామాన్య మనుష్యకోటికి నశక్యమని జెప్పవలయునా, ఏమనుజుడైనను తనకు నెఱుకయొక్క పుట్టుకను గుఱించి తెలియునని జెప్పిన యెడ నీవు వానిని నబద్ధకుడిగా నెఱిఁగి, నిరాకరించుము. అట్టివాడు జననమరణావస్థలనుండి విముక్తుడు గానేరడు. మనుజమాత్రుడు నెఱుక

యొక్క ప్రవృత్తి దెలియదుననుట, విశ్వాసానర్హమేగాక పరిహాసాస్పదముగకూడ నున్నది. గురు చరణారవిందములయందు నెల్లసంశయములను విడిచి, భక్తియు, నమ్మకమును యుంచి, గురుముఖముగ నుపదేశముపొందననేగాని చావుపుట్టుకలనుండి విడుదల జెందనేరడు. ౬౬.

కం॥ లేనెటుకబయలలోపలఁ । దానెట్లుజనించెననినఁదగవి
నువంధ్యా । సూనునిగతి వియబ్జవి । ధానంబున యక్షరాజధా
నివిధమునఁ రజ్జువు సర్పమయిన విధమునఁ ♦ స్థాణువు పురుషు
నిచందాన మృగతృష్ణలో సిరువిధము స్వప్నానందముగ రాజ
ధానివిధమునఁ ♦ రజ్జువు సర్పమయిన విధమునఁ॥ ౬౭॥

తా. శిష్యా. అసత్యములును అనిత్యములునయిన ఎటుకలేవలనిత్యస్వరూపమగు పరిపూర్ణమునందు నేలాగుగలుగునను సంశయము నీమనంబున బాడమవచ్చును. అయ్యాక్షేపంబునకు నేనును సమాధానంబు జెప్పెద నాలకింపుము. లేనివస్తువు యెట్లు జన్మించునని నీవు నడుగవచ్చును, వంధ్యాపుత్రుడనియు, ఆకాశకమలమనియు, యక్షరాజధానియనియు, వస్తువులులేకయే నాపేర్లు వాడబడుచుండుట లేదా! ఇంతేగాక [తాడును సర్పమనియు స్థాణువును [కొయ్య] పురుషుడనియు, నీరు లేనిచుట్టను కొలననియు భ్రాంతిచెందుటయు లేదా? అదేవిధముగాని జముగాని యెటుక పరిపూర్ణమునందు భ్రాంతిచేతనో మచున్నది. ౬౭.

కం॥ లేనెటుకె యెటుకయనియును । లే నెటు కెట్లాయెననిన
తెస్సగవినుమా। లేనిమృగతృష్ణవంధ్యా । సూనులుగలిగుండి
వెదకి చూడలేనట్లు ♦ ఈ లేనెటుక యేడలేదట్లు ♦ స్థాణువు
పురుషుఁడు శశివిషాణము గగన । సూనము నరుని స్వప్నానం
దముఁక వెదకిచూడ లేనట్లు ♦ ఈలేనెటుక యేడలేదట్లు॥ ౬౮॥

తా. అబద్ధమయినవస్తువేలాగుజననమందెను లేనివస్తువుయొక్క ప్రచారమేలాగు గలిగెను అని యడిగితివేని నేజెప్పెదవినుము ఎటులనైతేనో గొడ్రాలికిబిడ్డలేనిదే గొడ్రాలిబిడ్డయనియు, ఉదకములేకయే మృగతృష్ణ మృగములదప్పిదీర్చునదియనియు, కొయ్యయందు పురుషుడు లేనిదే స్థాణుపురుషుడనియు, కుందేటికి కొమ్ములులేకయే కుందేటి కొమ్మనియు, వ్యోమమునందు పద్మములేకయే వ్యోమాబ్జమనియు పే

ర్లువచ్చి యుండలేదా. ఇవియన్నియు నెట్లు నబద్ధములయ్యె పరిభాష యందు నున్నవో అట్లే ఎఱుక లేనిదయ్యెను. పరిపూర్ణము సందు నోచుచున్నది. స్వప్నము సందలి యానందము సేలాగునన్నై తేనిజము యినదిగాదో, అట్లె ఎఱుకయు నిజముగాదు. ౬౮.

కం॥ ఎఱుక యునయ మెట్లున్నను। పరిశించగు నారికేళ స
లిలముభంగిగ । ఎఱుకెట్లుపోవుచున్నను । కరిమ్రింగిన వెలగ
పండు కరణిగ నెఱుగు♦ తిరిగిరాని కరణియు నెఱుగు ♦ పరిపూర్ణ
మున్నది యెఱుక తానెరిగితే । ఎఱుకేమ్రగ్గును భస్మా
సురుడు మ్రగ్గిన నారికేళకరణిగ నెఱుగు ♦ తిరిగిరాని కరణియు
నెఱుగు॥ ౬౯॥

తా. ఎఱుకయొక్క జననము మేలాగునని యడిగెదవేని చెప్పెదనువినుము టెంకాయలో జలము యేలాగుపుట్టెనో, అలాగు పరిపూర్ణము నం దెఱుక పుట్టును. ఏలాగు టెంకాయలో జలముపుట్టు విధము తెలియనశక్యమో అట్లే యెఱుకయొక్క పుట్టుక తెలుసుకొనసాధ్యము, ఎఱుక నశించువిధ మెట్లనిన, గజమునోటబడిన వెలగకాయలోని గుజ్జువలె మాపోవునట్లు నశించును. ఎఱుకయెఱుకకు మూల ఉత్పత్తిగలుగదని యడిగితివేని జెప్పెదవినుము. పరిపూర్ణముయొక్క యదార్థతను తెలిసికొన్న యెఱుక భస్మాసురుభంగి భస్మమైపోవును. మరలనా యెఱుకకు భవనాశములు గల్గవు. ౬౯.

కం॥ సంతోషాసంతోషము లంతానెగనవచ్చిపిదప నరుగనె
చూడక । వింతయునియున్న పాదిని । యింతేను మ్మెఱుక పుట్టు
విధ తెలుసుకొని ♦ సంశయమేల యుదిన నమ్మకొని ♦ యెంతెని తె
లుపుదు నిదేనమ్మము । సంతటబహువన్నె లాగునడి యగు
పనిదిక తెలుసుకొని ♦ సంశయమేల యుదిన నమ్మకొని ॥ ౭౦॥

తా. సుఖదుఃఖములుగా, నానమను యిది యనుభవమునను వచ్చి మరలిపోవుచున్నవి. అవెవ్వో నోరుయున్నదో తెలియునా, ఇది నెఱుక యూర్ధ్వమ్ముగాదా, అట్లే ఎఱుక పుట్టుకనారుగు తెలియుట సాధ్యము, కావున నశించుననియున్న యుదిగిరా పరిపూర్ణమే నిజమని నమ్ముము. ఒకస్వప్నము వర్ణములన్నియు నగపడుచు, మఱియొకవేళ నేమియు

నగపడకయుండు దేవమార్గము, యెంతయని జెప్పుదును. ౨౦.

కం॥ రాకడపోకడ లేకను । నే స్థితినుండునట్టి యీబయలం
దక్కా । రాకడపోకడగలిగియు । నేకముగాఁ దోఁచునెప్పు నెఱు
కసుశీలా ♦ ప్రతిమగాఁ బెరుమాళ్ళలీలా ♦ లేకతోఁచిన యె
ఱుక లేనే లేదనుము సు । గ్రాఁకులుసువే నెఱుకై తేజా లుక్క
కెఱుకకే సుశీలా ♦ ప్రతిమగాఁ బెరుమాళ్ళలీలా॥ ౨౧॥

తా. వచ్చుటయు పోవుటయు [జననమరణములు] లేనిదియు. నెల్లప్పుడును నొకటిగా నుండునదియు నైన నిర్గుణపూర్ణమునందు, జనన మరణావస్థలతోఁ గూడి యనేకవిధములుగా గానంబడుచుండుక, విగ్రహములయందు విష్ణుమూర్తులుగాఁ దోఁచుచుండును. విగ్రహములయందు నిజముగా దేవుళ్లయితే దేవుడు తేజోఽ అట్టి నిర్గుణపూర్ణమునందును యెఱుక లేదని తెలిసికొనవలయును, ఈవిషయమును, గురుముఖముగా నుపదేశము ... ... యెఱుక యబద్ధము బాగుగా తెలియును. ౨౧.

కం॥ వడగొట్టునదనము లోపలఁ । దనకై తాఁ బుట్టితముకుఁ దా
నేగు విధం । బునఁ బరిపూర్ణము లోపల । దనకై తాఁ బుట్టి యె
ఱుక పనకై తాఁ జనును ♦ అచలంబున్న దిగా నెఱుఁగినవా ♦
తన లేమి ... కోఁ ఏంచు ... ♦ ... ♦ తనకొ
మ్మృగభావనఁ జేసి నిలుపక తనకై తాఁ జనును ♦ అచలంబు
న్నదని తా నెఱుఁగినను॥ ౨౨॥

తా. పిడుగులోనుండి, పడిగంట్లు, ఉరుము దామె గట్టిపడ్డ ద్రవ్యములుగా నేర్పడును. మరల జలముగా మారి నీటితో గలిసిపోవును. ఈదే ప్రకారముగా యెఱుక పరిపూర్ణమునందు జనించి మరల నందు నడఁగిపోవును, పరిపూర్ణముయొక్క యథార్థతను జెలిసికొన్న నెనుక, యెఱుక తాను నిజముగానసి యెఱింగి నశించిపోవును. ౨౨.

కం॥ పరిపూర్ణములోఁ దోఁచుచు । నెఱుకే తనకుదనకుఁ దా
నయ్యెడ పిమ్మట । తోఁచబలు తొమ్మిదిగలదై । తరతీపుల
... ♦ అచలమున గిరి తానే సను
మ ♦ ...యుక్కు ... తెలియ యెఱుకే నిల్వదుగాను । పర

పూర్ణమందుఁ దా నెఱిఁగె దెట్లొక గుఱుతను వినఁదగును ♦ అ
చలమును గని తానేననుచు. 23.

తా. శిష్యా పరిపూర్ణమునందు, యెఱుక తనకుదానే కలుగును. అట్లు నవరంధ్రములతోఁగూడిన దేహరూపమెత్తి సుఖదుఃఖములకు పాత్రమగుచుండును. పరిపూర్ణమును దెలిసికొన్న వెనుక తనకుదానే నశించిపోవును, పరిపూర్ణము నెఱుగుటయే నెఱుకనశించుటకు గుర్తు.

కం॥ తొలుకరి మెఱుపుల కై వడి । పాలు పగు నీళ్ళందుఁ
దోఁచు బుగ్గలరీతి । న్నలసూర్యకిరణ మందునఁ । గలనీలము
వలెను నెఱుక గనుపించు నయ్యా ♦ అంతలో నెచటఁ గనుపిం
చదయ్యా ♦ కలకాలమొకరీతిఁ గలిగుండదీ యెఱుక । తిలకిం
పంబగలు రాతిరి దిరుగు విధమున గనుపించు నయ్యా ♦ అం
తలో నెచట గనుపించదయ్యా॥ 24॥

తా. శిష్యా : తొలకరి మెఱుపుదీగయు, నీటియందలి బుడగలును, సూర్యకిరణములయందు గాన్పించు నీలచ్ఛాయయు, నివన్నియు నెట్లుగలిగి, క్షణమే నాశము జెందుచున్నవో, నట్లె ఎఱుకయు జనన మరణములు పొందుచుండును, ఎఱుక పరిపూర్ణమువలె నెల్లప్పుడును నొకటేవిధముగా నుండదు, రాత్రిపగళ్ళవలె నొకప్పుడుండియు మఱియొకప్పుడు లేకయు నుండును. 24.

కం॥ కట్టెయులోనిప్పులేకను । గట్టిగా నొక సమయమం
దుఁ గనుపడి బహుళముగా । మిట్టిపడు తుదను గనుపడ । దట్టి
దె సుమి యెఱుక పుట్టు వలనువిచార ♦ తనకుఁ దానే పుట్టిన
దారా ♦ పుట్టు గిట్టుట లను సట్టేట నిలుచుండి । బట్ట బయలు
నాడి గట్టినఁ గనుపడ ♦ దమలవిచార ♦ తనకుఁదానే పుట్టిన
దారా॥ 25॥

తా. ఓసద్గుణ విచారా; కట్టెయందు నిప్పు లేదు. మరలనొకట్టె మఱియొక కట్టెతో నొరయుటచేత నగ్ని గలుగుచున్నది. ఆ యగ్నియు గొంతసేపుండి చల్లారిపోవుచున్నది. అటులనే పరిపూర్ణమందు నేమో ఎఱుక నిజముగా లేదు. ఎఱుక తనకు దానే పుట్టుచున్నది. మరల కొంతకాలముండి తనకుదానే నశించుచున్నది. ఎటులనైతే

నిజముగా నిప్పు కట్టియుందులేదో, అట్లె యొఱుకయు పరిపూర్ణము నందు లేదని దెలిసికొనుము. జననమరణాద్యవస్థలతో గూడిన యొఱుకయను మహాసముద్రమున నిలుచుండి పరిపూర్ణమును గనినచో, నా సముద్రము నింకిపోవునని భావము. ౨౫.

కం॥ తనమూలము తలిదండ్రులు । తన వలెనే వారివారి
తలిదండ్రులకును । దనవలెన గాని యన్యము । గన జనన
స్థానమొకటి గల దనం దరమా ♦ బ్రహ్మలకదితెలియం
దరమా ♦ వినుమీ బ్రహ్మాండ జననము నీనాయం । మును నై
దిదియుంగాదని యింకొకటి వేఱే గలదన దరమా ♦ బ్ర
హ్మదుల కది తెలియం దరమా॥ ౨౬॥

తా. శిష్యా; జన్మస్థానము నీ దలిదండ్రులు. వారికి వారి దలిదండ్రులు, అని ఈప్రకారముగా జెప్పుచుండవచ్చునుగాని, నందఱకును నొకవేరే జన్మస్థానమున్నదని జెప్పుట తగునా, (తగదనుట) ఈ బ్రహ్మాండమునకు సృష్టికర్తలు మనమేగాని యింకేదియుగాదు. బ్రహ్మదులైనను నీసంగతి దెలియలేరు. ౨౬.

కం॥ కనరాని దాని శూన్యం । బనియుందగు గాని బయ
లు ననందగదు సుమీ । కనవచ్చుచున్నదిది గో । గనుగొనలేని
యొఱుక కనుంగొనరాదా ♦ యొఱుకను శూన్య మనియనరా
దా కనవచ్చునా లేదా గనుంగొంటివేదాని । యనరాద భయ
మేమి యనుమానించకు మిదిగో గనుంగొన రాదా ♦ యొఱు
కను శూన్యమని యనరాదా॥ ౨౭॥

తా. దేనియొక్క పుట్టుకను దెలియుట నసాధ్యమో, యెది యెప్పుడుండియు, మఱియొకప్పుడు లేకయునుండునో అట్టి యొఱుకను అబద్ధమని జెప్పవచ్చునుగాని, యెల్లప్పుడును గనుపించుచుండు పరిపూర్ణము నట్లు జెప్పుటతగదు. పరిపూర్ణమును నీవు కనుగొంటివిగదా, కాన సందేహములెల్ల వదలి, పరిపూర్ణమును నిత్యముగాను యొఱుకను శూన్యముగాను నెఱుగుము. ౨౭.

కం॥ యెఱుక బయలందు మిని । నెఱుకను శూన్యం బ
టంచు నెఱింగించంబడెన్ । ఎఱుంగు మిద యూహకమి । బ

జేఁగితె యెఱు కాకసంబు లేక మాఁగదరా ♦ ఆకసము బ
యలు నేకమె ల్గొరా♦పరిపూర్ణ మిదిగో గన్పడు శూన్యమన
రాదు ♦ ఎఱుఁగుము మెది లింప నిఁకనా చెయి చూచేవు,
ఏకమాఁగదరా ♦ ఆకసము బయలు నేక మెల్గొరా॥ ౭౮॥

తా. పరిపూర్ణమునందు నెఱుక లేనందున, యెఱుక నిజముగా
దని చెప్పబడినది. ఎఱుకను నాకాశముగా దెలిసికొనుము, రెంటికిని
భేదము లేదు. ఎఱుకయు శూన్యముగా దెలిసికొనుము. స్పష్టముగా దె
లియ బడుచుండెడి పరిపూర్ణమును మిథ్యయనరాదు. కావున దానిని
నాకాశమనియు చెప్పరాదు. అట్లు చెప్పుట తప్పని యెఱుగుము.

వి. ఆకాశమనగా శబ్దము. ౭౮.

కం॥ కనఁబడెడు బయలులోపలఁ గనుఁగొన లేదయ్యె నె
ఱుక గావున శూన్యం । బనవలసె దీని నాకస । మనవలసెను
దీనివిశ్వ మాయెనో యప్పా ♦ యింతకు వేఱ మాయ లేదప్పా♦
కనుకనె యీవిశ్వ మొనరు లేదని తెప్ప । వినఁజెప్ప నాయెను
కనఁబోకుండెనుచు నీమాయనో యప్పా♦యింతకు వేఱ మా
య లేదప్పా॥ ౭౯॥

తా. తెలియబడు పరిపూర్ణమునందు కనుపించని కతనమున నె
ఱుకను నబద్ధమంటిమి. ఈఎఱుకవలననే నీ జగత్తంతయు గలిగెను. దీని
కన్నను మాయయనునది వేరుగాదు, ఈజగత్తును నిజమని నమ్మకుమ
ని నేజెప్పితిని గదా. ఈమాయను నిజమనినమ్మకుము. ౭౯.

కం॥ అహ మనమగిదా యచలము । అహ మున్నదో లే
దోచూడుము మది నిజమొగదా । అహమును బుట్టించుదు గద ।
అహము దయించు కొఱకై యదియున్నదిగా ♦ అహమే వి
శ్వమై నిలిచి నదిగా ♦ అహమె యీ ముచ్చట్లు నన్ని త్రెలుఁ
గును గద । అహమే తానేనని యెఱిఁగితె సరిగా దయది యు
న్నదిగా ♦ అహమే విశ్వమై నిలచినదిగా॥ ౮౦॥

తా. శిష్యా పరిపూర్ణమునకు అహముయొక్క సంగతి యేమియు
దెలియదు. ముందఱఅహ మనునది నిజముగానున్నదో లేదోయను సం
గతి దెలిసికొనుము. అదినిజ మగదా; పరిపూర్ణమేమో అహమును పు

టించ లేదుగదా; అహమే యీ జగత్తాయెను. మన ముచ్చట లన్నియు నహమే అహమే పరిపూర్ణమును నెఱిగి, తన యబద్ధతను దెలిసి కొనుటయే సరియైనమార్గము. అదియేమోక్షము.

వి. అహమనగా నేను అని యర్థము. కావున అహంకారమని నర్థమగును. జీవాత్మ పరమాత్మయనియు నర్థమగును. ౮౦.

కం॥ ఆవరణము నాకసము ని । రావరణము నచల మను
చు ననిరిమహాత్ముల్ । ఆవరణము మితిగల్గిన । నిరావరణము
నమిత మని యింకఁ దెలుసు కోరా ♦ యీ రెంటిని వేఱని క
నుకోరా ♦ ఆవరణమున నే నిరావరణమును జూచి । యా
వరణమేది నీ కావల మాట లేదని తెలుసు కోరా ♦ యీ రెం
టిని వేఱని కనుకోరా॥ ౮౧॥

తా. శిష్యా; ఆవరణమును నాకాశమనియు నిరావరణమును పరిపూర్ణమనియు మహాత్ములు చెప్పుదురు. ఆవరణమునకు హద్దుమేరలుండును. వాఙ్మానసములకు గోచరముగా నుండును. నిరావరణ మునకు (ఆవరణము) మితి మేరలు లేవు. వాఙ్మానసములకు గోచరము కానిది. ఈ రెంటిని వేరని దెలిసి కొనుము. ఆవరణము చేత నిరావరణమును దెలిసికొని, ఆవరణమును పాఱద్రోలుము. ౮౧.

కం॥ ఆకాశము శూన్యం బని । లోకులు మొఱపెట్టి దాని
లో పవనాదుల్ । ప్రాకటముగఁ బుట్టెనని । చీకాకుగఁ జెప్పి
నారు చూపనరాదు ♦ వంధ్యా సంతు క్షితిలోన లేదు ♦ కాకుం
టె వినఁ జోద్యముగను కుందేటి కొమ్ము । లికాలమున మేమే
గంటి మనుమాట చూ వినరాదు ♦ వంధ్యా సంతు క్షితిలోన
లేదు॥ ౮౨॥

తా. శిష్యా; జనులు. ఆకాశంగగనంశూన్యమనియు, అట్టిఆకాశమునందు తక్కిన భూతములు గలిగినవనియు జెప్పుదురు, అట్టి మాటలను నమ్మకుము. ఎటుల నైతే గొడ్డురాలికి బిడ్డ లేకయె గొడ్డ్రాలిబిడ్డ యనియు, కుందేటికి శృంగములు లేకయే కుందేటి కొమ్మనియు మాట లున్నవో అట్లె ఆకాశమును శూన్యమని జెప్పుటయే గాని నిజముగాగాదు. ఆకాశముయొక్క గుణము శబ్దము. ౮౨.

కం॥ లేనిమెఱుక బయలందున। లేనేలేదనక యితరు లేల బలికిరో। లేనిది కలదనిపిదపను। లేనేలేదనుచు సిగ్గులేక యీలీలా ♦ ఛీవినరు ఛీకాకునీకేల ♦ మేనందఱుదము తానందుకొని మళ్ళి। పూనికడిగిన రీతినౌను సిగ్గోకయింత। లేకయీలీలా ♦ ఛీ ♦ వినరు ఛీకాకు నీకేలా॥ ౮3॥

తా. శిష్యా, పామరులు కొందఱు మెఱుకలేనే లేదని సంశయము విడిచిచెప్పుటకు ధైర్యములేక, కొంతవఱకున్నదనియు, కొంతవఱకు లేదనియు, మొదట జెప్పుచుందురు. కొంతకాలముపిదప మెఱుకయొక్క సబద్ధతను ఒప్పుకొందురు. ఇది మొటులున్నదనిన మొదట నమేధ్యము నోడ లెల్లబూసుకొని మరల కడిగివేయు నట్లున్నది. అట్టి మాటలను వినకుము. ౮3.

కం॥ అన్నపు సూక్ష్మాంశముమన। సెన్నగ నీరంబు ప్రాణమెఱుఁగుము ఈరెం। డెన్నడు గలయవౌనాడే। సున్నసుమీ యెఱుకమాట సుగుణసంపన్నా ♦ కలియుటె యెఱుకసుమి యింతకన్నా ♦ ఉన్నదెఱుక మూలమన్నదె వినలేదు। ఎన్నడు నీ భ్రాంతి నిన్నంటనియ్యకు సుగుణసంపన్నా ♦ కలియుటె యెఱుకసుమి యింతకన్నా॥ ౮ర॥

తా. మేలిగుణములకు గనియైనవాడా [శిష్యుని సంబోధనము] అన్నముయొక్క సూక్ష్మాంశమే మనస్సు, జలము సూక్ష్మాంశమే ప్రాణము ఈరెంటియొక్క సంగమమే [కూడికయే] ఎఱుక ఈరెండును నెన్నడు కూడకయుండునో, అన్నదే యెఱుకయొక్క యబద్ధత బైటపడును. ఏఱుకకు తనపుట్టుకయొక్క సమాచారమేమియు దెలియదు. ఎఱుక నిజమను భ్రాంతినెన్నడును జెందకుము. ౮ర.

కం॥ పిల్లలుతాటాకులతోఁ। బిల్లలఁ గావించి పెండ్లి చేసెం టంబుల్। కొల్లలుగఁజేయువారల। తెల్లులుగని సత్యమనుచుఁ దలఁచేరమదిని ♦ నినుసీవిట్లు తలఁచునీమదిని ♦ కల్లసంసారము గనిమానవులు సంత। సిల్లఁగగురుమంత్రసిద్ధులు నిజమని తలఁచేరమదిని నిను సీవిట్లు దలఁచునీమదిని॥ ౮౫॥

తా. ఆడుకొను పసిబాలురు తాటాకులతో స్త్రీపురుష ప్రతి

మలనుజేసి, ఆప్రతిమలకే పెండ్లిండ్లుజేయుదురు. వాటిని వారిమాటలు నిజమని నమ్ముదురా [నమ్మరు.] అట్లే, నీ సంసారమంతయు నిజమని నమ్మె పామరులమనస్సులను, అచలగురులును, మంత్రసిద్ధుల జెందిన వారలును, నిజమని నమ్మరు. దీనిని బాగుగా నెఱుగుము. ౮౫.

కం॥ మేనెఱుకలనఁగ రెంటిలో। దానిని నిదిదీని నదియొందగ
సృజియించుక। మేనెఱుక లివియు మూలము। లేనిదెస్సృజన
య్యేననుచు లేనెలేదంటి ♦ అంటేతప్పు లేనేలేదంటి♦ మేనెఱుక
లిప్పుడు దేనందున్నవో చూచి। లేనేమేనెఱుకల లేని వనుచు
నమ్మె లేనెలేవంటి ♦ అంటేతప్పు లేనేలేదంటి ॥ ౮౬॥

తా. శరీరము, ఎఱుక యీరెండును నొకదానినొకటి సృజించును. ఎల్లసృష్టికిని నివి రెండును మూలకారణములు. అయితే మునుపు నివిరెండును లేవని జెప్పుట సరియాయని యడుగుదువేమో, దానికి సమాధానము జెప్పెదవినుము. ఇవి రెండును లేవనిజెప్పుట తప్పుగాదు అవిలేనిమాట నిజమేను, ఈరెండునుదేనియందున్నదో దానితెలిసికొని [అనగా పరిపూర్ణమును దెలిసికొని,] నీరెపటిని, అబద్ధమని నెఱుగుము. ౮౬.

కం॥ ఎఱుకపనిసేయదనకుము। ఎఱుఁగుటమఱి మంటలురెం
డు నెవ్వరిపనులోఁ నెఱిగింపుము నాప్రమోాలను। వెఱువకుతప్పి
తివిదెబ్బ వేసెదఁజూడు♦అట్లనకుండఁ జేసెదఁ జూడు♦ నెఱపించు
టే దెబ్బవేసైననాతంత్రీ। యెఱిగించు పై మర్మమెఱుగఱునేఁ
దీసివేసెదఁజూడు♦ అట్లనకుండఁజేసెదజూడు ॥ ౮౭॥

తా. శిష్యా? ఎఱుకపనేమియుజేయక నూరకున్నదని జెప్పకుము. అట్లెఱుక పనేమి జేయకయుండిన పక్షమున, తెల్విమఱపులు నెవ్వరికార్యములుజెప్పుము. ఏమియు భయ ముంచుకొనవలదు, తప్పుగా నుత్తర మొసంగితివేని, నిన్నుశిక్షింతును. మరల నాప్రకారము తప్పుగా జెప్పకుండునట్లు జేసెదను జూడుమని గురుడు జెప్పెను. అందులకా శిష్యుడు, గురుపరా, తమరు కొట్టుదురని భయము పెట్టుచున్నారేగాని,నొకదెబ్బయైనను నాదేహముపై బడలేదు. నన్ను బాగుగా ప్రహారించియైనను,నాకాయెఱుకయొక్క మర్మముబోధింపుమని ప్రార్థించెను.౮౭.

కం॥ లేనికల గలిగినప్పుడు । దానికిదశదిశలయందుఁ దగ
మొదలుకొనఁగ । దానంటకున్న మేలుఁను । లేని కలే చూచె
నేని లేకపోవుగదా ♦ కలలో మేల్కొ లేక పోదుగదా ♦ లే నెఱు
క బయలు నీలాగున నీకెపుడు। గానవచ్చితే బోధగానలైన వ
పుడు లేకపోదుగదా ♦ కలలో మేల్కొ లేకపోదుగదా॥ ౮౮॥

తా. శిష్యా, నిజముకాని స్వప్నమునందు నీకు గనబడు సర్వమును, మేల్కొన్న పిదప, నబద్ధములుగా దెలియబడును. స్వప్నములో కూడ మెలకువ యుండునట్లు తోచుచున్నది. అట్లె యెఱుకయును, నిజముగానే తోచుచున్నది. పరిపూర్ణమును మేల్కొను కనిన తోడనే, స్వప్నమును యెఱుక యొందును నిలువక పోతీపోవును. ౮౮.

కం॥ ఒంటుకు దాపలిబిందౌగ । టంటించిన కొలఁదలెక్క
యధికంబగునా । యొంటుకు వలపల బిందౌక । టంటించిన
లెక్క యున్నక్కయెగఁ దోయి ♦ ఒంటుంకి లేదా గాదన
వోయి ♦ ఒంటుదీరుమాను దానివలెనే యెఱుక । కాకెబయ
లునుదాకుగలిగుంకు తనకున్నక్కయెఁగదోయి ♦ ఒంటుండి
లేదా గాదనవోయి॥ ౮౯॥

తా. శిష్యా, ఒకటియను సంఖ్యకు వెనుక బిందువును యుంచిన వో పదియగును. ఆబిందువునే ఒకటికి ముందుంచినచో నాసంఖ్యకు విలువయేమియు నుండదు. అట్లె పరిపూర్ణమును దెలియుటకు మునుపు, యెఱుక, నిజముగాదోచును దానిని యెఱిగిన పిదప నెఱుకయొక్క యబద్ధత బైటపడును. ౮౯.

కం॥ యెఱుకొక్కటుండె నేనియు । నెఱుకే యీవిశ్వరూ
పమేర్పడదాయెఁగ। యెఱుకొక్కటి లేకుండిన। నెఱుకైన ప్ర
పంచమున్న దెట్లేగేరికను ♦ లేదనైన నెవరున్నారికను ♦ పరి
పూర్ణమొకటి బయలుండఁ గనిపెట్టి గుఱుతు పోఁగొట్టితేనెవ రె
ఱిఁగేరికను ♦ లేదనైన నెవరున్నారికను॥ ౯౦॥

తా. ఒక్క యెఱుక యుండు నంతవరకు నా యెఱుక ప్రపంచరూపమున నుండును. [అనగా ప్రపంచ ముండును,] ఆయెఱుక లేనిపక్షమున, ప్రపంచముండునది లేనిది నెఱుగుటయెట్లు, ప్రపంచము నె

ఱుగుటకు నెఱుకకు తప్ప యింక దేనికిని సాధ్యముకాదు. పరిపూర్ణము యొక్క యథార్థతను గని యెఱుక నశించినపిదప, నెఱుగువారలును యుండరు. ౯౦.

కం॥ తెలుపు మృదుత్వము మధురము। గల వస్తువు చక్కె
రనుచు గనుగొన్నట్లా । తెలివి విశదముగ జగములఁ । గలవ
స్తువు బిందు వనుచుఁ గనుఁగొనరాదా ♦ నేఁ దెలిపిన విని నమ్మ
రాదా ♦ తెలివిచె బయలుండ తెలిసియీ తెలివినిఁ । దెలివి
చేతనుబట్టి తీసి వేసినఁ బోను గనుగొనరాదా ♦ నేఁ దెలిసినవిని
నమ్మరాదా॥ ౯౧॥

తా. తెల్లగాను, నునుపుగాను, మధురముగాను నుండు వస్తువు చక్కెరయని యెట్లు తెలిసికొనుచున్నావో అట్లు, వస్తుప్రపంచమునంతయు, దెలియజేసెడు వివేకము నేది గలదో దానినే యెఱుక యందురు. అట్టివివేకము చేతనే పరిపూర్ణము నెఱింగి, మరల నెఱుగుటకు సాధనమైన వివేకము (ఎఱుక) నువదలివేయుము. దీనినిబాగుగా తెలిసికొనుము. ౯౧.

కం॥ లేనెఱుక బయలు లోపలఁ। దానై తనకేరుపడినతన
మూలమునే । తానెఱుఁగదలఁచినప్పుడు। తానే లేకుండు దృ
ష్టాంతము వినుమిచటఁ ♦ గలఁదోఁచదే తనకై తానెచటఁ ♦ దా
నై తోఁచిన కల తన మేల్కొనఁ బోతే। తానే తనకు లేదు తా
గియున్నది దృష్టాంతము వినుమిచటఁ ♦ గలఁదోఁచదే తనకయి
తానెచట॥ ౯౨॥

తా. లేని యెఱుక తనకుతానే జన్మించును. మరల తన మూలమును దెలియగోరినశించును. ఇందులకు సరియైన నొక దృష్టాంతము జెప్పెదను వినుము. స్వప్నమందు దోచినవి యెల్లను మేల్కాంచి నపుడు నెట్లు లేనివిగా నేర్పడునో, అట్లు యెఱుకయు, మూలమును దెలియగోరునపుడు దాను లేనిదిగా దెలిసికొనును. ౯౨.

కం॥ చచ్చుటపుట్టుట మెలఁకువ। వచ్చుటగాఢపు సుషు
ప్తి వచ్చుట సివినా। లచ్చుముగ సహజమెఱుకను। బొచ్చెము
ఈయెఱుక నిల్వఁబోదు మాయప్పా ♦ అచలమునకిట్లు లేదుగ

దప్పా ♦ మచ్చికతో రెంటిమర్మ్మగునీ కిప్పు । డెచ్చుగ దెలిపి
తి నెఱుఁగు మెఱుకనిల్వబోదు మాయప్పా ♦ అచలమునకిట్లు
లేదుగదప్పా॥ ౼౩॥

తా. శిష్యా; జననమరణములు, సుషుప్తి నిద్ర, స్వప్నము, జాగ్రత్త [మెలకువ] మొదలగునవస్థలు ఎఱుకకు సహజముగా నుంటున్నవి. కావున యెఱుక యచలముగాను నిత్యముగాను నుండనోపదు. పరిపూర్ణమునకీ యవస్థలేవియు లేవు. కావున నది నిత్యము. నీకీ రెంటిమర్మ్మములను జెప్పితిని. ౼౩.

కం॥ ఎఱుకను గలలోఁ బురుషుని । కెఱుకే యీవిశ్వమగు
చు నేర్పడుఁ గలగా । నెఱుక బయలుకని తానెం । దేఁగిననె
ఱుకది మేల్కొ యిది నమ్మలెస్స ♦ యెఱుకతోఁ బోందు వదిలే
దేబిస్స ♦ యెఱుకనే కలసీకు నెప్పుడు దోఁచిన । నెఱుక లేదను
మేల్కొ నెఱుఁగు మెప్పుడు చాలు నిదినమ్మ లెస్స ♦ యెఱు
కతోఁ బోందు వదిలేదేబిస్స॥ ౼౪॥

శిష్యా, ఎఱుక యీవిశ్వమంతయు దానగును. ఎఱుకయును స్వప్నమందగుపడు పురుషుడును సమానములు, ఎట్లైతె మెలకువ గన్నతరువాత స్వప్నమందగుపడిన పురుషుడులేని వాడగుచున్నాడో అట్లె పరిపూర్ణమను మేల్కొ గన్నతోడనె యెఱుకయు లేకపోవును. ఎఱుకనువదలుటయే సరియైన బాటయని నమ్ముము. ౼౫॥

కం॥ చిత్తరువు రంగుగోడల । నెత్తెఱఁగునఁ దెలిసినావో
నీవిప్పుడు నీ । చిత్తమున జగము నెఱుకను । నుత్తబయలట్లదె
లియు మూహతోఁ జూతను ♦ దెలిసి విడువు మూహజగములను ♦
అత్తెఱఁగునఁ జేసి యావలి మాటను । నిత్తెఱంగునఁ దెలియ
నెవరుండే రిటుమీఁద నూహ తోఁ జూతను ♦ దెలిసివిడువు మూ
హ జగములను॥ ౼౫॥

తా. శిష్యా, చిత్రవర్ణములుగల గోడను నీవేసాధనముచేత దెలిసికొంటివో, ఆసాధనము చేతనే, నెఱుక, జగత్తు, పరిపూర్ణమను నీ మూటిని నెఱుగుము. ఎఱుగుటకు సాధనమైన యెఱుకనున్ను జగత్తును

న్ను వదలిన వెనుక నెఱిగి జెప్పుటకు నెవ్వరు లేరని బాగుగా దెలిసికొనుము. ౯౫.

కం॥ పరిపూర్ణములో లేనిదె । యెఱుకొకటి-టితోఁచి తన్ను
నెఱిఁగిన వృషగా । నెఱుకవిడుచునది యెట్లనఁ। గరములు త
మపనులు తామె గడుపు నట్లుగను ♦ నిదిగాకుంటె కలదొకటి
వినుము ♦ మఱికానిదీమాట మంచిదీమాటని । పరిపరివిధము
లఁ బల్కుపలుకులఁ బనిగడుపు నట్లుగను ♦ నిదిగాకుంటె కల
దొకటి వినుము. ౯౬॥

తా. పరిపూర్ణమునందు, లేనట్టియెఱుక సంప్రాప్తించును. పరిపూర్ణము నెఱిగినపిదప, తనకల్లతనమును బైట వేసికొనును. దీనికి దృష్టాంతము జెప్పెదవినుము. చేతులు తమచేయుపనులు తీరిన తరువాత తామూరకయుండును. ఈమాట న్యాయము, ఇది యన్యాయము యని జెప్పుమాటలును, తరువాత శాశ్వతముగా నుండవు. ౯౬.

కం॥ తలయెత్తి చూడజాలున । యలచీకటి యెదుటనిలిచి
యుజ్జ్వాత్రుకళం । గలవచ్చి మెలకు వందున । గలచేష్టలు ప్రో
లనిలచి కనుగొనగలదా ♦ అట్లనె యెఱుకగను గొనవలదా ♦
యిలలోన గురుబోధ నెఱిఁగిన నరుని చే । ష్టలు గంటెనుశ్శ
క్కి సద్గురు బోధాట కనుగొనవలదా ♦ అట్లైనె యెఱుక గనుఁ
గొనవలదా ॥ ౯౭॥

తా. శిష్యా; చీకటి యెటులనైతే సూర్యకరణములనుచూడజాలదో [అనగా సూర్యునియెదుట చీకటియుండదో] నటువలె స్వప్నమునందలి యనుభవములను, జాగ్రత్తయందు చూచుట యసాధ్యము. మేలిగురూపదేశము జెందిన వానికి చేష్టలేవియు నుండవు. ౯౭.

కం॥ అంటదు కలమెలఁకువ మే । ల్కాంటదు కలనెన్నటికి
ని నదినిశ్చయమిా। రెంటిక్రియగుఱుతుబయలుల। రెంటిని రెం
డంటకుండు రెండింటిలోను ♦ గలయెఱుకలీరెండు మిథ్యాను♦
దంటు మెలఁకువ బయలుంట యెప్పటికెఱిఁగి। గంటుముపై రెం
టి కలయెఱుకల రెండింటి లోను ♦ గల యెఱుక లీ రెండుమి
థ్యాను॥ ౯౮॥

తా. కల మెలకువలు రెండును నొకదానితో నొకటి జేరవు. వాటి రెంటికిని సంబధము లేదు. అదేవిధముగా పరిపూర్ణ మెఱుకలు రెండును నొకదానితో నొకటి జేరవు. పిసలో కలయు, ఎఱుకయు, సబద్ధములుగా నెఱుగబడును. జాగ్రత్తయు, పరిపూర్ణమును నిజములన్నను, నిజములైన వాటిని నెఱిగి, కల్లయైన వాటిని వదలిపెట్టుము. ౯౮.

కం॥ ఎఱుఁగదు సుషుప్తి జాగ్రత, నిరవందకగల సుషుప్తి
నెఱుఁగదు మెలఁకువ। టరయ నెఱుక మఱుపులబయు। లెఱు
గదు. ఎఱుకయీ రెంటి నెఱుఁగుచు నుండు ♦ గురుముఖమున
నెఱిఁగి యీ రెండు ♦ తిరముగ నెఱుకను దీసివేసి తెచాలు।
పరులు నేననియెడి పలుకులేకుండు నిల్లెఱుఁగు మీరెండు ♦
గురుముఖమున నెఱిఁగియీరెండు॥ ౯౯॥

తా. శిష్యా; నిద్ర, మెలకువ నెఱుగదు. మెలకువను నిద్రయెఱుగదు. అట్లె యెఱుకయు పరిపూర్ణ మెఱుగదు. అయితే నీ రెంటినిన్ని [పరిపూర్ణమును, యెఱుకను] యెఱుకయే యెఱుగును. సద్గురుని దయవల్లనీ రెంటిని నెఱిగి, అహంభావమును జెందియుండు నెఱుకను వాఱదోలుము. ౯౯.

కం॥ సంకల్పములో లేనిది ని। స్సంకల్పములోఁ దోఁచక
ను దోఁచిచనుఁ। సంకల్పమె తప్పని। నిశ్శంక మదిదెలిసి
నేని చనుదాలేసును ♦ నిస్సంకల్ప మునిపదననుచు ♦ సంక
ల్పించుటకుంక సంకల్పమేది నిస్సంకల్ప మంమటల్ సంకల్పమె
ఱిఁగితె చనుదాలేనను ♦ నిస్సంకల్ప మునిచదననుచు॥౧౦౦॥

తా. శిష్యా, సంకల్పముచే నొక కార్యము సాధింపనలవి కాని యెడల, నిస్సంకల్పమునందు, సాధ్యమగునట్లు దోచుచుండును. సంకల్పము సరిగాదని మనస్సునకు నిస్సందేహముగా తెలిసినయెడల సంకల్పమునకుదానే లేకపోవును. నిస్సంకల్పమే సరియనిన యెడల, సంకల్పము జేయుట కింక నేమియునుండదు. కావున సంకల్ప, నిస్సంకల్పములు రెండున్ను నిత్యములుగావు. ౧౦౦.

కం॥ ఎఱుక తనకుఁదా విడిచిపో। దెఱుకను విడిపింపలేరు
ఎవ్వరుధాత్రిఁ। గురుఁడొకఁడు తప్పగురునకుఁ బరిచర్యయె

నర్చి బోధపద్ధతి వినినఁ ♦ దిరిగిరాని పద్ధతి గనినఁ ♦ బరిపూ
ర్ణ మెఱుక నేర్పఱచు నెఱుకయు లేక। హరినిఁ గలలోఁగన్న క
రిభ్రమగ్గినట్లు యీపద్ధతి వినినఁ♦దిరిగిరానిపద్ధతిగనినఁ॥ ౧౦౧॥

తా. ఎఱుక స్వతహాగా నాశముపొందదు. దానిని మరియెవ్వ
రును గూల్పలేరు. దానిని నొక్క గురువు తప్ప యింకెవ్వరును విడిపిం
పలేరు. గురు శుశ్రూషలుజేసి జనన మరణములను పొందని సన్మార్గ
మును దెలిసి కొనినయెడల, పరిపూర్ణ మెఱుకల రెంటిని నెరుగు
మెఱుక నశించును. ఏవిధమున యనిన స్వప్నమునందు, సింహమును
గనిన గజము మాడ్కి నశించును. ౧౦౧.

కం॥ అపరోక్షువహాన మనుజుల। కు పరోక్షంబైన బయ
లు గురుకృపలేకఁ । అపరోక్షువహాను మనుజుల। కుపరోక్షం
బైన బయలు గురుకృపగలుగఁ ♦ గీర్తెలిసినయెఱుక తాఁదో
లఁగఁ ♦ విపరీతబుద్ధిని విడిచినీవెప్పుడు।నుపచారములు చేయు
చుండుము గురునకు గురు కృపగలుగఁ ♦ గీర్తెలిసిన యెఱుక
తాఁ దొలఁగెఁ ॥ ౧౦౨॥

తా. సద్గురు కటాక్షము లేకయే, పరోక్షమైన సంపూర్ణము,
అపరోక్షమేలాగగును, కాదనుట, గురుకటాక్షమున్న యెడల నపరోక్ష
మగును. నీవు విపరీత బుద్ధినేమియు నుంచుకొనక గురునకు శుశ్రూ
ష జేయుచుండుము ఈమర్మమును దెలిసికొంటివేని ఎఱుక వెంటనే నశిం
చును. ౧౦౨.

కం॥ నేనెవ్వండను జీవుండు। నేనేనేననును శివుండు నీరెం
డనకఁ దానుండు నచలమన్నిట। నేనరిగినం దానుపైదినేనెట్ల
నీనీ♦నేననకున్నఁదా నెట్లనీని ♦ నేనన్న దానసే నానీప్రసంగము।
తానన్నఁదానసే తలపోయవలెనట్లు నేనట్లనీని♦నేననకున్నఁదా
నెట్లనీనీ॥ ౧౦౩॥

తా. జీవుడు నేను యెవ్వడను, అని సందేహము నొందుచుండు
ను, శివుడు నేనే నేనని జెప్పుచుండును.పరిపూర్ణమునీరెంటిని జెప్పదు నేను
నేను అని అహంభావమువహించి యున్న యెడల తానుపరిపూర్ణము
ను యేలాగు యెఱుగును. నేనునేనని జెప్పకుండిన యెడల తన్ను

దా నెల్లెఱుగును. ఈప్రసంగమంతయు నేను నేనని జెప్పుటవలన గలుగుచున్నది. నేనని జెప్పుట వలననే యింతయోచింప వలసి నట్లయినది. ౧౦౩.

కం॥ తొఱ్ఱలుతొమ్మిదిగలమేఁ।మఱ్ఱికినొకరెంటిలోన మ
ల్కలునాల్గుం।డొఱ్ఱది తెల్లది నల్లది।కఱ్ఱది దానగ్రమందుఁగల
దొక్క తూటు. అదిమెఱుకనే పులుగుండుచోటు. కుఱ్ఱ గురుబో
ధను గొడ్డలిచే బూని। మఱ్ఱిపులుగుల రెంటి మలచి కాకపోని
గలదొక్క తూటు. అదిమెఱుకనే పులుగుండుచోటు॥ ౧౦౪॥

తా. దేహమును మఱ్ఱిచెట్టుకు తొమ్మిదితొఱ్ఱలుగలవు.[అనగా నవరంధ్రములుగలవని యర్థము]ఒరంధ్రముల రెండిఁటికినాల్గు[మల్కలు] మూకుళ్లుగలవు. ఈమూకుళ్ళ నాల్గింటికిఁ లోనొక నాళముండును. ఆనాళమునందు మెఱుకయను పక్షివాసము జేయుచుండును. నీవు గురునిచేతనెఱుగబడ్డ పూర్ణజ్ఞానమనుగొడ్డలిచేత మఱ్ఱిపులుగుల రెంటిని (దేహమును, మెఱుకను) నఱికివేయుము.

వి. నవరంధ్రములెవ్వియనఁ, ఘ్రాణరంధ్రములు ౨. నేత్రరంధ్రములు ౨. కర్ణరంధ్రములు ౨. నోరు౧. గుదరంధ్రము౧. ఉపస్థ౧. ఇక్కడ జెప్పబడియుండు రెండురంధ్రములును నేత్రరంధ్రములు. కంటికినాల్గుమూతలుగలవు. వాటిలో మొదటిది యెఱ్ఱది (అనగా కంటిరెప్పలురక్తనాళములుమొదలైనయెఱ్ఱమూతలు) రెండవది తెల్లది (అనగాకంటిపైనయుండుతెల్లపొర)మూడవది నల్లది [అనగానీలపుగ్రుడ్డు] నాలుగవది కఱ్ఱది [అనగాయింకాలోపలనుండునావి.] ఈనాల్గింటికి పైనుండు నాళమే బ్రహ్మనాళము, ఈబ్రహ్మనాళమునందు హంసయుండును. ఆహంసయే మెఱుక. ౧౦౪.

కం॥ తనువుననుఁ గలిగిన మెఱుకే। తనువును దనువనుచు ద
న్నుఁదానని మెఱుగుఁగా। దనువును బాసిన మీఁదటఁ। దనునాదే
హమును రెండు తా నెఱుఁగ దెపుడు. అదగినుకఁదా లేనే లేదెపు
డు. అనుమాన రహితమింక దచలమున్నది గాని। దనమా
ట తలపోయఁదనను సిగ్గున తిన్నఁదా నెఱుఁగ దెపుడు. అదగ
నుకఁదా లేనే లేదపుడు॥ ౧౦౫॥

తా. శిష్యా, దేహమువలననగలిగిన యెఱుక, తన్నును, దేహమును, వేర్వేరుగానెఱుగును. దేహమును బాసిన వెనుక, తన్నుఁగాని దేహమునుగాని నెఱుగజాలదు. తన్నునెపుడు నెఱుగదో, నెఱుకయేలేకపోవును. పరిపూర్ణముయొక్కయథార్థతను దెలిసినయెఱుక, తన్ను గుఱించియెంచుటకే సిగ్గుపడును, అనగా లేకయేపోవును. ౧౦౫.

కం॥ ఉప్పిడిఁ జనఁగదరు వొక్కప్పుడు విత్తనము చచ్చునా
రెంటికినీ । త్రిప్పలు తప్పవుధరయే । త్రిప్పలుతా నెఱుగనట్లు
తెలిసికోవోయీ ♦ తనువెఱుకల బయలెల్లుఁజనఁగోయీ ♦ గొ
ప్పయిన గురుబోధచెప్పిన నెఱిఁగిపై । త్రిప్పలుగలదానిఁ ద
ప్పతీసి తెచ్చాలు తెలిసికోవోయీ ♦ తనువెఱుకల బయలెల్లెఁ
జనఁగోయీ॥ ౧౦౬॥

తా. శిష్యా. మంచిగాలివానకు, వృక్షముపశించును. మఱియొకప్పుడువిత్తనమును నశించును. ఈ రెంటికిని నాశము తప్పదు, ఈ రెంటియొక్క పాట్లు, భూమికేమియు దెలియదు. అటులే పరిపూర్ణమునకు శరీరముయొక్కయు, యెఱుకయొక్కయు త్రిప్ప బాట్లు దెలియవని దెలిసికొనుము, పరిపూర్ణమును నెఱిగి, చావుపుట్టుకలతో గూడిన శరీరమును, యెఱుకను త్యజించుము. ౧౦౬.

కం॥ మతములవారలుతమ స । మ్మతమైనట్టి నట్టిశాస్త్ర
మర్యాదలచే। మితమేరు పఱచుకొనిబహు। గతులనుగలహిం
తురట్టి గతినీకేమిటికిఁ ♦ జపలతఁ జెందేస్థితినీకేమిటికిఁ । బ్రతితే
ని యీబట్టబయలుండఁజూచి సం। తతములే నెఱుక లేదనిన
మ్మునికి నాగతి నీకేమిటికిఁ ♦ జపలతఁ జెందేస్థితి నీకేమి
టికి॥ ౧౦౭॥

తా. శిష్యా, మతత్రయములవారు, వారివారి మతానుగుణ్యమయిన విధులచే కట్టువడినవారై, తామనుష్ఠించు నాచారములే సరియని యొకరితో నొకరు వాదించుచుందురు. నీవు సమానరహితమైన పరిపూర్ణమును దర్శించి యెఱుకను కల్లయని దెలిసికొనుము. మతత్రయములవారు యేపాటుపడితే నీకేమి. నీమనస్సును చంచలము లేకనుంచుకొనుము.

వి. మతములు మూడువిధములు. ద్వైతము [జీవేశ్వరులు వేరనివాదించునది], అద్వైతము [జీవేశ్వరులయొక్క టేయని వాదించునది], విశిష్టాద్వైతము [ఈశ్వరుడు వేరనివాదించునది] ఈమూటినిమతత్రయమనియందురు. మతములనారువిధములుగాను భాగింతురు. శైవము వైష్ణవము, శాక్తము, గాణపత్యము, సౌరము కాపాలము, వీటినిషణ్మతములనియందురు. ఇక్కడ జెప్పబడ్డది మతత్రయములు. ౧౦౭.

కం॥ ద్వైతాద్వైత విశిష్టులు। సైతురు వినసైపరెపుడు
సైపక పిదపన్। సైతురు క్రమమున వేఱని। నాతత మదిజీ
వ శివులనవి వినఁబోకు ♦ నేబోధించి నవి వినుమబోకు♦ పూత
మాబయులును బొడఁజూచి గురునిచే। ద్వైతాద్వైతవిశిష్టా
ద్వైతములను మూను మనివినఁబోకు♦ నేబోధించి నవివినుమఁ
బోకు॥ ౧౦౮॥

తా. శిష్యా; ద్వైతులును, అద్వైతులును, విశిష్టాద్వైతులును జీవేశ్వరులు యేకత్వమునుగుఱించి వాదించుచుందురు. ద్వైతులు జీవేశ్వరులు వేఱనియు అద్వైతులు వేఱుకాదనియు జెప్పుచుందురు. వారి మాటలను వినకుము. గురునిచేత పరిపూర్ణజ్ఞానమును జెంది యీ మతత్రయములవారి వాదములను వినకుము. ౧౦౮.

కం॥ కొందఱు దశవిధనాదము। లందును నభ పంచకంబు
నందుఁ గడ్రకా। లందున లక్ష్యధ్యానము। లందున హంసందు
బుద్ధినాటింతు రోయీ♦ యోగములందు నటియింతురోయీ♦
అందుసిద్ధులచేత నానందింతురు గొంద। ఱందవరేమనిన నీబో
ధం దేయుండుము నాటింతురోయీ ♦ యోగములందు నటి
యింతురోయీ॥ ౧౦౯॥

తా. శిష్యా. ఈప్రపంచమునందు కొందరు దశవిధ నాదములయందును, మఱికొందఱు పంచవిధయాకాశములందును, మఱికొందఱు మహాధ్యానములయందును, మఱికొందఱు ఆరువిధములయినలక్ష్యములయందును మఱికొందఱు సగుణధ్యానమందును, మఱికొందరు హంసయందును బుద్ధిని నిల్పి ధారణజేయుదురు, వాటివలన అణిమాద్యష్ట

సిద్ధులనుజెంది యానందించుచుందురు. చతుర్విధ యోగముల నభ్యసించువారి మాటలను వినకుము. ఈపరిపూర్ణ బోధను వదలకుము.

వి. చిణిచిణి, చిణి, ఘంట, శంఖ, వీణా, తాళ, వేణు, భేరి, మేఘ, మృదంగములు. ఈపదింటిని ప్రణవనాదములందురు. ఘటాకాశము చిదాకాశము, ధారాకాశము, మహాకాశము, హృదయాకాశము, ఈఐదును పంచాకాశము లనంబడును. మూలాధార స్వాధిష్ఠాన మణిపూరక అనాహత విశుద్ధ ఆజ్ఞేయములని ఆధారము లారువిధములు. స్థూలము సూక్ష్మము, కారణము మహాకారణము; సమరసము, వ్యక్తము అనిలక్ష్యములు [శరీరము] ఆరువిధములు మంత్రయోగము లయయోగము, హఠయోగము, రాజయోగము అనియోగములు నాల్గువిధములు. అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిష్టము అనునవి అష్టసిద్ధులు. హంస బ్రహ్మనాళమునం దుండును.

కం॥ కొందఱు ముద్రలు గనవలె । నందరుమఱి కొందర
ధికముందురు ద్రష్టల । కొందరుభజనే లెస్సని । యందురు ఇ
వియన్ని యెఱుకేయని తెలుసుకొనుమీ ♦ నీకవియేల పనిలేదు
వినుమీ ♦ ముందుగ బరిపూర్ణమున్నది గని గుర్తు । నెందుండ
కుండ దానెగరంగొట్టినం జాలునని తెలుసుకొనుమీ ♦ నీ కవి
యేల పనిలేదువినుమీ॥ ౧౧౦॥

తా. కొందఱు పంచవిధముద్రల నెఱుగవలయునని యందురు. కొందఱన్నిటిని జూచునదియైన సాక్షి సధికమందురు. కొందరీశ్వరధ్యానము మేలనియందురు. ఇవియన్నియు, నెఱుకేయని తెలిసికొనుము. నీకీ తప్పుత్రోవలేవియు వలదు. పరిపూర్ణమును దర్శించి యెఱుకను వదలుటయే సరియైనమార్గమని యెఱుగుము. (వి. ఖేచరి, భూచరి, మధ్యము, షణ్ముఖి, శాంభవి, యని ముద్ర లైదువిధములు.)౧౧౦.

కం॥ దేవుని నీవునెఱుంగవు । నీవిప్పటి కెట్టివాఁడవో నేడెలి
పెదనీ । కావేల్టి బోధలెందుకు । కావున నద్దేవునిదగో గనుం
గొనవోయీ ♦ నామరూపకర్మ లేవోయీ ♦ నీవా దేవునిలోన
నిమలెస్స వెదకిన । నావలముచ్చట నముగోయి దెల్పెద కనుం
గొనవోయీ ♦ నామరూపకర్మ లేవోయీ ॥ ౧౧౧॥

తా. దేవుడెవ్వఁడో నీకు దెలియదు. నీవెట్టివాఁడవై నదినీకు దెలియదు. తెలిపెదనువినుము. వెఱ్ఱిమార్గములను వినకుము. దేవునిబాగుగా దెలిసికొనుము. అతను నామ (పేరు) రూపక్రియలచేత కట్టువడినవాఁడుకాఁడు. అట్టి దేవునియందు నీవుకూడ నుందువు. నిన్ను ఆ దేవునియందు జూడుము. ఇదప నీకుజెప్పెదను. ౧౧౧.

కం॥ మానవుఁడు సేయఁబూనిన దానిని లోఁ దెలిసి చేయఁ దగునని మదిలో। నేనెఱిఁగి నీకుఁ జెప్పితి। పూనుము రుచిపుట్టదేని పోని నీమనసు ♦ రుచి పుట్టితే పూను నీమనసు ♦ నే నేమి యనఁబోతె నీకేమి తోఁచునో। లేని నిష్ఠుర ములు లేకుండుమెు లెన్న పోని నీ మనసు రుచి పుట్టితే పూను నీ మనసు॥ ౧౧౨॥

తా. మనుష్యుఁడు దానుచేయుకార్యములనెల్లను విచారించి చేయవలయునను రహస్యమును తెలిసియే నీకీ యుపదేశము జేయుచున్నాను. నేనుజెప్పిన పద్ధతిని నడుచుకొనుటకు పూనుము. నిను నేజెప్పదానిలో నిష్ఠురములేదేని వదలిపెట్టుము. నేజెప్పునది నీ కింపైనయెడల నడుచుకొనుము. కేనొకటి జెప్పినదానిని నీవు వేరుగాగ్రహించి నన్ను నిష్ఠురమునకు పాత్రునిగా జేయకుము. నేజెప్పుదానిని బాగుగా యాలోచించి చూడుము. ౧౧౨.

కం॥ పంచాక్షరములతోఁడఁ బ్ర। పంచము తానుద్భవించెఁ బ్రణవాక్షరముం। దంచు శ్రుతులెన్నఁదాన్నెఱు। కంచని విచారించి యెఱుఁగు మచలము దీనక్ ♦ నిల్పకు మెఱుకనచలములోనక్ ♦ చంచల మతిచేత జతురాక్షరమ్ముకుంచెం। చెంచెద నెందుకు? ఇదినమ్మి యెఱుఁగు నిట్టచలము దీనక్ ♦ నిల్పకు మెఱుక నచలము లోనక్॥ ౧౧౩॥

తా. శిష్యా! ప్రపంచముపంచాక్షరివలనపుట్టినది. దానికి ముందు ఓంకార స్వరూపమైన ప్రణవాక్షరముండును. దీనినంతయు నెఱుకగా దెలిసికొనుము. అట్లు దెలిసికొన్నవాఁడై, ఆ యెఱుకచేతనే పరిపూర్ణమును నెరిగి, యెఱుకనుపరిపూర్ణములందుంచుట వారసిమకి తరుమగొట్టుము. నీవు చంచలమైన మనస్సుగలవాఁడై పంచాక్షరీ మొదలగు

మంత్రము లెక్కువయని తలచుటతప్పు. అట్లు తలవకుము. ౧౧౩.

కం॥ ఎఱుకే చిజ్జడమీజగ । మరయఁగఁ బరిపూర్ణ మేమి యనరా దదియా । యెఱుక జగము లస్థిర ములు । పరిపూర్ణము శాశ్వత మది పాటించి కనరా ♦ కావా రెండీ పాటివి వినరా ♦ గురుముఖమున వీటి నరుఁతు గుర్తెఱిఁగినఁ । దిరిగి పుట్టఁడు వాఁడిద్ధరపై మునుపటి వలె పాటించి కనరా ♦ కావా రెండీ పాటిని వినరా॥ ౧౧౪॥

తా. ఎఱుకే చైతన్యస్వరూపమైనదిగాను జడస్వరూపమైనదిగానునున్నది ఆలోచించిచూడగానీప్రపంచమంతయుఎఱుకగానే యున్నది పరిపూర్ణమిట్టిదని జెప్పుటకు నలవికాదు ఎఱుకయు జగమును నశాశ్వతములు. పరిపూర్ణమో శాశ్వతమైనది ఈ రెంటి భేదమును బాగుగా గురువు యొద్దనుండి దెలిసికొనుము దీనినిగుర్తెరిగిన వానికి పునరపి జననము లేదు. ౧౧౪॥

కం॥ కొందఱు భూతము లయిదిటి । యందునఁ జిత్తంబునుంతు రధికము లనుచుఁ । గొందఱు దేమియు లేదని । యందురు కఱు తెఱుఁగు మిన్ని యపశబ్దములురా ♦ యివి యన్ని నిలువ వని తెలియవలెరా ♦ యెంద ఱేమనిన నీ కెందుకు బయలును । ముందుగఁ గసిగుఱు తెందుండని కిన్ని యపశబ్దములురా ♦ యివియన్ని నిలువ వని తెలియవలెరా॥ ౧౧౫॥

తా. కొందఱుపంచభూతములేయన్నిటికన్న నెక్కువయటంచు వాటియందు మనస్సునునిల్పుదురు మఱికొందరు లేమియులేదని వాదముజేయుచుందురు. నీవీమాటలన్నియు తప్పువార్తలుగా దెలిసికొనుము ఇవన్నియు పరిపూర్ణము నెదుట నిలువనేరవు[అసగా నబద్ధములై పోవును]ఎందరేమిజెప్పినను నీవు పరిపూర్ణము నెఱిగి నెఱుకను వదలిపెట్టుము. అదియేముక్తి. ౧౧౫.

కం॥ కొందఱు కర్మము నేఖా । గాదును మఱి కొంద ఱెక్కువందురు తనువుఁ । గొందఱు ప్రాణము లధికం । బందురు నీకిట్టి పట్టియూశ లేమిటికి ♦ వారింకొఁ బాసు చేసే వేమిటికి ♦ నెందఱిమాట లెనైన నీబోధ। క్రిందవేగాని పైకె

గిరేవిగా విట్టులాశ లేమిటికి ♦ వారితోఁ బొందు చేసె వే
మిటికి॥ ౧౧౬॥

తా. కొందరు యజ్ఞాదికర్మములననుష్ఠించుటయే యుత్తమంబని జెప్పుదురు. మఱికొందరు దేహమును లెస్సగా కాపాడుకొనుటయే సరియైన త్రోవయందురు. మఱికొందరు ప్రాణాయామాది యోగాభ్యాసనులే సత్పథమందురు. నీకిటువంటి వృథాయాశలేమియు వలదు ఆలాగు జెప్పువారితోడి జెలిమియునీకువద్దు. ఎవరెన్ని జెప్పినను, అవన్నియు నీబోధకు తక్కువైనవిగా నెఱిగి వాటిని నిరాకరింపుము. ౧౧౬.

కం॥ తను వెఱుకలు రెండొక్కటి । యని యనరా దను
చుఁ గొంద ఱందురు భువిలోఁ । దను వెఱుకలు తుదినొక్క
టి । గను గన్పడ కుండు రెండు గనరా యోయన్నా ♦ రెండొ
క్కటి వినరా మాయన్నా ♦ అనుమాన మింక నేల యందఱి
మాటలు । వినఁబోక నేబోధించిన రీతి నిప్పుడు గనరా యో
యన్నా ♦ రెండొక్కటి వినరా మాయన్నా। ౧౧౭॥

తా. లోకులుకొందరు దేహమును యెఱుకయు నొకటేయని జెప్పరాదందురు, శరీరమును యెఱుకయు నొక్కటిగానే కనుపించుచు మరల వేరుగాను కనబడును. ఆరెంటిని బాగుగా దెలిసికొని, అవి రెండును ఒక్కటియని దెలిసికొనుము. నీవెవ్వరి మాటలనువినక నామాటనునమ్ముము. ౧౧౭.

కం॥ కన్నుల ప్రక్కల ప్రేశ్శుడి । తిన్నగ భ్రూమధ్యమందు
దృష్టి నిలిపియుం । దున్నది వెన్నెలలోబయ । లన్నా కనుమం
దు రెఱుక యదినిల్వదోయి ♦ తనువుతోఁ బోవు నని తెలియ
వోయి ♦ యెన్ని తనువులు వచ్చి యేగిన ఝూటకక। యున్న బ
యలును జూచి యుళ్ళక్కుఱు కనువిడు మది నిల్వదోయి ♦ త
నువుతోఁ బోవునని తెలియవోయి॥ ౧౧౮॥

తా. రెండు నేత్రముల ప్రక్కను ప్రేస్కించి, కను బొమలప్రదేశమునుజూచి, యకరుడయుండు బయలును కనమందురు. అది యెఱుకయని దెలియుము. అది అనిత్యము, అది దేహముతోడ నశించును. అట్టిఅనిత్యమైన యెఱుకన వదలిపెట్టుము. ఈ యెఱుకి యెన్ని శరీ

రము లెత్తినను పరిపూర్ణము మాత్రము చలనమేమియు లేక యుం
డునని దెలియుము. ౧౧౮.

కం॥ జనులాత్మానుభవంబై । ననుము క్తని పలికిరిట్లు న
మ్మకు మెఱుకే । కనరా దెచ్చట గురుకృప। ననుభవమెవ్వరికి
నైన నామాట నిజమా ♦ అనుభవ ముళ్ళకా మాటె నిజ
మా ♦ వినఁజప్పు మీరెండు వివరించి పైమాట । వినినే ముం
దరిబోధ వినిపింతువేవేగ నామాట నిజమా ♦ అనుభవ ము
ళ్ళకా మాటె నిజమా॥ ౧౧౯॥

తా. కొందరు ఆత్మయొక్క యనుభవ మనగా ఆత్మను. దెలిసి కొనుటయే మోక్షమని జెప్పుదురు. వారిని నమ్మకుము. అదియెఱుకతప్ప వేరెగాదు. అనుభవమునకు గురువుయొక్క ఉపదేశము లేదు. గురు వాలాగు జెప్పను. అవన్నియు నిజముగాదు. ఈరెంటిని సెకుబాగావివరించి, నేను నీకు బోధను జేయుదును. ౧౧౯.

కం॥ తనుఁదాఁగనినను మోక్షం । బనిపలికిరి గాని జన
ము లదినమ్మకుమీ। తనుఁదాను బట్టబయిటను । గనఁబోయి
తె తనకుఁదానె కానరాదోయి ♦ విశ్వము తనకుం గానరా
దోయి ♦ తనవలన నైనది గనుకఁ దాను విశ్వము రెండు । గ
నుపించు టెక్కడ గావునఁ దనకుఁదాఁ గానరాదోయి ♦ విశ్వ
ముతనకుఁ గానరాదోయి॥ ౧౨౦॥

తా. కొందరు తన్నుదాను దెలిసికొనుటయే మోక్షమని జెప్పిరి. గాని నీవామాటలను నమ్మకుము. పరిపూర్ణము నందు తన్నుదాను దెలిసికొనుటకు పోయినయెడల తనకుదానే లేకపోవును, ఈ లోకము తనకేమియు దెలియదు, ఈ విశ్వము తనవల్ల పుట్టినది. కావున నిజము దెలిసికొన బోయినపుడు తానును నీ విశ్వమును రెండును లేక బోవును. ౧౨౦.

కం॥ మాయగదా లేనియహం । బాయెగదా తనకుఁదానె
యచలము నొప్పం । దాయెగదా మాయనతే । దాయెఁ గ
దా మాయచిత్ర మాయెఁగదోయి ♦ సంశయమంత పోయెఁ
గదోయి ♦ మాయన మూలముమాయ చూచుచుండ। మా

యమైపోయెను మాయకే యిదిచిత్రమాయెం గదోయి ♦ సం
శయ మంత పోయెంగ దోయి॥ ౧౨౧॥

తా. లేనిఅహమును మాయగా దెలిసికొనుము. పరిపూర్ణము నిత్యము పరిపూర్ణమునందు మాయలేదు, ఈ మాయచిత్రముగా నుండలేదా. నీ సందియము తెల్లను దీనినుగదా, మాయయొక్క పుట్టుకను మాయతప్ప యింకేదియు నెఱుగజాలదు, తనమూలమును తెలుగబోయినప్పుడు తానే మాయమై పోవును. ౧౨౧.

క॥ లేనియహమున్న బయలును। లేని ప్రపంచ మును
దన్న తెన్నంగ దనలోం। దాను విమర్శించిన నా। లేనిది లేకుం
డు నవల లేదు ఏమాట ♦ ఇట్లన నైన లేదు ఏమాట ♦ లేని
యహమీబయట లేనే లేదని చూచి। లేనిదికలదని లేనిమా
టాడేవు లేదుఏమాట ♦ ఇట్లన నైన లేదు ఏమాట॥ ౧౨౬॥

తా. శిష్యా, నిజముకాని అహమును నిజమైన పరిపూర్ణమును, అనిత్యమైన నీప్రపంచమును నీవూటని చక్కగా పరామర్శించి కనుగొనినయెడల, అహమును ప్రపంచమును అబద్ధములుగాను, పరిపూర్ణము నిజముగాను దెలియబడును. అట్లు అహము పరిపూర్ణమునందు లేదని తెలిసికొనిన తరువాత లేనిది యున్నదని జెప్పవు. ౧౨౨.

క॥ పరిపూర్ణ మెఱుక లెట్టివో। గురుముఖ మున రెంటి
తెన్ను గుఱుతెఱుంగెఱుకనె। పరిపుచ్ఛ కున్న మృషయని। పరి
శుద్ధపు బోధ యిదియె పాటించి కనరా ♦ శివరాముల పద్ధతి
యిదిరా ♦ నరులు కొండఱుక్లి నెఱుకను మ్రింగియూ। ప
రిపూర్ణ మయ్యెనం చెఱుంగక చెడుటకై పాటించి కనరా ♦ శి
వరాముల పద్ధతి యిదిరా॥ ౧౨౩॥

తా. పరిపూర్ణమును, ఎఱుక, యూరెంటిని గురు ముఖముగా దెలిసికొని, ఎఱుకను వదల వలయును. ఇదియే పరిశుద్ధమైన పరిపూర్ణబోధ, దీనిని బాగుగా దెలిసికొనుము. ఇదియే శివరామ దీక్షితుల పద్ధతి. ఎఱుకను పరిపూర్ణము మ్రింగి యున్నదని లోకులు జెప్పుదురు, వారిమాటలంతయు కల్లయని నెఱుంగుము. ౧౨౩.

క॥ బిందువు తనువునం బుట్టును। బిందువు తను వింద్రియ

ముల బృందం బిసువుల్ । అందముగాఁ గలుగు నిదే । నందు
నఁబుట్టినవో తెలియనజునికిఁ దరమా ♦ మూలము లేనిదని తె
లిసికొనుమా ♦ అందు కెబయలున్న నరసి మూలము లేని ।
బిందుద్వాది కంబుల పేరు దెగ తెలియ నజునికిఁ దరమా ♦
మూలము లేనిదని తెలిసికొనుమా॥ ౧౨౪॥

తా. దేహమునుండి బిందువుగలుగుచున్నది. ఆ బిందువు వలన నే దేహము. ఇంద్రియములతో గూడిన యందమైన బిడ్డగలుగు చున్నది. ఎదిదేనికన్నిటికిని మూలమో దానిని దెలిసికొనుటకు బ్రహ్మకైన దరముగాదు. వాటికి మూలము లేదని దెలిసికొనుము. బయలున్నదని దెలిసికొని. మూలములేని బిందువు మొదలగు వాటిని దెలియజెప్పుటకు బ్రహ్మకైనను దరముగాదని దెలిసికొనుము. ౧౨౪.

కం॥ జనులనిరి దేవుఁడెవరికిఁ । గనరాఁడని నామ రూపక
ర్మకనన ముల్గన నతనికి లేవనియా । జన వాక్యము బయలుకై
వును సహజమా వినిరా ♦ అనుమానము చాలించికనరా ♦ క
నినామ రూపాది కములున్న యెఱుకను । వినఁబోక విడిచిపె
ట్టినఁబోవు సహజమా వినరా ♦ అనుమానము చాలించి
కనరా॥ ౧౨౫॥

తా. వాఙ్మనసములకు గోచరముకాని వాడనియు నామరూపక్రియారహితుడనియు, దేవునిగుఱించి లోకులు జెప్పుమాటలు పరిపూర్ణమునకు తగును. సంశయములనెల్ల వదలిపెట్టి నే జెప్పునది వినుము. నామరూప క్రియలతో గూడిన యెఱుకను వదలిపెట్టుము. ౧౨౫.

కం॥ అంతటఁ గలదీ యెఱుకని । యెంతో వాదిం పుచుం
దురెఱుఁగని వారల్ । ఇంతట నంతట, గనుపడు । నంత టదే
కాని యెఱుక యంతగఁ గలదా ♦ అదనిజమైతే నగుపడ వల
దా ♦ అంతట గలదొక్క యచల మెగా నెఱుక । యంతటగ
లదని యనరాదు వినరాదు. అంతటఁ గలదా ♦ అదినిజ మై
తే నగుపడవలదా॥ ౧౨౬॥

తా. ఎఱుకయెల్ల చోట్ల నిండియున్నదని, బుద్ధిహీనులు వాదింతురు ఎఱుక యక్కడక్కడ నుండునట్లు కనుపించి మాయమై పోవునదే

గాని, స్థిరముగానుండునది గాదు. నిజముగానె నిండియుండిన యెడల కంటికి కనబడవలదా; కావున ఎఱుక యంతట నిండి యున్నదనుమాట నిజముగాదు. నిండి యుండునది యొక్క పరిపూర్ణమే యని నెఱుగుము. ౧౨౬.

కం॥ బయలాకస మని కొందఱు । భయపెట్టెద రందువల
న భయపడకుసుమీ। బయలందు శబ్ధమున్నను। బయలాకస
మని నమ్మంబడును నీచేత ♦ శబ్దము లేదీ భ్రమ యందుచేత బ
యలాకసము గాదు పరిపూర్ణ మనినమ్మి। నయముగ నెఱు
కను నమ్మక విడిచి పోంబడును నీచేత ♦ శబ్దము లేదీ భ్రమ
యెందు చేత॥ ౧౨౭॥

తా. కొందరుమనుష్యులు పరిపూర్ణమునాకాశమని జెప్పుదురు. దానినివిని నీవు భయపడవలదు. ఆకాశమే అయిన యెడల శబ్దముండవలదా పరిపూర్ణమునందు శబ్ద మేమైన యున్నదా, లేదు. కావున పరిపూర్ణము ఆకాశము గాదు. ఆభ్రమను వదలిపెట్టుము. పరిపూర్ణమునే నిజమనినమ్మి ఎఱుకనువదలి పెట్టిన యెడల ఆభ్రమ తనకు దానే పాఱిపోవును. ౧౨౭.

కం॥ కలమేల్క ఎఱుక బయలుల । కలసామ్యముచేసి
చూడు నీభ్రమ తొలగుర్ । ఫలమేమి పెక్కు చదువుల । వల
నను జపయాగ యోగ వ్రతములవలనర్ ♦ శమదమ మఖశ
తముల వలనర్ ♦ తలక్రిందుగాఁ బడ్డతనువునేఁ గానన్న । కల
మేల్కనిన తానెక్కడ నిల్వదట్టులే వ్రతముల వలనర్ ♦ శమ
దమ మఖశతములవలనర్॥ ౧౨౮॥

తా. ఎఱుకకు, కలయునుపరిపూర్ణమునకు మెలకువయనున్న ఉపమానములుగా గ్రహించిన యెడల నీకు అంతయు విశదమగును. నీభ్రమలన్నియు నశించును. పెక్కుశాస్త్రముల జదువుట వల్లను, జపములు సల్పుటవలనను, అగ్నిష్టోమాదిక్రతువులు జేయుటవల్లను రాజయోగాది యోగాభ్యాసనల వలనను; అనేకమైన వ్రత నియమామువలనను, శమదమాములవలనను (సకలేంద్రియ నిగ్రహము వలనను.) నేమియు ఫలము లేదని దెలిసికొనుము. నూరు యశ్వమేధయాగములు జేసినను

ఫలము లేదు. నీవు యెంత జేసినను దేహము నీవు గానేరవు.కలయందు కన్పించునవి మెలకువయందు కనబడక మాయమై పోవునో యట్టులే పరిపూర్ణమును దెలిసికొన్న తరువాత దేహము మొదలగునవిమాయమై పోవును. ౧౨౮.

కం॥ నీకలలో నిను నన్నును । లోకుల లోకములఁ జూచి
లోపల భ్రమచే । నాకరుణ వడసి మెలకువ । చేకొని కలకల్లఁ
జేసి చేరెద వెటకో ♦ సర్వము నీతోఁ జేరును నెటకో ♦ ప్రాకట
ముగ బట్ట బయలెఱుక లీరీతి । నీకుఁ దెలిసిన వెనుక నిలువక వే
వేగఁ జేరె వెచ్చటికో ♦ సర్వము నీతోఁ జేరును నెటకో॥ ౧౨౯॥

తా. నిన్నును,నన్నును ఈలోకమును,లోకము నందలిజనులను జూచి మనస్సునందు కనబడునవంతయు నిజమని భ్రమజెందియున్నావు. ఇదంతయు కలలోని వాటివలె కలయని నెఱుగుము. నాదైన కటాక్షము వలన నీవు వీటిని కల్లగా నెఱుంగుదువు నీవు తరువాత యే మయ్యెదవు మాకు[అనగాజ్ఞానిఅయ్యెదవు.] బయలెఱుకలను దెలిసికొన్న తరువాత నీ వెక్కడికి పోయెదవు చూడు. ౧౨౯.

కం॥ హరి కరనఖ ముఖ విదళిత । కరిమస్తకగళిత మైనఘన
మౌక్తికముల్ । దొరికిన నెఱుకలు గుఱిబలె । ధరియింతురు
రెంటి వెలలు తమ కెఱుఁగ లేక ♦ అట్లనే బోధ క్రమమెఱుఁగ లే
క ♦ పరిపూర్ణ బోధను నెఱిఁగింపు చుందీయా । యెఱుక కేగాం
చెఱుమఱఁగేది మర్మము తమ కెఱుఁగ లేక ♦ అట్లనే బోధక్ర
మ మెఱుఁగ లేక॥ ౧౩౦॥

తా. సింహముయొక్క కాలిగోళ్ళచేత చంపబడిన యేనుగులయొక్క కుంభస్థలముల నుండి జాఱిన ముత్యములను ఎఱుకలవాండ్రు సాధారణపూసల మాదిరిధరింతురు వారికి కుంభస్థలములోని ముత్యములయొక్క విలువ దెలియదు. అలాగె పరిపూర్ణమునకును ఎఱుకకును గల భేదమును మందబుద్ధులెఱుగజాలరు. ముత్యములు యెటులయితే నిజముగా వెలగలిగిన దయ్యు,ఎఱుకలవారికి దానినాణెము దెలియదో అట్లే పరిపూర్ణబోధ నిజముయిపదయ్యు బుద్ధిహీనులకు దానియొక్క యథార్థత దెలియదు. ౧౩౦.

కం॥ తనువో బహిరింద్రియములో । మనసో ప్రాణములో వి
షయనులతో నేనం । చనినీవనియదియిదియని। యనుమానిం
చెదవదేలయది త్రోవగాదు ♦ నీవెన్నడునిదివిన లేదు♦వినువిశాప
రిపూర్ణముగని లేనియూమిాఁది। తనువధికములేదని గురువుచేఁదె
లియుమిది త్రోవగాదు ♦ నీవెన్నడు నిదివిన లేదు॥ ౧౩౧।

తా. నేను నేను అని యహం భావమును జెందియుండునది యే దియనిదలంచెదవు. అయ్యది, శరీరమా, లేక కర్మేంద్రియ పంచకం బా, లేకమనసేనా. లేకప్రాణములా, లేకవిషయములా, మనస్సు నందు సంశయమునువిడిచి చెప్పుము నేజెప్పెదను వినుము, ఇప్పుడు జెప్పిన వాటిలో అదేదియుగాదు. పరిపూర్ణమును దెలిసికొని, యటు పిమ్మట నీదేహాదికములు యెక్కుడు కావని దెలిసికొనుము. ౧౩౧.

కం॥ నినువను ప్రపంచమును నిజ। మనియెటులఁగను నెఱుక
చేత నచలమును గనుం । గొనినను జగమని యెటులఁగడి । యె
ఱుకను తెలిసెను మాను మిథ్యవివేక ♦ చాలునీ క్రమమెఱుఁగు
దాక ♦ వినునన్ను పై రెండింటన విశ్వమును బయ । లగరాదు
న్నదని గుర్తు లేకుండు నిథ్యవివేక ♦ చాలునీ క్రమ మెఱుఁ
గుదాక॥ ౧౩౨॥

తా. పరిశుద్ధమైన నవివేకముచేనొప్పువాడా (శిష్యునిసంబోధ నము) నిన్నును, నన్నును, ఈలోకమును, నిత్యమైనవిగా నెంచు నెఱు కచేత పరిపూర్ణము నెఱుగుము. మనల సందరిని నిత్యములుగానెంచు నెఱుకను వదలిపెట్టుము మనలను, నీజగమును బయలనరాదు వాటిని నిత్యమని జెప్పుటకు గుఱుతు యేమియు లేదు. ౧౩౨.

కం॥ ప్రాతస్సన సద్గురు మేల్కని। సద్దికినే తెంచిగురుని ప్రకృ
జనితమా । సుద్గులు మొక్కి వినుము ప। ప్రాద్గవి బలుము
దుసుమ్మ పుట్టించందులకు♦గురుచరణము పట్టి నందులకు ♦ నిథ్య
మా భక్తిచే నివిట్లు చేసితె । దిద్దితిప్పిన బోధ తెలుఁగు చూపు
ను నీవు పుట్టిపందులకు ♦ గురుచరణము పట్టినందులకు॥౧౩౩॥

తా. శిష్యా, సూర్యోదయంబునకు మునుపే లేచి సద్గురునిపా లికింబోయియతనికి నమస్కరించి,వారినోటినుండిజారు ప్రతివాక్యమును

న్ను శ్రద్ధాసక్తులతో నాలకింపుము. నీవీనరజన్మమెత్తి నందులకు, నే వేళనయితే నీవు గురు శుశ్రూష సేయుచుందువో ఆసమయమే మిగుల మేలైనదని దెలిసి కొనుము. నీవుగురుచరణారవిందంబుల భక్తితో నాశ్రయించితివేని నీకాంతను మేలైన బోధను నుపదేశము జేసి నీజన్మమును సార్థకంబుగ జేయును. ౧౩౩.

కం॥ గురుడును పరిపూర్ణమునుజా। పెఱుకే లేదనుచుం దెలిపి యుంకదలపకుముం । చెఱింగించకవిడిపోవునె । యెఱుక నరుల్ సాధనముల నెన్ని చేసినను♦లక్ష్యముముద్రలెన్ని చూచినను ♦ హరి హర బ్రహ్మసురాసుర ముఖులైన। ధరణీసురాద్యష్టాదశ జాత్యుద్భవులైన నెన్ని చేసినను ♦ లక్ష్యము ముద్రలెన్ని చూచినను॥ ౧౩౪॥

తా. పరిపూర్ణమే నిత్యమైనదనియు, ఎఱుక కలదనియు నీవు గురుముఖముగా నుపదేశము జెందని యెడల నీవా యెఱుకనువదలిపెట్టనేరవు ఎందుకును గురు వుండుట కె ర్తవ్యము బహువిధ సాధనములు చేసినను లక్ష్యముద్రలన్నిటిని గనిచప్పటికిని, శివుడు విష్ణువు, బ్రహ్మదేవతలు రాక్షసులు మొదలగు వారలు, బ్రాహ్మణులు మొదలగు పదునెనిమిదివర్ణముల వారు వీరిలో నెవ్వరైనను, గురువుయొక్కయుపదేశములేక యెఱుకను విడువ జాలరు. ఎటువంటి వారైనను, ఎన్నెన్ని సాధనములు జేసినను, గురువులేక యెఱుకనువిడుచుటసాధ్యము. ౧౩౪.

కం॥ బలధన విద్యా ధైర్యం। బులుచక్కదనంబు సత్త్వబుద్ధ్యాదులిలం। గలలోనివిలేనిమను । ష్యులజగమును దనను దానుజూచి మానవుడు ♦ మేల్కనేని చూడలే డాకడు ♦ కలమేల్కెఱుక బయలుల కట్లజతెగూర్చి। కలయెఱుకల దేశికులచే వీడితెచాలు చూచి మానవుడు ♦ మేల్కనేని చూడలేడాకడు॥ ౧౩౫॥

తా. శిష్యా, శరీర సంపత్తియు, ధనము, విద్య ధైర్యము. రూపసంపత్తి, సత్త్వగుణము మేలైనబుద్ధ యివి యంతయు కలయందు కనబడువారివలె నిజమైనవి కావని యెఱుంగుము. పరిపూర్ణజ్ఞానమును గని జాగ్రత్త యందుండువానికి నివన్ని గనబడవు. కల మెలకువల కేలాటి

సంబంధము గలదో ఆలాటి సంబంధమే యెఱుకకును బయలునకును అనియెఱుంగుము వీటిలో స్వప్నోపమంబైన యెఱుకను గురు వనుగ్రహమున వదలి పెట్టుటయే మంచి మార్గమని యెఱుంగుము. ౧౩౫.

కం॥ ఈపటిబట్టబయలును।నీవిప్పుడు నుండఁజూచి నిజము
గనెఱుక। నీవనినేఁనిజగమని। భావింపుము పిదపదీనిబాయు
మనిశము ♦ ఏమఱకుమీానీవహార్నిశము ♦ శ్రీవనితాశార
ద జీవసంభవభవ। దేవేంద్రాదులనింక సేవింపతలఁపేలబా
యుమనిశము ♦ ఏమఱకుమీానీవహార్నిశము॥ ౧౩౬॥

తా. ఈనిర్మలమైన బరిపూర్ణమును నీవిప్పుడు నిజమని కనుగొంటివిగదా, నిన్నును నన్నును, ఈజగమును యెఱుకయని దెలిసికొనివాటినివదలి పెట్టుము. బ్రహ్మములు విష్ణుమహేశ్వరులనుగాని, గౌరిలక్ష్మీసరస్వతులను గానియు పూజింప వలయుననుఁభిలాషను నింకనుంచుకొనకుము అనగా సగుణ ధ్యానము గూడదని భావము. ౧౩౬.

కం॥ లేదనకుమున్నదిదిగో। నేఁదెలిపితినవకు దీనిఁదెలిఁగొ
నవా। కాదది నీచేదెలియును। ఏదిర సన్మాత్రసమితి యీాబట్ట
బైట ♦ దీనికిసాటి యేదియెచ్చోటా♦ వాదేలనిక యెఱుకతో
దీని కనిపెట్టి। పోవోలు మెఱుకని కేవిబట్టదుచాలుయీాబట్టబై
ట ♦ దీనికిసాటియేదియెచ్చోట॥ ౧౩౭।

తా. పరిపూర్ణమును లేదనిచెప్పకుము ఇదిగో నేను జూచుచున్నాను నాకంతయు దెలిసినదని చెప్పకుము నీకది దెలిసి కొనుటకు సాధ్యముగాదు. దానికి పంచ తన్మాత్రలు లేవు. ఎఱుకచేతనే యీాపరిపూర్ణమును దెలిసికొని ఆయెఱుకను పాఱవోలుము. అట్లుచేసిన యెడల నిన్ను సుఖదుఃఖము లేవియు పొందవు.

వి. శబ్దస్పర్శరూపరసగంధాదులు పంచ తన్మాత్రలు. ౧౩౭.

కం॥ కననచ్చునదిటిట్టని। యనరాకుండునదిబయలు నదె
కనుఁగొనుమీా। కనరాకపో తెశూన్యం। బనుమిట్టిది యట్టిద
నుచుఁబలుకవచ్చినను ♦ నెఱుక యూగోపలికిఁబొచ్చినను♦విను
మాబయిటను నీవేమనిన నొప్పెదగానొ। ప్పను నీమాటనునేఁ

జెప్పిన రీతిఁ గవరాగఁ బలుక వచ్చినను ♦ నెటుకయాలోపలికిఁ
జొచ్చినను॥ ౧౩౮॥

తా. బాగుగా కనపడునదియు యిటువంటిదని జెప్పుటకు నలవి కానిదియునైన నదే పరిపూర్ణమని యెఱుంగుము దానిని యిదిగో జూడుము నీకు తెలియక పోయినయెడల దానిని లేదని జెప్పుము, పరిపూర్ణము నిట్టిదని జెప్పుటకు సాధ్యము కాదనియైనను లేక యెటుక పరిపూర్ణము నందు జొఱబడెననియైనను జెప్పినయెడల నేనునమ్మను, ఇంక దేనినైన ను నమ్ముదునుగానిదీనినిమాత్రము నమ్మను. ౧౩౮.

కం॥ కనవచ్చు బయలులేదని। యనవచ్చునె యిట్టిదట్టిద
నవచ్చునెఛీ। యనరాదెటుకను నెన్నఁడు। గనుకనె నీబయలు
నెల్లకాల ముంచుండీ ♦ దీనం దెఱుకే కాలములేఁదీ♦వినుము
లేనెఱుకనువివరింపశూన్యమై।యనుమానమేయెఱుకగనువిశ్వ
మిట్టిదేకాలముంచుండీ ♦ దీనందెఱుకేకాలము లేఁదీ॥ ౧౩౯॥

తా. బాగుగా కనబడుచుండు నట్టి పరిపూర్ణము నేలాగు లేదని జెప్పవచ్చును. పరిపూర్ణము గానంబడుచున్నను యిట్టిదని జెప్పుటకు సాధ్యంబుగాక యున్నయది. లేదుపో యెఱుకయే నిజమని చెప్పుదువా ఛీ. అట్లు జెప్పనే కూడదు. కావున నీ పరిపూర్ణము నిత్యము, శాశ్వతము, సర్వకాలములయందును నుండునది. దీనియం దెఱుక యేకాలమునందును నుండదు. బాగుగా విచారించి జూచినయెడల యెఱుక లేనిదిగా నేర్పడును. అనుమానమునే యెఱుకయని దెలియుము. ఈవిధముననే విశ్వమంతయు పరిపూర్ణమందు లేదనియు, నిజముగాదనియు దెలియ వలయును, ౧౩౯.

కం॥ పరిపూర్ణమనిన నెట్టిదో। యెఱుకెఱిఁగిన నెఱుకబైటికేగిన నెఱుకే। యెఱుకశూన్యంబయ్యెను। నెఱుకనుజన్మించి
నట్టియావిశ్వమంత ♦ యెఱుకావలనేమి లేదంత♦ యెఱుకయుం
డఁగానె యెఱుక విశ్వములే। నెఱుకకేయివిచూడ నెంతోవిం
తైతోఁచు నీవిశ్వమంత ♦ యెఱుకావల నేమిలేదంత॥ ౧౪౦॥

తా. ఎఱుక పరిపూర్ణమును దర్శించిన వెంటనే, పాఱిపోవును, అట్టి దర్శించినయెఱుక తానుశూన్యమని తెలిసికొనును. ఎఱుకే పోయినత

రువాత నాయెఱుక వల్లనే జననమొందిన విశ్వమంతయు శూన్యమే నని చెప్పవలయునా, యెఱుకకు, పరిపూర్ణమును దెలిసికొనుటకును పె తానును, విశ్వమును తనకువింతలుగాను నిజమైనవిగాను దోచుచుండును. ౧౪౦.

క॥ గురుమూర్తి చూపకున్నను । బరిపూర్ణంబెట్లుతనకుఁ
బ్రత్యక్షమగున్ । గురుమూర్తి చూపెనేనియుఁ । బరిపూర్ణము
తనకులెస్స ప్రత్యక్షమౌరా ♦ చూచితెయెఱుక పాఱిపోవును
రా ♦ యెఱుక పోయినవెనుక నెదిరా ప్రత్యక్షము । యెట్టిగిట్టి
దట్టదంచెఱుఁగు వారటు మీఁదఁ బ్రత్యక్షమౌరా ♦ చూచితె
యెఱుక పాఱిపోవునురా॥ ౧౪౧॥

తా. ఎఱుకకు సద్గురూప దేశము లేనియెడల పరిపూర్ణమేలాగు బ్రత్యక్షమగును [అనగా కాదు] సద్గురు కటాక్ష మందినయెడల పరిపూర్ణమును దెలిసికొనును. పరిపూర్ణమునుగాంచినక్షణమే యెఱుక పారిపోవును ఎఱుగునట్టి యెఱుకపోయిన వెనుక పరిపూర్ణము నిట్టిదని జెప్పుటకు నెవ్వరును లేరు. ౧౪౧.

క॥ పరమపదమనఁగ బయలన । గురుగుహ్యమనంతమని
నగోప్యంబనిన్ । బరిపూర్ణ మచల మనిను । తిరమనఁగా
బట్టబయలు తెలియు మాయప్పా ♦ తెలిసినయూ తెలివి మాన
ప్పా ♦ యెఱుక నెక్కిఁగినదాని నెఱుక మీఱినదాని । నెఱుక
మఱుపులు లేని పరవస్తువన బయలై తెలియు మాయప్పా ♦
తెలిసిన యూ తెలివి మానప్పా॥ ౧౪౨॥

తా. పరమపదము, బయలు. గురుగుహ్యము, అనంతము. గోప్యము పరిపూర్ణము, అచలము. అను నీపేర్లన్నియు బయలునకు పర్యాయనామములుగా గ్రహింపుము. వీటిని భేదబుద్ధితో నెక్కిన వివేకమును వదలిపెట్టుము. ఎఱుకను నెక్కినదియు. నెఱుకను మించినదియు. నెఱుక మఱపులు లేనిదియునైన యూ యుత్కృష్టవస్తువే పరిపూర్ణము.

క॥ బట్టబయలనుచు దీనికి । మొట్టమొదల్ పేరులేదు ము
దమున నెఱుకే । పుట్టియుఁ జేరెడిదీనికిఁ । బట్టుకలవాఁడు లేక
పాఱిపోవునురా ♦ కనరాదింక దూరు నేరదురా ♦ పుట్టిచచ్చు

చుమళ్లి పుట్టిగిట్టుచునుండు। నిట్టితిప్పలునొంద దెలుకే బయ
లును జూడఁ బొతి పోవునురా। కనరా దిందు దూర నేర
దురా॥ ౧౪౨॥

తా. మొదట పరిపూర్ణము కా పేరు లేదు. అది ఎఱుక పుట్టిన తరువాత నెఱుక పెట్టినపేరు. అట్టు నామకరణంబు చేసినదయ్యు, పరిపూర్ణముకడ నిలువజాలక పరుగిడు చున్నది. ఎఱుకకంటెకి గానరాక, పరిపూర్ణమునందు జొర నేరకయు, జనన మరణావస్థలం దేలుచుండును. పరిపూర్ణమును గనిన యెడల నే యవస్థలు లేక నాశము జెంది పోవును. ౧౪౩.

కం॥ వినుమా నేనని యెఱిగెడి। తనువందున లేక బయ
లుతానిండె నదా। గనుఁగొను మదిగనుఁగొనియా। తనువు
నువిడనా ఘనమింత తడవేలనోయీ ♦ యీపనికింక గడు వేల
నోయీ ♦ అనుమానముం బె మాయనఘులౌ శివరాము। ల
నుదీక్షితులు చేసిన యచలగ్రంథమునందు సరిచూడవోయీ♦
యీపనికింక గడువేలనోయీ॥ ౧౪౪॥

తా. నేను నేనని యహంభావమును వహించు శరీరము లేవి యుపరిపూర్ణము నందు లేవని దెలిసికొనుము. అయినప్పటికిని పరిపూర్ణమునిండియున్నది. పరిపూర్ణములో లేనిశరీరమును త్యజించుము. ఈ కార్యమున కేమియు నాలస్యము సేయతగదు. నీకేమైనను సంశయ ముండినయెడల. నాగురుండైన శివరామదీక్షితకృతమైన యచలగ్రంథమును జదువుము. నీసంశయముల్లెల్ల బాయును. ౧౪౪.

కం॥ దేహాకారము గానిది। యీహం భావంబులేని య
ఖిలజనులుదా। సోహంసోహంబనినను। మోహముఁజెందనిది
బయలు మొదలెఱుఁగ వలెరా ♦ యెఱిఁగిన యెఱుక తుదకరు
గవలెరా ♦ కోహంక స్త్వంబసికూతలు గూసెడి। దేహి దేహ
ములని దెలియనిదీబయలు మొదలెఱుఁగవలెరా♦యెరిగినయె
ఱుకతుదకరుగవలెరా॥ ౧౪౫॥

తా. పరిపూర్ణ మునకు శరీరరూపమువలె లేవియులేవు. అహం భావమును వదలి [తనువుమీఁదియాశనువదలి] పరిపూర్ణమునుదాసోహ

మ్మని జెప్పినను నేనునీకు దాసుడను♦ పరిపూర్ణము సంతోషముకొం
చెమేనియు బొందదు. ౧౪౫.

కం॥ ఏవస్తువుచేతనుదా । నావిర్భవమొందు దేహ మనుత
రువరయర్ । ఆవస్తువె దానికివి । త్తె నెలయును దాన్నె సాక్షి
ద్రష్టనిగనుమీ♦ యెఱుకై తే స్పష్టమువినుమీ ♦ భావించిచూ
డుమీ బట్టబయలును భూమి । యావిత్తు చెట్టున్న దరయవిత నే
ద్రష్టను గనుమీ ♦ యెఱుకై తే స్పష్టమువినుమీ॥ ౧౪౬॥

తా. దేహమును చెట్టునకు వి త్తన మయినది అంగా కారణ
భూతమైనది ద్రష్టయం తెలిసికొనుము. దేహమున కెఱుక కారణము.
ఎటులనై తే భూమి చెట్టు వి త్తనముల నెఱుగదో నట్లె పరిపూర్ణమును
దేహమెఱుకల నెఱుగ జాలదు. ౧౪౬.

కం॥ ఏపరిపూర్ణము మేనికి । లోపలవెలి నిండియుండు లో
పము లేకర్ । ఆపరిపూర్ణ మెజగతికి । లోపల వెలినిండి దా
నిలోనే యున్నదిరా ♦ పయిరెండెవ్వి లేని వెన్నకురా ♦ యీ
పూర్ణ బోధచే పై ప్రపంచ శరీర । రూపము లెడ బాపు మీ
పట్లనె దానిలోనే యున్నదిరా ♦ పయిరెం డెవ్వి లేని వెన్న
కురా॥ ౧౪౭॥

తా. ఏపరిపూర్ణమై తే శరీరమెల్లను బైటనువ్యాపించియున్నదో
ఆ పరిపూర్ణమే ఈజగత్తుయొక్క లోపలను బైటను నిండియున్నదని
తెలిసికొనుము. పై జెప్పబడ్డ శరీర ప్రపంచములు రెండును లేనివని
తెలిసికొనుము. వాటిని గణన సేయకుము. పరిపూర్ణ జ్ఞానము గలిగిన
బిదప శరీర ప్రపంచములు లేకపోవును. ౧౪౭.

కం॥ ఎఱుకనగా నెఱుఁగుటమఱి । మఱునఁగా నెఱుకలెన
నుపటచుట యీరెం । డెఱుగనిదే బయలనని । వెతినెఱుకను
మఱుపుమిన్న డెఱుకచే విడరా ♦ విడిచితె పైమాటుఁగె ద
వ్వఁడురా ♦ యెఱుకే పరిపూర్ణమని యెదిరించి వదిలేవు । పరి
పూర్ణమె తెమూపర బయలందలిదాని నెఱుకచే విడరా ♦ విడి
చితెపై మా టుఁగె దవ్వఁడురా॥ ౧౪౮॥

తా. ఎఱుకయనతన్నును సకలవస్తు ప్రపంచమును దెలియునది

మఱుపన నట్లు దెలియకుండుట. ఈగంతును దెలియునిదే పరిపూర్ణము. ఎఱుక మఱుపులను నెఱుకచేత నే వదలి పెట్టుము. అట్లువదలిన పిదప నెఱుగువారెవ్వరును లేరు ఎఱుకనే పరిపూర్ణమని జెప్పఁదువేవి యెఱుకను పరిపూర్ణమునందు జూపుము. ౧౪౭.

కం॥ లేదన్నను గను పడుగద నేదెలిసెద నన్న బయట నేని
లదుగదా। నేదీని వెనుక గదనా। కేదోమూలం బిదేగ నిఁక లే
దెవ్వోట॥ గనుకనుళ్ళక్కే ననుమాట॥ సకలవస్తు విషయసా
క్షిత్వ ములకుదా। నొక రూపమై యుంట నూహింపుమను
భ్రాంతి యిఁక లేదెవ్వోట॥ గనుక నుళ్ళక్కే ననుమాట॥౧౪౮॥

తా. పరిపూర్ణము ప్రత్యక్షముగా గనబడుచున్నదిగాన దానిం లేదనిజెప్పుటకు వీలులేదు. నేను దెలిసికొనెదనని యున్నయెడల, నేను అనునది పరిపూర్ణమునందు లేదు. నేనను నహంభావము పరిపూర్ణమునకు వెనుక వచ్చినదాను. నాకుకారణంబైనది యిదియేగాని మఱే దియుగాదు కావున నేను అనుమాట యబద్ధపుమాటగా నెఱుంగుము. ఎఱుకను లేదనిజెప్పినను గనబడుచున్నది. నేను నెఱుకనుదెలిసికొనెదని జెప్పినయెడల, అది పరిపూర్ణమునందు లేదు. నేను అను నహంభావము యెఱుకను పిదప గలిగినదేగదా. నేను అనుదానికి మూలమైనది యీ యెఱుకయేగాని వేఱుగాదు. కావున నట్లు నేను దెలిసికొనెదనని జెప్పుమాట నిజముగాదని దెలిసికొనుము. ఎల్లవస్తువిషయ సాక్షిత్వములకును నొక రీతిరుస నుండు పరిపూర్ణమును జూడుము. ౧౪౮.

కం॥ సత్యమగు బట్టబయలున। సత్యంబగు నెఱుకనెఱిగి
సద్గురు కృపచే। సత్యముగాదని నెఱుకను। సత్యముగానమ్మి
యుంటె చాలుచాలన్న॥ వానితోటిసాటెవ్వరన్న॥ నిత్యాని
త్యములయొక్క నిర్ణయమెఱిఁగి। నిత్యుండై యుండెడు నిజబో
ధగలిగితే చాలుచాలన్న॥ వానితోటిసాటెవ్వరన్న॥ ౧౪౯॥

తా. శిష్యా, పరిపూర్ణమును నిజమైనదిగాను, యెఱుకనునబద్ధమైనదిగాను సద్గురు కటాక్షముచే దెలిసికొనుము. ఎఱుకనిజము కాదని దెలిసికొనినయెడల చాలును అట్లు తెలిసికొనిన వానికిసరియైనవారు యెవ్వరును లేరని దెలిసికొనుము, ఎయ్యదినిత్యమో యేది యని

త్వమాయని తెలిసికొనిన వానికి సమానుడెవ్వడును లేడని తెలిసి
కొనుము. ౧౫౦.

కం॥ పరిపూర్ణములోఁదోఁచిన । మెఱుకేకలలేనిమెఱుకనె
ఱిఁగిన మృషమా । మఱుఁగెఱుక నెఱుకఁదెల్పిన। నెఱుఁగుట
మేల్కనుటయిమ్మె మదియేమఱుకుమీ ♦ సద్గురునాజ్ఞ కెదిరిమీ
ఱకుమీ ♦ మెఱుకనారీతిగ నెఱిగిపోయిన వెనుక । పరిపూర్ణ
మొకటుండు పలుకరాదట్లుండు నదియే మఱుకుమీ ♦ సద్గురునా
జ్ఞ కెదిరి మీఱకుమీ॥ ౧౫౧॥

తా. శిష్యా, పరిపూర్ణమునందు దోఁచునట్టి మెఱుక నుకలుగా నెఱు
గుము. లేనిమెఱుకను తెలిసికొనఁ బోవ్రుదియే మాయయై పోవును, అ
నగా తన్ను నెఱుగఁ బోయిన మెఱుక తానే మాయయై పోవును. ఎఱు
కను తెలిసికొనినతరువాత చేసిననెఱుగుటను పిలువఁబడదు. గురువు సద్గురు
దానికి నెదురు జెప్పకుము. ఎఱుక యాప్రకారము తన్ను తాను నెఱిగి
మాయయైపోయిన పిదప పరిపూర్ణమొక్కటే మిగిలియుండును. దాని
నిట్టిదని జెప్పుటకు వీలుకాకయుండును. అనగా అవాఙ్మనసగోచర
ముగానుండును. ౧౫౧.

కం॥ నేటగు కాటుక పక్షుల। నాటులు మెనసు మనస్సుల గుర్తెన్న
దయా । మేలైనగుర్తున మనసు। నాటుక నొకతేజమున్న నెటు
గానవన్నా ♦ బట్టబయలు వలనందునన్నా ♦ నటుతరకరోక నోట్రవము
నీలపీతాది। పటలములోనుంచి పరమాత్మ నెలుగొందునటుగాన
వన్నా ♦ బట్టబయలు వలనందునన్నా॥ ౧౫౨॥

తా. కంటికినుమనొకనల్లగుర్తుండును. ఆనల్లగుర్తునందును
మనొక తేజముండును. దానికేఆపోజ్యోతియనిపేరు. అది ఎఱుపు మొద
లగు వర్ణములనంతయు మీఱినదయి [అనగా నిట్టివర్ణము గలదనగా
దని జెప్పుటకు నలవిగాక] ప్రకాశించుచుండును. దానిని బాగుగా దె
లిసికొనుము. ౧౫౨.

కం॥ వినుమెఱుకేయదిగనునొను। వినుతింపఁగ బయలులున్న
విను తెరువనిన। గనుఁగొని బ్రాంతులగి న... ...
ములన్నితగఁబొంతియని ♦ గుండలిభూతావతిమాత్రగలెన ♦ వినుమా

ట్లయెఱుకన్న విపరీతుఁడత్త్వాలు । మనసంను గట్టిగ మఱువకుమీ
మాట తగనొంతియునినఁ ♦ గుండలిభూతతతిజాగ్రతనిన ॥ ౧౫౩ ॥

తా. అట్టిపరిపూర్ణమును నెఱుకే కనుగొనుచున్నది. ఆకాశమునకు పరిపూర్ణమునకు భేదమున్నది, అవి రెండును నొకటిగాదు. మనశరీరము కర్మేంద్రియ జ్ఞానేంద్రియముల యొక్క సమూహమేయనియు, జాగ్రత్తనూర్ధ్వకుండలి యొక్క పైకిలేచుటయేయనియు జెప్పుదురు. అట్లే యెఱుక తత్త్వములనియెఱుంగుము. దీనినిమరచిపోకుము. ౧౫౩.

కం॥ సారనరఁటిదుంపయునినను । దరువులు ధనమనినరవలు
ధారుణియునిన్ । గిరియున్న రాళ్ళు గుట్టలు । ధరణిక్ముళ్ళనిసద
త్త్వ తతియెఱుకంచనిన ♦ నెఱుకసుస్థితి తెస్సఁగనిన ♦ నెఱుక చే
సిన విశ్వమెఱుకవంటి దెబయలు । నెఱుకగు త్రైతిఁగి తానెఱిఁగి తే
సరితత్త్వతతియెఱుకంచనిన ♦ నెఱుకసుస్థితి తెస్సఁగనిన ॥ ౧౫౪ ॥

తా. సారతీగయున్నను, నరటిచెట్టన్నను వృక్షములే యగుచున్నది రవలు మొదలగు విలువగల వస్తువులు ధనమునకు సమానములుగాను న్నవి. కొండయనినను, గుట్టయనినను రాలవిశేషమే. అట్లే తత్త్వములసమూహము యెఱుక యగుచున్నది. ఎఱుకను బాగుగా దెలిసికొని, ఆయెఱుకచే గలిగిన నీవిశ్వమంతయు నెఱుకగా నెఱుగుము. అట్టియెఱుక చేతనే బరిపూర్ణమును నెఱుగుము. అదియే సరియైనపద్ధతి. ౧౫౪.

కం॥ పెనుమాయనుజూడుము ఇదె । జనకుని జఠరంబువలన
జననీగర్భం । బునఁజొచ్చిమాఱురూపున । జనియించుచునవయవ
ములు జనితమైభువిని ♦ వినఁగనఁదిన మూర్ఖనవచ్చునని ♦ దిన
దినమభివృద్ధొదీని చేబయలును । గనియూమాయల మఱలగద
మాయించుముపోసీ జనితమైభువిని వినఁగనదిన మూర్ఖన
వచ్చునసీ॥ ౧౫౫॥

తా. తండ్రియొక్క కడుపుచిచ్చునందు రేతస్సురూపముననుండిజ నని గర్భమునంబ్రవేశించి, అవయవాది విశేషములను బొంది శిశురూ పమున భూమియందుపుట్టును. అట్లుపుట్టినదైక్రమేణవినుటకును, చూ చుటకును నేర్చుకొనును, తరువాతనందరు దానిని ముద్దిడుదురు, ఇ ట్లుదినదినమునకు నాశిశువు పెరిగి బాల్య కౌమార యౌవన వార్ధక్య

ములను జెందును, ఈ వింతను జూచితివా. ఇదియె పెద్దమాయ అట్టి శరీరము చేత, గురుసాహాయ్యంబును పరిపూర్ణంబును దెలిసికొని మాయా రూపంబైన శరీరమును వదలిపెట్టుము. ౧౫౫.

కం॥ పెట్టెయులోపలిగారడి। చెట్టుపయిన్ గానవచ్చి చెట్టని చూడన్ । గట్టుపయిం దోచునిదికను। కట్టుసుమీదీనివలెనె గనుపించు నెలుక ♦ అంతలో నెచటం గనుపించదెలుక ♦ దిట్టమాబోధ చేపట్టి యెలుకను తిరిగి। పుట్టకుండగ దానిపట్టిముం దుము లేని దేగనుపించు నెలుక ♦ అంతలో నెచటం గనుపించదెలుకా॥ ౧౫౬॥

తా. గారడివాడు, నొకనొక వస్తువును నొక పెట్టెలోనుంచును. మరల నా వస్తువును జూడబోయిన నా పెట్టెయందు గనబడక నొకవృక్షముపై నుండును. మరల కొంతసేపటికి నొక గట్టుపై నుండును. తరువాత కనబడకనే యుండును. ఇది యంతయు కనుకట్టువిద్య. ఇదేవిధమున నెలుకగూడ నొకవేళ కనుపించి మరియొకప్పుడు కనుబడక యుండును. ఈ పరిపూర్ణబోధను నెఱింగి ఆయెలుక చేతనే పరిపూర్ణమును దెలిసికొని యెలుకను వదలిపెట్టుము. ఎలుక నిజముగా లేక యొకనొక చోట కనబడియు నొక చోట కనబడకయునుండును కావున దానిసమూలముగా ద్రుంచి ముంచివేయుము. ౧౫౬.

కం॥ నేననని బ్రహ్మలోపల। లేనిదిసంభవమునొందిలీలం దనకు దా। మేనుజగములై వలసెను। నేనది వ్యాగజలమురీతినిజముగాదనుచు ♦ లోకులనెడుగజిబిజివినుచు ♦ మానసమున వారిమాటకామోదించి । దానికిబోధను దగునంచు వినం జేసితినిజముగాదనుచు ♦ లోకులనేడుగజిబిజివినుచు॥ ౧౫౭॥

తా. నేను నేను అని జెప్పునటువంటి [అనగా అహంకారము లేనటువంటి పరిపూర్ణమునందు లేని యెలుక పుట్టి తాను శరీర ప్రపంచరూపములుగా పరిణమించెను. నేననెడు నహంకారము, యెండమావులవలె నిజముగాదని తెలియుము. లోకులు ఇష్టము వచ్చినట్టుల మాటలాడుచుందురు, నీవు వారిమాటలను వినకుము. నిన్ను వారిమాటలనువినకుండ జేయుటకును, నిజమైన మార్గమును నీకు దెల్పుటకును, నీ పరిపూర్ణబోధను జేయుచున్నాను.

కం॥ కలనెడఁ బాసినమనుజులు। కలలోపలిపనులు సేయఁగల
వారలెయ్యా। కలవారుగారువారలు। వలెనెఱుకను గురుని చేతవద
లెఱుకలోనఁ ♦ గలదనిసేయ వల దెఱుకలోన ♦ కలవారంచనినో
టఁబలుకుటయరయక। పలికినవారికిఁబోలఁగదు పాపమువదలె
ఱుకలోన♦ కలదనిసేయనల దెఱుకలోన॥ ౧౫౮॥

తా. కలయందు జేయు కార్యములను మనుష్యులు మెలకువ యందు జేయనేర్తురా, జేయనేరరు పరిపూర్ణము నెఱిగినవారలు కలలోని వారలుగారు, వారు కలదైన యెఱుకను వదలినవారు. సద్గురుకృపచే యెఱుకను వదలిపెట్టిన పరిపూర్ణజ్ఞానులను కలలోని వారలనుట యుక్తము గాదు. అట్లు వారిని దూషించిన యెడల పాపమునకు పాత్రులగుదురు. ౧౫౮.

కం॥ గుడమే మధురము మధురమె। గుడమగుడమధురములను
గానఁగానితోలుతకే। బొడమినదేతనసరిగా। బొడమినదోకటె
గనుపెండుపోనట్టుగదరా ♦ తను వెఱుకలిట్లనట్టుగదరా ♦ పొడ
గాంచిబయులుపిష్టమే నెఱుకలజోలి। విడరాలేనివేరెండుపెడ
చెప్పలిడకవినఁ పోనట్టుగదరా♦తను వెఱుకలిట్లనట్టుగదరా॥ ౧౫౯॥

తా. ఖండశక్కెరయే బెల్లము. బెల్లమే పంచదార. ఈరెం టికి భేదము లేదు. ఒకతీపనునది రెండు విధములుగా (పంచదార బెల్లము) పరిణమించెను. అతీపుపోయిన యెడల పంచదారయు బెల్లమును రెండునశించును. అదేవిధముగా యెఱుక శరీరాత్మ లను రెండు విధములుగా పరిణమించియున్నది. పరిపూర్ణమును దర్శించి యెఱుక పోయిన వెంటనే శరీరాత్మలు రెండునుగూడ నశించును. కావున గురువాక్యమును జాగ్రత్తతో వినుము. ౧౫౯.

కం॥ ఇదియున్నద ఇదయున్నది। ఇదియున్నదియనుచు బయ
లునెఱిఁగియెఱుకచే। నిది లేనిదదియు లేనిది। ఇది లేనిదియనుచు
నెఱుకనెఱిఁగితేసరిరా ♦ ఆపై నుండేదెట్టందువినరా♦ఉదయాస్త
మానము లుడుగక యుడిసెనె। మ్మదిలోన నమ్మనామాట
నిశ్చయముగ్లెఱిఁగితేసరిరా♦ఆపై నుండేదెట్టందువినరా॥ ౧౬౦।

తా. ఇదిపరిపూర్ణము నిశ్చయముగానున్నది ఇదినిశ్చయముగా

నున్నది యనిపరిపూర్ణమును, తన్ను (ఎఱుకను,) సబద్ధమనియు నెఱుక యెఱుగుటయే మోక్షము. తరువాత దెలియబడు. పరిపూర్ణమును నేనెట్టిదని చెప్పుదును, నాజెప్పినమాటను రాత్రింబగళ్లు దృఢమైనమనస్సుతో నమ్మియుండుము. ఇది యేసరియైనమార్గమని యెఱుగుము. ౧౬౦.

కం॥ ఎఱుఁగ ననుటయును నెఱుకే। యెఱుంగుదునని తన్నుఁ బరు
ల నెఱుఁగుట యెఱుకే। యెఱుక నెఱుంగుమనని తా। నెఱుఁగుచు
నుండుమనది యెఱుకె నిరుపమబుద్ధి ♦ నీ వెఱుఁగుట నిగమప్రసిద్ధి ♦ గురు
మంత్రమని యెడు గొడ్డలితోడ నీ। యెఱుకకుండు వేరు నెఱిఁగి
త్రవ్వి తేచాలు నిరుపమబుద్ధి ♦ నీ వెఱుఁగుట నిగమప్రసిద్ధి॥ ౧౬౧॥

తా. నేను దీని నెఱుగను అని చెప్పునది యెఱుక. నేనన్నిటిని నెఱుగుదునని జెప్పి తన్నును నితరులను దెలియునట్టిదియు నెఱుకే. ఓసాటిలేని బుద్ధిగలవాడా; ఎఱుకను నేను దెలియుదునని జెప్పునదియు నెఱుకే. ఈయెఱుకనే వేదములుగూడ ప్రసిద్ధముగా జెప్పుచున్నవి, గురూపదేశమను గొడ్డలితో నెఱుకయను వృక్షమును సమూలముగా తెగగొట్టుటయే సరియైన మార్గమని దెలిసికొనుము. ౧౬౧.

కం॥ ఎఱుకే చదువులఁ జేయును। ఎఱుకే వినుజదువు నెఱుక ఎ
ఱుకే తిరమం। చెఱిగించును శంకించును। ఎఱుకే కొనకేమి లేక
నేగునోయన్న ♦ బయలే చదువు నెఱుఁగదోయన్న ♦ ఎఱుకే
యెన్నటికైనఁ బరిపూర్ణమున్నదం। చెఱఁగితే లేనని యెఱిఁగితే
నిలువక నేగునోయన్న ♦ బయలే చదువు నెఱుఁగదోయన్న॥ ౧౬౨॥

తా. వేదశాస్త్ర పురాణేతిహాసములకును విద్యల కెల్లను నెఱుకే కారణము. ఎఱుకే చదువును. ఎఱుకే వినును. ఎఱుకే శరీరప్రపంచాదులు నిత్యమని దెలియజేయును ఎఱుకే సందేహములు జెందును. కడపట మెఱుక యేమియు లేక నశించిపోవును. పరిపూర్ణమునకేలాటి చదువులును దెలియవు. అదివినజాలదు. దానికి యేలాటి సందేహములును లేవు. అట్టి పరిపూర్ణమును దర్శించి తాను లేనని యెఱిగిన తోడనే యెఱుక నశించును. దీనిని బాగుగా దెలిసికొనుము. ౧౬౨.

కం॥ చూపులలోఁ గలవస్తువు। చూపులఁ గనువస్తువులు చూ
పులు చూడక। తేపకు నెఱుకని తెలియుము। చూపులు లేనట్టి

బయలు చూచెదం కేమి ♦ యెఱుకే లేదుతో చేదం కేమి ♦ దీపము
వలె గనుపాపలలోఁ గలవస్తు । వేపరమాత్మనిజాపునీ నెఱుకని
చూచేదం కేమి ♦ యెఱుకే లేమతో చేదం కేమి॥ ౧౬౩॥

తా. చూపులలోనుండునదియు (అనగా గురుతుచే నెఱుగదగినదియు చూపులుగలదియు) అనగా నెఱుగునదియునైనదియే యెఱుకయని దెలియుము. ఎఱుకనామరూపములతోఁ గూడినదియు, సర్వమును నెఱుగునదియు ననుట. చూపులు లేని అనగా నెఱుగజాలని పరిపూర్ణమెట్లుయెఱుగగలదు పరిపూర్ణమునందు యెఱుక లేదు కావునదియెట్లుతోచును. కంటిపాపలయందు దీపమువలెనుండు నాపోజ్యోతియే పరమాత్మ యనియెఱుగుము. ౧౬౩.

క॥ శతపత్రాప్తునిఁ బొడగని । యతిరయమున తిమిరమణఁగి
యగుపడదెట్లు । ట్లతులితగురుకృపగలిగిన । మతిమంతులజూచి
యెఱుక ।మఱినిల్వఁబోదు ♦ సంశయము నీమది నిలుపరాదు
శ్రుతులందుస్మృతులందునితిహాసములయందు । సతతము శ్రమ
పడి వెదకిన నీయెఱుక మఱి నిల్వఁబోదు ♦ సంశయము నీమది
నిలుపరాదు॥ ౧౬౪॥

తా. సహస్రాంశు కిరణములనుబొడగన్నతోడనే యంధకారమొంత త్వరలో మాయమైపోవునో అంతత్వరలో సద్గురుకటాక్షముచే పరిపూర్ణమును గన్నవానినెఱుట యెఱుక నిలువక పాఱిపోవును. నీమనస్సునందన్ని సంశయములను విడువుము వేదములలోను, మనుస్మృతి మొదలగుస్మృతులలోను, భారతము మొదలగు నితిహాసములయందును నీవు శ్రమపడి వెదకిన యెఱుక యెందును నిలువక పాఱిపోవును. ౧౬౪.

క॥ ఎఱుకే కోశములైదును। నెఱుకే భూతముల నెఱుఁగు నెఱుఁ
గును సర్వం। బెఱుకే యెఱుక నెఱుంగును। నెఱుకను గుర్తెఱుఁగ
వే రేయెఱుక యున్నదా ♦ ఉన్నదంటే నరకమే కాదా ♦ నిరతము
గురుసేవపరతంత్రుఁడగుచు సత్కరుణకుపాత్రుడై యెఱుకమా
నినవారి కెఱుక యున్నదా ♦ ఉన్నదంటే నరకమే కాదా॥ ౧౬౫॥

తా. ఎఱుకే పంచకోశములని యెఱుంగుము ఎఱుకయే పంచభూతములను నెఱుగునని దెలియుము ఎఱుక సర్వమును నెఱుగును సర్వ

మును నెఱుంగునట్టి యెఱుకను యెఱుకతప్ప వేరెద్దియు నెఱుగజాలదని దెలిసికొనుము ఎఱుకను దెలియునది వేఱేయున్నదని జెప్పినయెడల పాపము సంభవించును, సద్గురుసేవా పరతంత్రుడై, గురుకటాక్షమునకు పాత్రుడైనవానికి యెఱుక లేనేలేదు. అటుల యున్నదని జెప్పినవాడు నరకమునకు పాత్రుడగును.

వి. అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయములన కోశములైదువిధములు. ౧౬౫.

కం॥ గురుమంత్రముచేనిలువని । యెఱుకనుబరిపూర్ణమును
నెఱింగిసిరతము౯ ।ఎఱుకయియుండినవారల। తెరువిఁకనీకేలపట్టి
దీజోలిమాను ♦ మెఱుకలేనియుజోలిపూను ♦ గురునిచేఁబరిపూ
ర్ణమునసియూతెలిసిన। యెఱుకనెన్నటికి నీనెఱుఁగకు మిదిపట్టిదీ
జోలిమాను । మెఱుకలేనియూజోలిపూను॥ ౧౬౬॥

తా. సద్గురూపదేశముచేత, లేనియెఱుకను, నిత్యమైనపరిపూర్ణమును, దెలిసికొనినవాడయ్యు సదాయెఱుకను నమ్మియుండు సజ్ఞానులమాట నీకెందుకు. అదితప్పుత్రోవ. ఆత్రోవబట్టకుము. ఎఱుక లేని, యీనిర్మలమైన పరిపూర్ణముయొక్క మార్గమునం జనుము గురుదయచేత పరిపూర్ణమునెఱింగి లేనియెఱుకను వదలిపెట్టుము. ఎఱుకతో సంబధించిన వారియొక్క సాంగత్యము సేయవలదు. ౧౬౬.

కం॥ లేనికలదోచినప్పుడు । లేనివిచిత్రంబులన్నిలేకయెతో
చుఁ౯ । లేనికలమేలుకొన్నను। లేనివిచిత్రములు తాను లేకపోవు
నురా ♦ అనుమానము లేదంచువినరా ♦ లేనెఱుకయీరీతిగానెబయ
లునుజూడఁ। దానుదిక్త్రయముపూనెంచునిలిచుండలేకపోవును
రా ♦ అనుమానము లేదించువినరా॥ ౧౬౭॥

తా. స్వప్నమునందు, లేనివస్తువులన్నియు నుండునటుతోచును. అట్టిస్వప్నమునుండి మేల్కొనిన వెనుక కనబడినవంతయు నిజముగానివిగా గనబడును. అట్లే యెఱుకయందుకనబడునవియెల్ల నిజముగావని దెలియుము. పరిపూర్ణమును గాంచినవెంటనే యెఱుకయు సూక్ష్మస్థూలకారణదేహములతో, స్వప్నము మెలకువయెదుట పాఱిపోవునట్లు, పాఱిపోవును ఇందులకు సందేహమేమియు లేదు. ౧౬౭.

కం॥ మరణసుషుప్తులఁ జెందిన । పురుషుఁడు మేల్కొనినవాఁడు
భువి తదితరుఁడౌ । పురుషుఁడు కలగనువాఁడని । యెఱుఁగుండుము
మొదటియతఁడె యెఱుఁగఁడీ రెంటిన్ ♦ రెండవపురుషుఁడెఱుఁగునీ
రెంటిన్ ♦ ఇరువురొక్కటె సుమ్మీ తిరిగి పుట్టుమరల । గురునిచే
మేల్కొనినఁ దిరిగి పుట్టడే పుట్టఁడెఱుఁగ । డీరెంటిన్ ♦ రెండవపురు
షుఁడెఱుఁగునీ రెంటిన్॥ ౧౬౮॥

తా. మరణమును, నిద్రను జెందిన వాఁడును, మేలుకొని యుండువాఁడును, అని రెండు విధములు. ఈ రెండును గానివాఁడు స్వప్నము నందుండువాఁడని యెఱుంగుము. దీనిలో మొదటివాఁడు (అనగా చావు నిద్రలను జెందినవాఁడు) కల మెలకువలను నెఱుగఁడు. రెండవవాఁడు అనగా మేలుకొని యుండువాఁడు, రెంటిని నెఱుగును. అయితే మరణ సుషుప్తులను జెందినవానికి మేలుకొని యుండువానికిని చావుపుట్టుకలు తప్పవు. సద్గురుకటాక్షముచే పరిపూర్ణమును దర్శించి వాఁడు దేనిని నెఱుగఁడు అతనికి చావుపుట్టుకలు లేవు. ౧౬౮.

కం॥ ఎఱుకే యెఱుకకుఁ గొడుకులు । ఎఱుకే తలిదండ్రు లెఱుక
కెఱుకే యితరుల్ । ఎఱుకే యెఱుకకు మూలము । ఎఱుకకు మూ
లంబు బయలం డెట్లందునోయి ♦ ఎఱుక లేక యేమి లేదోయి ♦
లేనియు తానెఱుక పరిపూర్ణమును జూచి । ఎఱుకే తా లేననియెఱుఁగి
పోయినపై మాటెట్లాడునోయి ♦ ఎఱుక లేక యేమి లేదోయి॥ ౧౬౯॥

తా. ఎఱుకకు నెఱుకే బిడ్డ. తనకు దానే తల్లియు దండ్రియు. తనకు నితరమైన వారలును తానే. అనగా నెఱుకకంటె వేరైన దేదియు లేదు. దానికదియే మూలము. అదియట్లుండ నెఱుకకు పరిపూర్ణము మూలమని యేలాగు చెప్పనగును యెఱుక పరిపూర్ణమును దర్శించిన వెంటనే మాయమై పోవును. ఉనికియైన లేని యెఱుకకు పరిపూర్ణము మూలమని యేలాగు జెప్పదును. ఎఱుక లేకపోయిన యెడల నేమియునుండదు. అనగా విశ్వమే యుండదని భావము. ౧౬౯.

కం. గుఱుతుగఁ గలలో వలసి । నరులూరక వచ్చిపోదిరి యను
గసుతులన్ । వగకన్నియలను గాంచియు । గురునరుచే మేలుకొనిన
గుఱుతుండదన్న ♦ ఆపై మాట నెఱింగే దేదన్న ♦ ఎఱుకో

క్కటుండిననేర్పాటులుండును । నెఱుకొక్కటేగితే యేర్పాటు
చేసెడిగుఱుతుండదన్న ♦ ఆపై మాట నెఱిఁగే దేదన్న ॥ ౧౭౦॥

తా. శిష్యా, సంసారమనునీ కలయందు మనుజులు స్త్రీపురుషులను గుఱుతుగలిగి నొకరితో నొకరుసంభోగించి, కొమాళ్ళను, కూతుళ్ళనుగాంచి వారితో సుఖమున నుందురు, సద్గురుని కటాక్షము జెందిన పిదప స్త్రీపురుషుల భేదముయొక్క గురుతేమియు నుండదు. ఆగుఱుతును నెఱిగి భేదమును దెలియునదే యెఱుక. ఎఱుకయుండినప్పుడేనీభేదము లన్నియుదోచును. ఎఱుక లేక పోయినయెడల నీభేదములను జూపు గుఱుతు లేవియు నుండవు. ౧౭౦.

కం॥ నెనునను నీవును గాంతువు । నినునను గలలోన గాంతు నేనొకవేళన్ । నినునను నీవును నేనును । గనుగనుఁగొనఁగ లమెమ్మేలు కొనినమీఁదటను ♦ గురుబోధిల్లు వినిన మీఁదటను ♦ మును పుగలిగిన యెఱుక మొదటికే నిలువదు । నినునన్ను నేనిన్ను నినునీ వెఱుఁగుట కనిన మీఁదటను ♦ గురుబోధల్లు వినినమీఁదటను॥ ౧౭౧॥

తా. కలయందు నీవునన్ను జూతువు, నేనును నిన్ను జూడవచ్చును. మేల్కొనిన పిదప నీకునేనును నాకునీవును కనబడుట యెట్లు కలలో గాంచినది మెలకువయందు గనలేము. అట్లే గురూపదేశమైన తరువాత నెఱుక పాటిపోవును. నిన్ను నేనును, నన్ను నీవును జూడలేము. నీవు నేను అను భేదముండదు. నామ రూపములతో నూడిన నీ ప్రపంచమును జూచుటంతయు గలయనియు, పరిపూర్ణమును నెఱుగుటయే జాగ్రత్తయనియు నెఱుంగుము. ౧౭౧.

కం॥ నినునీవునన్ను నేనును । ననునీవును నేననిన్ను నను నెఱిఁగినదే । తనునెఱుఁగని దానినిఁగని । తనకలిమిన్మ్రుచ్చుఁ దెలిసితా నేగినను ♦ అది మెలఁగ వలదా యెవ్వఁడెఱుఁగును ♦ ననునీవు నేనిన్ను వినిపింతు మెందొరు। లనుటకేదరి కేవు ను మునుపున్న యెఱుకేది తా నేగినను ♦ అది మెలఁగ వలదా యెవ్వఁడెఱుఁగును॥ ౧౭౨॥

తా. నేను నన్నునునిన్నును, నీవు, నిన్నునునన్నును నెఱుగుటయే

నెఱుక. తన్ను తా నెఱుగునదియే నెఱుక. అట్టియెఱుక, తన్ను దా నెఱుగ ని పరిపూర్ణమును గాంచిన వెంటనే తనసంపదయంతయును కల్లయని నెఱి గి పాఱిపోవును. అట్లు ఎఱుక పాఱిపోయిన పిదప నెఱుగువార లెవ్వరో నాలోచింపుము. ఎవ్వరును లేరు. అప్పుడు, నేనును, నీవును పరస్పరమెఱు గుట యసాధ్యము. మనకు ముందటనుండిన యెఱుక విడిచిపోవును. ౧౭౨.

కం॥ తిమిరారియందు లేనిదె। తిమిరము తనుదానె వచ్చి తే
జోనిధియై। తిమిరారియు సికిగ్రై కొని। తిమిరము దానిలువ నట్లు
తెలిసికోరాదా ♦ బయ లెఱుకలం దెలిసి యూరకుండ♦ భ్రమ
రూపమైనట్టి బ్రహ్మాండ మెఱుకల। భ్రమ మాపి వేసిన భ్రాం
తి పుట్టమనుజుల తెలిసికోరాదా ♦ బయ లెఱుకలం దెలిసి యూ
రకుండ॥ ౧౭౩॥

తా. శిష్యా, సూర్యునియందు లేనిచీకటి తనకుదానే కలిగి వ్యాపించి సూర్యోదయము కాగానే తాను వెంటనే నిలువలేక మాయమై పోవును, అట్లే పరిపూర్ణము నందును నెఱుక లేదు. లేకయే నల్లెడల వ్యాపించి యుండును. అట్టి మాయా స్వరూపమైన యెఱుక పరి పూర్ణమును దర్శించిన వెంటనే నిలువలేక మాయమైపోవును. గురువు తనకటాక్షముచే బ్రహ్మాండ మెఱుకలయొక్క భ్రమనుండి విడిపింపజేసిన పిదప భ్రాంతులేవియు నుండవు. ౧౩౭.

కం॥ లేము లేమనుచు నెందఱు। వాదించిన లేకపోదు పరిపూ
ర్ణము తాం। బోదుపోదనుచు నిలిపిన। బోధనియనుకోకు మె
ఱుక పోనే పోతుంది ♦ గట్టిగ లేచి పోనే పోతుంది ♦ వాదభేద
ములేనివారిచే నెఱుకనా। పాను కదలించుచు పద్ధతినెఱింగినం బో
నే పోతుంది♦ గట్టిగ లేచిపోనే పోతుంది॥ ౧౭౪॥

తా. శిష్యా. పరిపూర్ణమును ఎందఱైనను లేదు లేదు అని చెప్పి నను అది లేకపోదు. అదియుండియే తీరును. ఎఱుకను నిత్యము సత్యము అని ఎన్నిమార్లు చెప్పినను అది కపటపట నశించియే పోవుచున్నది. ఎఱుక నశించియే పోయితీరును. పరిపూర్ణజ్ఞానులైన మహాత్ములచే ఎఱుకను సమూలముగా నశింపజేసెడు సచలబోధయొక్క యుపదేశము చెందిన

యెడల యెఱుక నశించినయే పోవును. నిశ్చయముగా పోవును. దీనిని బాగుగా నమ్ముము. ౧౭౪.

కం॥ మేనెఱుకల రెంటనునొక । దానిని నెడఁబాసి చేయఁ ద
రమా పనులకు । మేనికి నెఱుక కుఁ గాపున । మేనన నెఱుకే యెఱుకయునిన
మేనని యెఱుఁగు ♦ రెంటిని నీవు నేనని యెఱుఁగు ♦ యెఱిఁగి నీటి
తో బయలు నెఱిఁగి మేనెఱుకల । తిరిగి చూడకు చూడ గురుని పా
దములాన మేనని యెఱుఁగు ♦ రెంటిని నీవు నేనని యెఱుఁగు ॥౧౭౫॥

తా. శరీరమును యెఱుకయు ఒకదానిని ఒకటి వదలి ఏ పనియైనను చేయఁజాలవు. శరీరమున్నను యెఱుకయే, యెఱుకయున్నను శరీరమే. ఈ రెంటిని ఒక్కటేయని తెలుసుకొనుము. పిదప సహాయ్యంబును పరిపూర్ణమును నెఱింగి శరీరమును యెఱుకను మరల చూడకము నీయొక్క సద్గురుని పాదములానగా వాటిని మరల చూడకుము. ౧౭౫.

కం॥ మఱపు సుషుప్తియు మూర్ఛయు । మరణంబు సమాధియు
నుచు మానవు లెఱుకకు । పొఁదఁగిన నరుని శరీరము । నెఱిఁగెడ
రా నరుఁడు మేను నెఱుఁగఁడో యన్న ♦ తన నైన్నఁ తానెఱుఁ
గఁడో యన్న ♦ యెఱుఁగకుండిన వాఁడు తిరిగి పుట్టుచునుండు । తి
రిగి పుట్టఁడు వాఁడే గురుబోధ గల్గిన నెఱుఁగఁడో యన్న । తనైన్నఁ
దా నెఱుఁగఁడో యన్న ॥ ౧౭౬॥

తా. శిష్యా. మఱపు నిద్ర మూర్ఛ మరణమును సీ నాల్గింటిని లోకులు సమాధియందురు. ఎఱుకచే విడువబడిన శరీరమును ఎవరును ఎఱుగలేరు. సమాధి యందుండు మనుజుడు శరీరమును ఎఱుగజాలడు, తన్ను తాను ఎఱుగజాలడు. అట్లు ఎఱుగని వానికి చావు పుట్టుకలు తప్పవు, సద్గురూపదేశముచేత పరిపూర్ణమును గన్నవారలకు జనన మరణావస్థలు గెలుగవని ఎఱుంగుము. ౧౭౬.

కం॥ పరిపూర్ణ మెఱుక లేదయని । యెఱుఁగని బయలందు తే
నియెఱుక తనకుఁదా । నరుదెంచుట గురుశిష్యుల । తెఱఁగున మా
ట్లాడి రెంటి తెలిసి తాఁ జనును ♦ ఆపై మాట పలికేదేదికను ♦
అరమర లేక నేనెఱిఁగించినట్టియా । గురుబోధ పాత్రుల నెఱుగి
క తెలుపరా తెలిసి తాఁ జనును ♦ ఆపై మాట పలికేదేదికను ॥౧౭౭॥

తా. ఇదిపరిపూర్ణము, యిదిఎఱుక అని గురుతుపట్టజాలని పరిపూర్ణమునందు, లేని ఎఱుక తానుగానే జన్మించి గురుశిష్యులవలె వాదులాడి పరిపూర్ణ మెఱుకలరెంటిని తెలుసుకొని తానుఎందునునిలువజాలక పారిపోవును. ఎఱుక అట్లుపోయిన వెనుక నెఱుగువారు ఎవ్వరు లేరు నేను నీసందేహములెల్లను బాయున ట్లుపదేశించిన నీపరిపూర్ణ బోధను నీవు అపాత్రులను నుపదేశము చేయవలదు. ౧౭౭.

కం॥ మఱుపునుషుప్తియు మరణము। పరిపూర్ణంబునకు సాటిపరచియెఱుకకుఁ । మఱినాదిమేల్కపుట్టువు। లిరుదెఱుంగులనెఱిఁగి యెఱుక నెగరఁజిమ్మోయి ♦ ఆపై నుండె దెఱిఁగేదెల్లోయి ♦ గురుమంత్రమిదెనుమ్మి మఱువకయొ ప్రొద్దు। స్మరణ జేసితివేని తిరిగిపుట్టువు నీవల్లగరఁజిమ్మోయి ♦ ఆపై నుండేదెఱిగే దెల్లోయి॥ ౧౭౮॥

తా. మఱుపు, నిద్ర, మరణము వీటితో పరిపూర్ణంబునకు బోల్చి ఎఱుకను, జ్ఞానము. మెలకువ. పుట్టుకవీటితో బోల్చియీరెండు విధములను బాగుగా తెలిసికొని ఎఱుకను నశింపచేయుము. యిదే గురుమంత్రము. దీనిని మరచిపోకుము. దీనిని ఎల్లప్పుడునుస్మరించుచుంటివేనినుచాపుపుట్టుకలు కలుగవని తెలిసికొనుము. ౧౭౮.

కం॥ క్షితిలోనసరుషుపకా॥ న్నతతిని వెలికక్కి మరలనాకునె యతిసం। స్మృతివిడిచి తిరిగిపూనునె । వితరణశాలిచ్చినట్టివిత్తముమగునా ♦ సత్యశాలిసత్యముమగునా ♦ ప్రతి లేనిగురుబోధస్థితిజెందిన యెఱుక నీ । గతి సంగ్రహించదు కృతకృత్యుడిచ్చిన విత్తముమగునా ♦ సత్యశాలిసత్యముమగునా॥ ౧౭౯ ॥

తా. శిష్యా, నరులు, నమనముజేసిన షడ్రసోపేతాన్నమును మరలగ్రహింపరు. బుద్ధిమంతుండైనవాడు తాను, నీవిగానిచ్చిన ధనమును పరిగ్రహింపజనదు. సత్యవ్రతుండైనవాడునునబద్ధమాడనొల్లడు. సద్గురుకటాక్షముచేపరిపూర్ణము నెఱిగినజ్ఞానియెఱుకనుమరలగ్రహింపదు.

కం॥ మఱుపన తొలిమేనులు మూ । డెఱుకన నాలవశరీర మిరావంకాకటే । పరిపూర్ణ మువలిది యని । యెఱుకను గురువాక్కుచేత నెగరజిమ్మినను♦ పోవును లేనియెఱుక నెఱిగినను♦

ఎఱిగేదే లేకుండు నేమో యావలి జాడ । నెఱిగేవా రెవరింక
నింతేచా లెఱుకను నెగరజిమ్మినను ♦ పోవును లేని మెఱుక నె
ఱిగినను॥ ౧౮౦॥

తా. మఱుపనగా ఆదిదేహములుమూడును అనిమెఱుంగునది. అవిమెవ్వియన స్థూలసూక్ష్మకారణ. శరీరములు. నాలువశరీరము [అన గామహాకారణశరీరము]మెఱుకయని దెలియుము. ఎఱుకయు మఱుపును రెండును నొక్కటేయని మెఱుంగుము. వీటిని మించినదే పరిపూర్ణమని మెఱుంగుము. గురునిదయచే నెఱుకను పాఱజిమ్మినయెడల నెఱుగువారెవ్వరును నుండరు. పరిపూర్ణము నెఱిగిన తరువాత ఎఱుక పాఱిపోవును. ౧౮౦.

కం॥ నానావిధావయవములు । నానావిధ నామరూప నట
నలు మాయల్ । నానావిధములయూహలు । నేనను నెఱుకం
దునిన్ని నిబిడమైయుండు♦ బయలును గనితా నిలువలేకుండు♦
నేను మేనులు రెండు లేనే లేకుండిన। మేను లేదది లేక యేనిలిచేదెట్ల
న్న నిబిడమైయుండు♦బయలునుగనితా నిలువలేకుండు. ౧౮౧.

తా. అనేకవిధములైన అవయవములును అనేకవిధములైన నామరూపక్రియలును, మాయలును, అనేకవిధములైనట్టి యూహలును, నేననియహంభావము జెందియుండునెఱుకయందునిండియుండును. పరిపూర్ణమును గాంచినవెంటనే తాను నిలువజాలక పాఱిపోవును. దేహము లేనియెడల నాత్మయు నుండజాలదు. కావునశరీరాత్మలు రెండునునశించును. ౧౮౧.

కం॥ జగమువలన సంకల్పము । జగమా సంకల్పమునను
జనియించును వే । అగుపడదుజన్మమందరి । మగుపడ దెడం
బాసినిల్వ వారెండెన్నటికి ♦ బయలునుగనిన నివి రెండెన్నటికి ♦
ఇకందలంచంబోకు మివిబుట్టుటుళ్ళక్క । మృగజాలమగుపడమి
థ్యంచెఱిగిన మాటక్క నీ రెండెన్నటికి♦బయలును గనిన నివి రెం
డెన్నటికి॥ ౧౮౨॥

తా. జగత్తువలన నంకల్పమును, సంకల్పమువలన జగమును గలుగుచుండును. ఒకదానికొకటి కారణముగానున్నది. ఈరెంటికని

కారణమైనది మరియొకటి యున్నదని చెప్పుటసరిగాదు. ఈరెండునునొ కదాని నొకటివిడిచిపెట్టి యుండజాలదు. ఇవి రెండును పరిపూర్ణము ద ర్శించినయెడల నశించును. మరలనీటి కెన్ని యుగములకైనను పుట్టుకక లుగ దని తెలిసికొనుము. మృగతృష్ణలను నేలాగుమిథ్యయని యెఱుంగు దుమో అట్లనే రెంటిని నిజముగానివిగా నెఱుంగుము. వాటినికమీఁదట తలంపకుము. ౧౮౨.

కం॥ పరిపూర్ణమనను పలుకే । యెఱుకను నల్పాత్మునముల
నెప్పుడు గనినకా । దనియెయున్నది గనుగొన । నెఱుకను నల్పా
త్మునముల నిటు గట్టిపట్టు ♦ ఎవరికి దెలియ దిది, మూలగుట్టు ♦
గురుమూర్తి కరుణచే నెఱిఁగి తెలిసితి వేసి । బరిపూర్ణబోధను
పరులు దెలిపిన బోధ నికగట్టిపట్టు ♦ ఎవరికి దెలియ దిది
మూలగుట్టు॥ ౧౮౩।

తా. పరిపూర్ణము నొక శబ్దముగాదు. దాని నిట్టిదని చెప్పుటకు మాటలకు దరముగాదు. ఎఱుకైతేనో కొంచె మకురము లసగా ప్రమాణమిగానున్నది. చిన్న పేరు గలదిగావున అందరి నోటియందును స్థిరముగానున్నది. అట్టి యెఱుకను నింక గట్టిపట్టుము. గురునికరుణచే పరిపూర్ణమును గని యెఱుకను గట్టిపట్టుము. ఇది పరమరహస్యము, ఇది యెవ్వరికిని దెలియదు. ౧౮౩.

కం॥ చూపించి చూపరానిది । చూపించితి దానినుండ జూ
చితివిగదా । చూపించగ నీ వెరిగితివి । నిన్నాగ్రాహ్యక దలచబో
కు మిదె గురుబోధ ♦ నిన్నంటనిత్యప్రబోధ ♦ నాపాపనాకూన
నాచిన్ననాయన్న । నాపన్నదానమ నారత్నముల కొండ ♦ ఇ
దె గురుబోధ ♦ నిన్నంటనిత్యప్రబోధ॥ ౧౮౪॥

తా. చూపించియుంటినని చెప్పుటకు నలవికానిదియు మాటలేని దియునైన పరిపూర్ణమును నిరూపించితి. దానిని నీవు బాగుగా దెలిసి కొంటివిగదా. చూపుమనదియైన యెఱుక యిదేను. దీని నికదలచవలదు. ఇదియే నచలబోధ ఇతరమతములవారిబోధలు నీమది కెక్కవు. నాబిడ్డా నాకూనా, నారత్నమా, నానన్నెమా, నీవు బాగుగా దెలిసికొనుమని ప్రేమతో గురుడు చెప్పెను. ౧౮౪.

కం॥ నామము రూపము నటన । స్తోమము బయలందులే
దు చూడుమునీవా। నామమురూపమునటన। స్తోమము నెలు
కందుగలవుచూడుమి నిజము ♦ బయలెలుకల జూచిచూడను
ము ♦ వేమారులునేనెంత వినజెప్పినగాని । నీమార్గమె తప్ప యి
క లేదు కొండనది చూడుమి నిజము ♦ బయలెలుకల జూచిచూ
డనుము॥ ౧౮౫॥

తా. నామరూపక్రియలనెడు వృత్తిత్రయము పరిపూర్ణమునందు లేదు. లేదని బాగుగానమ్ముము. పరిపూర్ణ నామరూప క్రియా రహితము నామరూప క్రియలతో గూడికొన్న దెలుక. బాగుగా జూచి తెలిసికొనుము. పరిపూర్ణమును జూచి యెలుకను జూడకుము [అనగా నెలుకను త్యజింపుమనుట.] నే నెన్నిమారులు నీకు జెప్పినను దీనినే చెప్పుదునుగాని యింకొకదేనిని జెప్పను. ఇదియె సత్యమైనసూత్రము. కావున దీనినే జెప్పుదునని తెలియుము. ౧౮౫॥

కం॥ గురుడు గురుబోధ శిష్యుని । కెఱిగించెడు నేర శిష్యు
డెఱిగెడునేరక । ఇరువురునైక్యసమ । కల్పనములవలె వెలిగి
యునల పోడుచుపోయిరోయి ♦ అట్లనేని విక్కడ దెలియుమోయి ♦
పరిపూర్ణ మెలుకలనెఱిగియూ మీదట । నెలుకనువిడుము కే గు
రుబోధ నెఱుగుము పోడు చూపరోయి ♦ అట్లనే నివిక్కడ దె
లియుమోయి॥ ౧౮౬॥

తా. శిష్యా. గురుడు నిజశిష్యునకు నుపదేశించు నేర్పయుండును, శిష్యుడు నట్లు గురుముఖమున నుపదేశము నొందు నేర్పయుండును, గురుశిష్యులిద్దరు నగ్నికిప్పురములరీతి దేహంబులనిడి గనబడరు. అనగా విరువారి నారిద్దరికిని భేదభావముండదు. పరిపూర్ణ మెలుకల గుర్తెరిగి యెలుకచేనెరింగి పరిపూర్ణమును నిజమైనదిగాను, ఎలుకను కల్లగాను దెలిసికొని, యెలుకనుత్యజించుటయే నుత్తమమైన పద్ధతి, దానికి మించిన పద్ధతి లేదు. ౧౮౬.

కం॥ సతికోగిలు తత్పతికి । త్పతికోగిలు సతియు జేరి కవగించి
కదుట । రతి శెంగి మేలుకని సు । స్థితులై యొకరొకరు చిక
చేష్ట దెల్పుమరా ♦ స్వప్నదలియూ చేష్ట దెల్పుమరా ♦ ప్రతిలేనిగు

రుబోధ స్థితిజెంది యుర్లైసం । తలితిరిగి లేనెఱుకగతి యిట్టిదన
రానిచేష్ట దెల్పుమురా॥సిగ్గడలి యాచేష్ట దెలుపుమురా॥౧౮౭॥

తా. భార్యాభర్తలిరువురు నాలింగనాది రతిక్రీడలయందు ప్రొద్దుపుచ్చి ఉదయము నిదుర మేల్కొన్నప్పుడు, రాతిరియందు తాము కామోద్రేకంబున నొనరించిన క్రీడావిశేషములను సిగ్గువిడిచి పరస్పరము చెప్పుకొనుదురా, చెప్పుకొనరు సాటిలేని యీపరిపూర్ణబోధను తెలిసికొని యెఱుకను సబద్ధమని విడిచిపెట్టినపిదప, ఎఱుకయందు తాము పడినపాట్లను చెప్పుకొనరు. ౧౮౭.

కం॥ రానిదిపోనిదిబయలని । లేనిదియెఱుకనుచునీకు తెన్న
గన్పృశమా । దానను నిపీమంత్రము । మానకజపియించుచుం
డుమమాబుద్ధిశాలీ॥ లేనిదె లేదు మఱువకీజోలీ॥ లేనిదె లేదనిపూ
నినిశ్చయమైతె। తానొక్కటుండునుగానియట్లను వినుమాబుద్ధి
శాలీ॥ లేనిదె లేదు మఱువకీజోలీ॥ ౧౮౮॥

తా. చావుపుట్టుకలు లేనిది పరిపూర్ణమని యు, ఎఱుక నిజమైనది కాదనియు [అసంగా లేనిదనియు] నీవుదృఢముగా నమ్మినయటువంటి మంత్రమును జపియించు చుండుము. లేనియెఱుక యెన్నటికిని లేనె లేదనియెఱుగుము. దీనిని మఱువకుము. ఉండునది ఒక్కటియేను. అదియే పరిపూర్ణము దానికంటె వేరైన దేదియు లేదు. ౧౮౮.

కం॥ ఉన్నదిపరిపూర్ణములే । దెన్నటికిని నెఱుక యనచు
నిదిదృఢమాదా । కెన్నుమునే బోధించిన । తిన్ననియీబోధ
శిష్యతిలక మఱువకుమీ॥సుజనుల ప్రోలపలుక వెఱువకుమీ॥
నిన్ను కుమతులు వచ్చి నీబోధ తెలిసిన వారి। కెన్నివిధముల నీవె
తెలిగింపకిసి శిష్య తిలక మఱువకుమీ॥ సుజనుల ప్రోలపలుక
వెఱువకుమీ॥ ౧౮౯॥

తా. శిష్యులలోతిలకము వంటివాడా, ఉండునదేపరిపూర్ణము. లేనిదే యెఱుకయని నీకుమనోనిశ్చయము కలుగువరకు నీ పరిపూర్ణబోధను మఱువకుము. దీనినిగురించి పెద్దలయెదుట మాటలాడుటకు వెనుదీయకుము, సజ్జనులకు నీబోధను జెప్పుమనుటకు జనులు నిన్నునడిగిన వారలకీ పరమరహస్యమును జెప్పకుము. ౧౮౯.

కం॥ పరిపూర్ణ మెఱుకలను నే। నెఱిఁగించితి నీవు రెంటి నె
ఱిఁగితివిగదా। యెఱుకను గురుదక్షిణగా। మఱి వేగిర మిమ్ము
వట్టిమాట లేమిటికి ♦ నెఱుకతో నింకఁ గూటమేమిటికి ♦ బ
రులు నేననియెడు భావ మభావమై; నిరతము నొకరీతి నిలిచి
యుండుము వట్టిమాటలేమిటికి ♦ నెఱుకతో నింక గూట మే
మిటికి॥ ౧౯౦॥

తా. పరిపూర్ణము, లేని యెఱుకలను రెంటిని నీకు బాగుగా దెలి
య జెప్పితిని. నీవును దానిని బాగుగా దెలిసికొంటివని నమ్ముచున్నాను.
నాకు గురుదక్షిణగా నీవు యేమియు నివ్వవలదు. ఎఱుకను యిచ్చిన జా
లును. అనగా నీవు యెఱుకను త్యజించుట యే నాకు గురుదక్షిణ ఎఱుకతో
టి సాంగత్యము నీకెన్నటికిని వలదు. నేను నీవు అను భేదబుద్ధి నికలిగియుండ
కుండు నీ వెన్నటికిని పరిపూర్ణమును నమ్మి ఒకే తీరున నుండుము. ౧౯౦

కం॥ పరిపూర్ణ మెఱుక లివియగు। గురువరుఁ డెఱిఁగించి
యెఱుకి కూటమి మాన్పుక। గురునకు గురువే సరిగదా। మఱి
శిష్యునకింక నోట మాట వెళ్ళునా ♦ పోయిన యెఱుక మళ్ళి ము
ళ్ళునా ♦ గురుశిష్యులనియెడు గురుతున్న దెఱుఁగక। నిరతము
నొకరీతి నిలుచున్న బయలందు మాట వెళ్ళునా ♦ పోయిన యె
ఱుక మళ్ళి ముళ్ళునా॥ ౧౯౧॥

తా. ఇయ్యది పరిపూర్ణము. ఇయ్యది యెఱుక యనియునందులో,
యెఱుక లేనిదనియు దెలియజెప్పి, యెఱుకయొక్క సాంగత్యమును
మాన్పుటకు గురుడే సమర్థుడు. ఇంకెవనికిని సాధ్యము కాదు. అట్లు
గురుడుపదేశించిన పిమ్మట శిష్యునకు నోట జెప్పుటకు నొక సందేహ
మేనియును నుండదు. సందేహములన్నియు తీరును. అట్లు పాఱద్రోలబడిన
యెఱుక మఱల రాదు. గురునకును శిష్యునకును భేదము లేని పరిపూర్ణ
మునందు సందేహము లేవియునుండవు. ౧౯౧.

కం॥ స్థిరముగు పరిపూర్ణమున। స్థిరముగు నీ యెఱుక యెఱుక
నెఱియు జగములం। దెఱిఁగిన దెఱుకేగదని। గురుకృపచే నె
ఱుక పోవ గురుశిష్యులేరి ♦ నోరెత్తక నుఱికివినరో ♦ గురుని
పాదములాన గుఱుతు లేనటువంటి। పరిపూర్ణ మొకటుండు ప

శ్రీశుద్ధనిర్గుణతత్త్వ కందార్థములు.

లుక రాదట్టుండు గురుశిష్యు లేరి• నోరె తక మఱివినరోరి॥౧౯౨॥

తా. పరిపూర్ణము నిత్యము. ఎఱుక యో అనిత్యము. యీ జగత్తునం తయు నెఱుగునది యే ఎఱుకయని తెలుసుకొనుము. ఇట్లు ఎఱుక పరిపూర్ణమును దర్శించి తాను పోయినపిదప గురుశిష్యులకు భేదము లేదు. అనగా అన్ని భేదములును నశించుచున్నవి దీనికి ఏమియు బదులు చెప్పక వినుము. నీగురునితో డు గుఱుతు లేని నామరూప క్రియారహితమైన పరిపూర్ణము ఒక్కటియే యున్నదని తెలియుము. దానినియిట్టిదని వర్ణింప మాటలకసాధ్యము. ౧౯౨.

కం॥ గురుఁడచలము నెఱుకనుదవ। కెఱఁగించిన శిష్యుఁడె
ఱిఁగి యెఱుకై యుండక। ఎఱుకిను నిలుపకుమనినను। నెఱు
కనువిడనాడిఁ శిష్యుడెట్లుండునంటె • నట్టనె నేని నెట్లుండునం
టే • పురుషుఁడుఁ లేనట్టి పొలతి సౌందర్యము। మఱిమాఱిగలి
గుండి మఱి లేకట్టనె యుంటినెట్లుండునంటె • నట్టనె నేని నెట్లుం
డునంటే॥ ౧౯౩॥

తా. సద్గురుడు సాటిలేని పరిపూర్ణమును ఎఱుకను రెంటిని యెఱిగించిన పిదప కూడా శిష్యుడు ఎఱుకయందుండుటం గాంచి శిష్యునకు ఎఱుకను త్యజింపుమని ఆజ్ఞాపించిరి. అట్లెఱుకను త్యజించిన శిష్యుడు ఏలాగు నుండుననగా గతించిన పురుషుడుగలసుందరి ఏలాగు విరక్తయై యుండునో ఆలాగునే శిష్యుడును ఈ ప్రపంచముపై యిష్టము లేక విరక్తుడుగా నుండును. ౧౯౩.

కం॥ ఎఱుకను విడనాడినయా। పురుషుని స్థితి యెట్టిదనిన
పొందుగ వినుమిా। సరిపడు సరిపడదనకను। సరిగా వర్తించు
చుండు సమరసబుద్ధిన్ • కార్యములందు సహజప్రబుద్ధిన్ • పరి
పరివిధములఁ బరువులు పెట్టను। మఱి వైరాగ్యముచేత మా
నుకొనియుండఁడు సమరసబుద్ధిన్। కార్యములందు సహజ
ప్రబుద్ధిన్॥ ౧౯౪॥

తా. ఎఱుకనుత్యజించిన పురుషుడేలాగునుండుననిన చెప్పెద నాలకింపుము. అతను యిది ఒప్పు అది తప్పు అని చెప్పక కడపట న్యాయమార్గమున నే ప్రవర్తించుచుండును. ఎల్ల కార్యములయందు స్వభావసిద్ధహి

తమైన బుద్ధితో మెలంగుచుండును అతనికిదేనిపైనను రాగానురాగములుండవు. అట్లుమిక్కిలి విరక్తిచేత కార్యములు చేయకయునుండడు, అనగా అతడు నొకదానిపైనను ఎక్కువ ఆశ లేక కార్యములు జరిపించుకొనుచుండును. అతనికివైరాగ్యముగానివాంఛగానిఅపరిమితముగానుండదు. అన్నియు సమముగానే యుండును. ౧౫౪.

కం॥ కలమేలుకొన్న పురుషుడుఁ। కలలోపలిబాముతెలుగఁ గలిగుండకయే। దలపోయ లేరుగురుకృపఁ। దెలివొందిన వారికింక తిప్పలున్న వా॥ తెలుపరకొద్దిగొప్పలున్న వా॥ తలిదండ్రి దొరతాతకులదైవమాప్తులు। కలబాంధవులు దేశికులనినమ్మి ననింక తిప్పలున్న వా॥ తెలుపరకొద్దిగొప్పలున్న వా॥ ౧౫౫॥

తా. స్వప్నమందుచూచినకష్టములను మేల్కొనినపిదప మనుష్యుడు చూడజాలడు. సద్గురుని కటాక్షముచే జ్ఞానము చెందిన వారికివేలాటిసంకటములున్ననుగలుగవు వారికిఅపరిమితసుఖములును గలుగవుఅనగా సుఖదుఃఖములు సమానముగా నుండుననియు నేదియుమితిమీరియుండదనిన్ని భావము గురుడేతల్లి గురుడేతండ్రి గురుడె దొర, తాత, కులదైవము, మిత్రుడు, బంధువు, సర్వమునుఅతడేఅనినమ్మియుండువారిని ఏలాటికష్టములను చెందజాలవు. ౧౫౫.

కం॥ ఈరితిస్థితిగలిగిన। నేరుపుశాలితరజనులనిందాస్తుతులకు। దారేగిచేయఁడెన్నఁడు। వారలుమఱచేసిరేని వలదనియనఁడు॥ చెవియొగ్గికావలెననివినఁడు। వారు మీవారుమా వారువీరనుకొంచు। సారెకు వీరితో పోరాడెవారిని వలదనియనఁడు॥ చెవియొగ్గికావలెననివినఁడు॥ ౧౫౬॥

తా. ఇట్టియునికిగలవాడైన [అనగాగురుని నమ్మియుండిన] బుద్ధిమంతుడింకెవ్వరినిదూషింపడు, భూషింపడు. తానేకార్యమునందును కోపము చెందడు ఇతరులు కోపముచెందినయెడల తాను వద్దనియు జెప్పడు. ఇతరులసమాచారమును తానుచెవియొగ్గిపూనికతో వినడు ఎవరైననుపోట్లాడుకొనుచుండినయెడల వలదనియు జెప్పును. ౧౫౬.

కం॥ ధ్వనిమొదలగు తన్మాత్రలు। గనుఁగొనఁగా లేశమైన గాన్పించనిచో। టును బట్టబయలుగాఁగని। ధ్వనిమొ

దలగుతన్మాత్రలున్న దాని నెఱుఁగకను ♦ గనియీరెంట్లోదాని
నెఱిఁగెడునికిఁగలిగినయట్టి ఘనుని సన్నుతిసేయ । జనులకుశ
క్యమంచనరాదు దాని నెఱుఁగకనుఁ ♦ గనినీరెంట్లోదాని
నెఱిగియును॥ ౧౯౭॥

తా. దేనికైతె శబ్దస్పర్శ రూప రసగంధముల నెడు పంచతన్మాత్రలతోడి సాంగత్యము లేదో అదియే పరిపూర్ణమని యెఱుగుము ఎందునకైతె శబ్దాది తన్మాత్రలు గలవో అదియే యెఱుకయని యెఱుగుము ఈ రెంటియందును నిత్యమైన పరిపూర్ణమును నెవ్వడైతే నెఱుగుచున్నాడో ఆమహాత్ముని పొగడుటకు నెవ్వనికిని శక్యముగాదని యెఱుగుము. ౧౯౭.

కం॥ నామది లెస్సగ వినుమీ । సామాన్యంబనుచుఁ జూడఁ
జనదీబోధ । ప్రేమాతిశయమునం గని । వేమాఱిదిగురుని
నోటవినవలెసుమ్మీ ♦ నిత్యముచదువుకొనవలెసుమ్మీ ♦ నామ
రూపక్రియనటనలు గలిగిన। దేవస్తువా దాని నెటునిల్వనీయ
కు వినవలెసుమ్మీ ♦ నిత్యముచదువుకొనవలెసుమ్మీ॥ ౧౯౮॥

తా. నేజెప్పబోవుదానిని బాగుగా వినుము. ఈబోధను సామాన్యమైనదిగా నెంచకుము దీనిని యనేకతేపలు గురునినోటనుండియత్యాదరముతో వినవలయునుసుమా. లేదా యనుదినము నీయచలబోధను గుఱించిన పుస్తకములను పారాయణము సేయవలయును. నామరూపక్రియాసహితమైన యెఱుకను నెందునునిలువనీక పాఱదోలుము. ౧౯౮.

కం॥ నేమొదటనిన్నుఁగనుగొని। యేముక్కలు నీదు చెవి
లో నిముడించితినో। యాముక్కలమూడింటిని । నేమాత్రము
మఱువకుండ నీబోధనిస్తి♦నందుకె నింతగాబోధ జేస్తి♦ ప్రే
మతోఁజదువుమి నేమాట చెప్పదు। కామితార్థములిచ్చునీమ
ముతోడతనీబోధనిస్తి♦ నందుకెనింతగాబోధఁజేస్తి॥ ౧౯౯॥

తా. నేనునిన్ను మొదటగన్నప్పుడు యేమాటలపుడు నీమనస్సు ననాటునటుల నీచెవియందూదితినో ఆమాటల మూడింటిని మఱువకుము. పరిపూర్ణము నిత్యము. ఎఱుక నిత్యముకానిది. కావున మఱుపు తెలివిగల యెఱుకను త్యజింపుము అను నీమూడువాక్యములను మఱచి

పోకుము. నీవు మఱువకుండ నుండుటకొఱకై నేనిన్నిమారులు చెప్పినదే చెప్పుచున్నాను. దీనిని మఱువక దీనిప్రకారము నడచుకొంటివేని నీవు కోరినదన్నియు నీకు సమకూరును. ఈ బోధయొక్క నియమముతో నుండుము. అనగా నీబోధప్రకారము నడుచుకొనుమనుట. ౧౯౯.

కం॥ అన్నము దిన్నను నాకలి। తిన్నగ నీరంబుద్రావ తృష్ణయు
రోగం। బెన్నగ నౌషధ సేవను। జన్నక్రియ నెన్నఁ బెఱకనిల్వఁగఁ జాల
దోయన్న ♦ యీబోధనీ చెవులతో విన్న ♦ కన్నులతోఁ జూచి
కడముట్టఁజదివిన। నిన్నంటి నీయెదుట నిలుచుండి కనుఁగొనజా
లదోయన్నా ♦ యీబోధనీ చెవులతో విన్న॥ ౨౦౦॥

తా. శిష్యా. కడుపార భుజించుటచేఁ క్షుద్బాధయు, నీరు గుడుచుట చేఁ పిపాసయు ఔషధ సేవచే రోగబాధయు నేలాగుపోవునో అట్లే పరిపూర్ణబోధను గురుద్వారమున నెఱిగిన పిమ్మట నెఱుకయు నిలువక పాఱిపోవును. నీవీపుస్తకమంతయు సాంగముగా జదివి పరిపూర్ణమును దర్శించినపిదప ఎఱుక యెట్లు నిలువజాలక పాఱిపోవును. ౨౦౦.

కం॥ జననమరణప్రవాహము। లణచును నీబోధ పట్టుడని
సాధువులి। చ్చిననోల్లకుండి వారల। జనునపుడా బోధమీఁద జని
యించు ప్రేమ ♦ వెదకెదరి వెల్లజన చేష్టలేను ♦ యనితోఁ చినీకు
నేవిన జెప్పవలసెని। ఫునునీబోధను నొల్లననకు దొరకదు మళ్ళి
జనియించు ప్రేమ ♦ వెదకెదరి వెల్లజన చేష్టలేను॥ ౨౦౧॥

తా. పరిపూర్ణబోధ జననమరణములను నాశము జేయును. దీనిని వినుడు అని యొక మహాత్ముం డుపదేశము చేయవచ్చెనేని, కొందరు మూఢులు వానిని బెడ చెవిపెట్టి వినకుందురు. అట్టిమహాత్ముండు పోయినపిదప నాతనిపై యనురాగముగలవారై యీతనిం వెదకుదురు. సమయమునందు నిరాకరించినందులకు వగతురు. ఇదియంతయు జన సామాన్యమే యని యెఱుంగుము. నీవును లోకమువలె నిరాకరింపక నే జెప్పినదానిని సావధానముగా నాలకింపుము. ౨౦౧.

కం॥ మఱుపుకుదన్మాత్రలుగల। వెఱుకకుదన్మాత్రలున్న వీరెం
డౌక టే। పరిపూర్ణమునకు లేవవి। పరిపూర్ణం బెఱుక గాదు పరికించ
వోయి ♦ వెదికినదీని సాటిలేదోయి ♦ పరిపూర్ణ మెఱుకలబరి

శోధించి గ్రంథము రచి యిస్తి మరువక పరిపూర్ణము మఱుపు
గాదోయీ ♦ వెదికినదీనిసాటి లేదోయీ॥ ౨౦౨॥

తా. మఱుపునకు శబ్దస్పర్శాది పంచ తన్మాత్రలు గలవు శబ్ద స్పర్శాదులెఱుకకునుగలవు. ఈరెండునుఒక్కటేయనియెఱుగుము. పరిపూర్ణంబునకుశబ్దస్పర్శ రసరూపగంధములేవియు లేవు. పరిపూర్ణమును, ఎఱుకయునొకటిగాదు. నీవుబాగుగానాలోచించిచూడుము. ఎక్కడ వెదకినను పరిపూర్ణమునకు సమానముండదు. పరిపూర్ణము మఱుపుగాదనిదెలియుము. పరిపూర్ణ మెఱుకలరెంటిని బాగుగా విచారించియే గ్రంథమును వ్రాయుటకుఁ బూనితిని. దీనిని బాగుగాదెలిసికొనుము.

కం॥ అందముగా సద్గ్రంథము । చందము వినిపింతు దానిజది
వినవినిన౯ । ముందుగ బయ లెఱుకై యే సందున లేనెఱుక లేకజన
వలెనుసుమ్మీ ♦ మదిని దెలిసి చదువుము నమ్మీ ♦ యెందుకు నీకింక నితర
శాస్త్రములజోలెందుకు రెక్కిగిపోదదిగానదీ యెఱుక జనవలె
నుసుమ్మీ। మదిని దెలిసి చదువుము నమ్మీ॥ ౨౦౩॥

తా. శిష్యా, నీకీగ్రంథమును బాగుగా వినిపింతును. దానిం జదివిననైనను వినిననైనను నీవు మొదట బయలెఱుకలరెంటిని దెలిసికొని యెఱుకను పారద్రోలుదువు, కావున నీగ్రంథమునే జదివి నమ్మము ఎఱుకనశించిపోవలయును. ఇతరశాస్త్రములనుజదివి వాటినే నమ్మిన యెడల నెఱుకపోజాలదు. కావున నీవు దీనినేజదువుము. ౨౦౩.

కం॥ చక్కెర మెక్కనిరోగులు। చక్కెరమాధుర్య మెఱుగ
జాలరటువలె౯। మక్కువతో వినివిడువక । చక్కగ గ్రంథార్థ
మెఱుగజాలరాజనుల ♦ కావుననీవుచాలించిపనులు ♦ చొక్క
మీగ్రంథముచూడుముకొనవెళ్ళ। నిక్కడితో జన్మమెత్తవుసరి
తెలియఁజాలరాజనులు ♦ కావుననివుచాలించిపనులు॥ ౨౦౪॥

తా. చక్కెరనుదినియుండని రోగులు చక్కెరయొక్కమాధుర్యమును జూడజాలరు. చక్కెరను తినిననేగదా దానియొక్కరుచి దెలియును అట్లే శ్రద్ధాసక్తులతో నీగ్రంథమును విననియెడల, గ్రంథార్థమును దెలియజాలరు. కావున నీపనులన్నియు నటునుంచి శ్రద్ధతో నీపుస్తకమును మొదటినుండి కడవఱకు నేమియు విడిచి పెట్టక

చగుపును. అట్లు దెలిసికొనిన యెడల నీకింక జన్మములు కలుగవు, ఇదియే నీకడపటి జన్మమగును. ౨౦౪.

కం॥ గూఢార్థ మెఱిగినతఁడా। రూఢుండైనతఁడు గ్రంథరుచి గొనరు భువిన్ । గాఢత రాజ్ఞాసంబున। మూఢుండై యున్న వాఁడు మొదట నేవినఁడు ♦ సుజనులపాదము దమొప్పు గనఁడు ♦ వాఁడు పీడన గాని వాఁడే గ్రంథము వినిః వాఁడు నిశ్చయమిట్టివార్త లెఱుగని వాఁడు మొదట నేవినఁడు♦సుజనులపాదము దమొప్పు గనఁడు॥ ౨౦౫॥

తా. శిష్యా. గూఢార్థ మెఱిగిన వాఁడును (సాంఖ్యాది మతస్థుఁడు) ఆరూఢుండైన వాఁడును [యోగము నభ్యసించు వాఁడును) వీరిరువురును నీ గ్రంథము యొక్క స్వారస్యమును గ్రహింపజాలరు. ఏలననగా వారు యితర మతములను నమ్మిన వారుగాన. వారలకీ గ్రంథము మీఁద మనస్సు పోగు. ఏమియు దెలియని మూఢుననైతే నో వానికిని మొదలే తెలియదు. అట్టి మూఢుడు పెద్దగొప్పతనమును గనఁజాలఁడు వాఁడు పీడని భేదము లేకయుండు పరిపూర్ణజ్ఞుడే గ్రంథమునందలి స్వారస్యమును బాగుగా గ్రోలును, ఇదినిశ్చయము. ౨౦౫.

కం॥ తా బేటితలపు చేతను। దా బేలై యిల క్షుధా ర్దిదనరుట దెలియన్ । దా బేటిగర్భమందున। దా బేలై పుట్టుచున్న దర మెఱుతెగులకు ♦ సద్గురుబోధటరయనితరులకు♦ నేబోధ లెఱుగని మూబోధగలవారి। చేబోధపడయక జేకొన దలచి తెతరిమ్మయి తరులకు♦సద్గురుబోధటరయనితరులకు॥ ౨౦౬॥

తా. తా బేటియొక్క తలంపుచేత ననగా తాబేలువలె కుత్సితము గా ప్రవర్తించుటవలన మనుజుఁడు తానును తాబేలై (వ్యర్థుడై భూమియందు క్షుద్బాధాది బాధలం గష్టబడుచుండును.) ఇట్టివాఁడు తనయొక్క యపరాధము చేతనే మఱియొకి జన్మమునందు తాబేలుగా పుట్టును. తాబేలు తాబేలు గర్భమునుండియే జనించవలయును గాని నరగర్భమునందుండి జనించదు. అట్లే ఆరూఢులు మొదలైన వారికి మూఢులకును నీపరిపూర్ణబోధను దెలియుట నశక్యము, పరిపూర్ణజ్ఞులనుండియే దెలిసికొనగును. అది వారికే దెలియును. ౨౦౬.

కం॥ ఈతయ పేతును మనుజులు। నూతిదరిం జేరినిలిచినోట

గోణగినట। ఈ తేలవచ్చువారికి। జేతులతో నీళ్ళమీద జేరియీా
దకను ♦ మును నేర్చినవారీదించకను ♦ నీతీరుగ నెదేశి కేంద్రుడు
జెల్పక। చాతుర్యమునబోధ సాధించనయ్యెన చేరియీాదకను♦
మును నేర్చిన వారీదించకను॥ ౧౦౨॥

తా. ఈత నేర్చుకొనుటకభిలాషగలమనుజుడు. బావియొద్దకుం బోయినాకు నీదుటకు రావలయునని వేమారులు జెప్పినను నీతవచ్చునా. రాదు ఈత దెలసిన వారిని నీటియందీదమని జెప్పి తానునువారివలె నే ఈదినయెడల నీదవచ్చునుగాని లేనియెడల రాజాలదు అటులనే నాకు నచలబోధ దెలియవలయునని జెప్పుకొనుచుండినయెడల దెలియదు. దానిని దెలిసిన పెద్దలయొద్దకు బోయి వారియొద్ద దానినిఉపదేశమొంది నగాని రాజాలదు. కావున సద్గురువును సంపాదించుకొన వలయును.

కం॥ ప్రవిమలచిత్తుండగు శిష్యుడు। సవినయమున దేశికునకు శర
ణాగతుడై త్రివిధప్రసాదములుగొని। భవనాశస్థితులు లేని పద్ధతి
వినినట ♦ తిరిగిరాని పద్ధతిగనినట ♦ భువిలో వానిసాటి బోల్ప నెవ్వరు
లేరు। అవిరళభక్తియు వానిని నొందుసీపద్ధతివినినట ♦ తిరిగిరాని
పద్ధతిగనినట॥ ౧౦౩

తా. పరిశుద్ధమైన మనస్సుగల శిష్యుడునడకువతో గురునొద్దకు బోయి అతనిపాదంబులేశరణుసునమ్రి, గురుప్రసాదమునుగ్రహించినవాడై, చాపుపుట్టుకలనుండి విడదలజేయునట్టియచలబోధను దెవ్వడైతె గురునియొద్దనుండి యెఱుగునో వానికిసమానులెవ్వరు లేరని దెలియుము ఆబోధను దెలిసికొనిన వానిని, సాటిలేనిభక్తినిపొందును. ౧౦౪.

కం॥ ఉపనయనముగాని దైతా। ఉపనయనమునిమీాదిచదుప్ర
పూహా నెఱుంగినట। విపరీతముగును దానును। జపలుడు బ్రాహ్మ
ణుడుగాండుచర్చించిచూడ♦శూద్రుండువాడు చర్చించిచూడ♦
ఉపనయనముచే బోధట్టులగాహించనియట్టి। కపటచిత్తుడుసా
ధుగణముతో సమమనె చర్చించిచూడ ♦ శూద్రుడువాడు
జర్చిచూడ॥ ౧౦౫॥

తా. ఒకానొక బ్రాహ్మణులు ఉపనయనము గానిదే, ఉపనయముసకుతరువాత నభ్యసించెనుపద్యలను తానభ్యసించేనేనివిపరీతము

గున వాడును బ్రాహ్మణుడు కాడు. వానిని చపలునిగా నెఱుంగుము. ఉపనయనమునందు గురుడు నుపదేశము చేయును. ఉపనయనమనగా బ్రహ్మజ్ఞానమును దెలియునట్టి కంటిని దెఱచుట. ఉపనయనమునందుగురూపదేశము జెందిననేగాని ఎవడును బ్రహ్మజ్ఞానమును జెందుటకు నర్హుడుగాడు. ఎవడైతే గురునిచే నుపనయనసంస్కారమును జెందకుండునో వాడు సాధువుగాడు. విచారించిచూడగా వాడు శూద్రుడౌనని దెలియుము. ౨౦౯॥

కం॥ మంత్రముచేసం గట్టుగు। తంత్రము లేకున్న గాదు తంత్ర
ముచేతఁ। మంత్రము లేకనువదిగల। మంత్రముతంత్రమ్ము రెం
డు మతిఁగూడుకొని ♦ కార్యములన్ని జరిగించువూని ♦ మంత్రతం
త్రములలో మర్మము గురుఁ డెఱుఁగు। మంత్రతంత్రములలో మర్మ
ము గురుని చెముఁ గూడుకొని ♦ కార్యములన్ని జరిగించువూని॥ ౨౧౦॥

తా. మంత్రము చేతనే కార్యములు కాజాలవు మంత్రముతో కూడ తంత్రము లేకపోయిన యెడల కార్యము కాజాలదు తంత్రముతో గూడ మంత్రము లేకపోయినను కార్యము కాజాలవు మంత్రతంత్రములు వెవ్వేరుగానే పనియు చేయజాలవు. మంత్రతంత్రమ్ములు రెండునుగూడియే సకల కార్యములను జేయుచున్నవి. ఈ రెంటియొక్క మర్మము సద్గురునికి తప్ప యింకెవ్వరికిని తెలియదు. నీవును (శ్రీ) గురునివద్దనుండి యీ మర్మమును దెలిసికొనుము. ౨౧౦.

కం॥ సంకల్పాదికగుణములు। సంకులమీయెఱుకయందు
సముకూడుండుఁ। సంకల్పాదికగుణములు। సంకులమని యొదనుఁ
జూడఁజూడ లేదన్నా ♦ యీ రెండును వేఱుగావన్నా ♦ కొంకకనీ
రెంటిగూర్చి గ్రంథము జేస్తి। సంకోచింపకఁ జదువు శంకపుట్ట
దికఁ జాడ లేదన్నా ♦ యీ రెండును వేఱుగావన్నా॥ ౨౧౧॥

తా. ఈ యెఱుకయందు సంకల్పాదిగుణములుండును, ఈగుణములయొక్క కూడికను చూచుట కెటువంటిజాడయును లేదని తెలియుము. ఈ రెండును వేరుగాదు. ఒకటియని తెలియుము. నేనీ రెంటిని జేర్చి యీ గ్రంథమును వ్రాసితిని. నీవు దీని చదివితివేని యేలాటి సందేహములును ఉండవు. ౨౧౧.

కం॥ హాటమునకుటిలాత్మునిఁ బంపి। పుట్టకై భటకోటికాజ్ఞ
భూపతియిడెనఁట। భటులటువలెఁ జేసెడిచోఁ। భటుకుటిలుఁడు
బడినపాట్లు పాటించికనునా ♦ అట్లనెగురుసినోటదావినిన♦ నిటు
వంటిబోధను నెఱువంటినరుడైన। నటువెన్కతనచేష్ట లెటువం
టివో దానిపాటించికనునా♦అట్లనేగురునినోటదావినిన॥ ౨౧౨॥

తా. ఒకనొకకుత్సితుంజంప రాజానతిజెందితద్భటులు, ఆకుత్సి
తునురిడీయపోయినపుడు వానికితానుమున్ను జేసిన ఆకార్యములు జ్ఞా
పకమునకువచ్చునా వాడుతానుచేసిన దుష్కార్యములకువగచునా. వ
గవను. అట్లేగురునియనుగ్రహముచే పరిపూర్ణము నెఱిగి, ఎఱుకను
పాఱదోలినవారుతాముయెఱుకయందుపడినపాట్లను తలపరు. ౨౧౨.

కం॥ సకలజనులసమ్మతిగా। నొకడైననునమవజాలడు ర్వ్
స్థలిపై। మకరాంకజననిజనకా। ద్యకలంకులలోనసీవసనేమి
గణన♦ బోధందితర జనులేమిగణన ♦ వికలమానసుడవై వెత
లొందబోకుసీ। వకుటిలభక్తుడవని చెల్పితి బోధనననేమిగణన♦
బోధందితరజనులేమి గణన॥ ౨౧౩॥

తా. సర్వజనానుసమ్మతంబైన త్రోవనునడచుట కెవనికిన్ని సా
ధ్యముకాదు. అట్టిమార్గముకుదురుటయే దుర్లభము. విష్ణ్వాదిదేవతల
కే సర్వానుమతముగనడచుకొనుటకసాధ్యమైనప్పుడు, నీబోటిసామా
న్యునకుసాధ్యమా, కాదనుట. ఇతరమతస్థులేమేమో జెప్పుదురు, వారిక
నుగుణ్యముగ పోవుటయసాధ్యము. నీవువారిమాటలనువిని మనస్సునం
దు చపలత్వమును పూనకుము. నీవుచపలుడవుకావని దెలిసియేనీకు
బోధించితిని. నీవును దృఢమైనమనస్సుతోనుండుము. ౨౧౩.

కం॥ బలధనవిద్యలుదుష్టుల। కిలగలిగిననొరులనొంతురెం
తయుసీర్ష్యన్। బలధనవిద్యలుశిష్టుల। కిలగలిగిననొరులబ్రో
తురెంతో మోదమునఁ నీవిరెంటినెఱిగి మోదమున ♦ కలలో
ననైనదుష్టులచెంత జేరకు। మెలమిశిష్టులచెంతగలనైన వద
లకుమెంతో మోదమున♦నీవిరెంటినెఱిగిమోదమున॥ ౨౧౪॥

తా. శరీరసంపత్తియు, ధనమును, విద్యయును, ఈమూడునునొకా
నొకదుష్టునికి గలిగియుండెనేని వాడితరులను అసూయతోజూచుచు

నిందించుచుండును. శరీరధనవిద్యా బలములను నీ త్రివిధబలములును. నొకయోగ్యునికిఁ గలిగి యుండెనేని వాఁడుఇతరులకు మేలుచేయవల యుననుతలంపుతో వారిని గారాబముతోఁజూచును. నీవీరెండువిధము లవారిగుణములను బాగుగా నెఱిగి దుష్టులను నిరాకరించిశిష్టులతోడి సాంగత్యమును వదలకుము. నీకు కలయుండైనను దుష్టుల సంగతి వలదు. ౨౧౪.

కం॥ అందమగుస్వాతి వర్షపు । బిందువు లెందెందు బ
డునోపృథివీస్థలి ద । ద్బిందువులు పాధివశమున। జెందునుదగ
నామరూప చేష్టాదికముగు ♦ అట్ల నేర్పు చెందేవన్ని యును ♦ మం
దితోఁజతగూడి మాట్లాడినంతలో। సందుకేసహవాసమరయు
ముతోగువాని చేష్టారికముడ ♦ అట్లనేర్పు చెందేవన్ని యును॥ ౨౧౫॥

తా. స్వాతి కార్తెయుందలి వర్షమునంబడిన వానబిందువులు, అవిపడునట్టి స్థలములయొక్క గుణదోషములనుబట్టితాము వివిధరూపనామముల చేతం బరగును వర్షబిందువు లన్నియునొకేవిధముగానే యుండును. పడునట్టి స్థలులు [అనగానున్ని చక్కపఱుపబడిన నేలలు] మాత్రము వేరు. స్థలులు వర్షబిందువుల కుపాధి ఎంతచోటునందు తాముండునో, అంతచోటునందుండుగల తనకన్న భిన్నములైన వస్తువులను చూపించి తానుండునది ఉపాధియన బడును. అట్లెనీవును దుర్జనులతోఁ కేరిన యెడల నీవును దుష్టుడనగుదువు. సజ్జనులతో మైత్రిసంపాదించినయెడల శిష్టుడగుదువు. ౨౧౬.

కం॥ జారులకులోకులందఱు । జారులవలె దోచఁబడుటస
హజగుణంబా । చోరులకు సకలజనములు । చోరకులని మదికిఁ
దోచు చునికిసహజముగా♦ యట్లనదుష్టాత్మునికిసహజముగా♦
సారము లేనిసంసారాబ్ధిని దాటించు। వారిని దమవంటివారని
గనుటెట్లుడునికి సహజముగా ♦ యట్లన దుష్టాత్మునికి స
హజముగా। ౨౧౭॥

తా. విటులులోకమంతయు తమవంటిజారులేయని యెంతురు. దొంగలు ప్రపంచమునందుండువారందరు దొంగలేయని యెంతురు. ఇదిసహజమేను. దుష్టాత్ముడైనవాడు. నిస్సారమైనట్టిసంసారదుఃఖసాగర

మును దాటింపఁ జేర్చిన సద్గురుని కూడ తనవంటి దుష్టాత్మునిగా నెంచును.

కం॥ బయలెఱుకలు శిష్యునకున్ । దయతో గురుఁ డెఱుఁగఁ జే
సి తరువాత ననుసం । దియమేమి లేక యెఱుకను । నయమున వి
డిపించు గురుఁడు నయశాలి గాఁడా ◆ నీ మదికిది నాటునా లేదా ◆ భ
యభక్తి గురుసార్వభౌముని సేవ ని। శ్చయముగఁ జేసితె జయ
మందెదవు గురుఁడు నయశాలి గాఁడా ◆ నీ మదికిది నాటునా లేదా॥

తా. శిష్యునకు గురువు పరిపూర్ణ మెఱుకల రెంటిని విశదపఱచి, సందేహములెల్ల బాపి, లేని యెఱుకను విడిపింపఁజేసిన యెడల ఆగురువు బుద్ధిమంతుఁడు గాఁడా, నే జెప్పునది నీకు బాగుగా దెలియుచున్నదా లేదా. భయభక్తులతో గురువే సర్వమని నమ్మియుండిన యెడల నీకు విజయమగును. ౨౧౭.

కం॥ పదిరెండక్షరములుగల । సదమల మంత్రార్థ మెఱిఁగి
సద్గురుకృపచే। బదియారక్షరములుగల। యది యెట్టిదో దెలి
సెనే నిజతఁడే సద్గురుఁడు ◆ ఈ రెండెఱిఁగినతఁడే ధీవరుఁడు ◆ మొదటి
ది పరిపూర్ణమును దెల్పు నెఱుక నుదదనంతర ప్రబోధను జేయుని
వు దెలియు మతఁడే సద్గురుఁడు ◆ ఈ రెండెఱిఁగినతఁడే ధీవరుఁడు ॥౨౧౮॥

తా. పది రెండక్షరములతో గూడిన నిర్మలమైన మంత్రమును శ్రీగురుకటాక్షముచే నెఱిఁగి పదునారక్షరములతో గూడిన మంత్రము నెవఁడైతే నెఱుఁగునో వాఁడే జ్ఞాని వాఁడే సద్గురుఁడు. మొదటిదైన ద్వాదశాక్షరి పరిపూర్ణమును గురించి దెలియఁజెప్పును. రెండవదైన షోడశాక్షరి తరువాత జేయవలసిన కార్యమును జెప్పును. అనగా యెఱుకను గురించి జెప్పును. ఈ రెంటిని దెలిసినవాఁడే ధీవరుఁడు అనగా బుద్ధిమంతుఁడు॥

కం॥ ఆమంత్రయుగము దెల్పెద । నేమమ్ముతోఁ దలఁచు
ము తప్పిబట్టబయల్। ఏమియు లేదని బలికిన । నీమంత్రమాహాత్త్వ
మూలమిం కొకటి వినుము◆ ఎప్పుడు నోట నిది మఱవక కనుమా
ఈమూలము లేని గుర్తెఱుఁగ నశరీరము । ఏమి లేదనియందు నిది
నా పశ్చాక్షరి యుండగా శివరూపము ◆ ఎప్పుడు నోరందగ్గ మఱువక
కనుము ॥ ౨౧౯ ॥

తా. ఆమంత్రములజంటను నేను వర్ణించెదను వినుము. మొదటిది

(అంతయూబట్టబయల్ ఏమియులేదు) అనునది అనగా సర్వమును పరిపూర్ణము. దీనినిమించినవస్తువు వేరేదియు లేదు. దీనినినియమముతో తలచుము. రెండవ మూలమంత్రమేమియన (ఈమూలము లేనిగుర్తెఱిగేశరీరము ఏమి] షోడశాక్షరి. శరీరమంతయు నబద్ధమనియనుట. ఈమంత్రద్వయమును నీవు మఱువకుము. ౨౧౯.

కం॥ తొలిమంత్రపదతెక్కడ|గలదోయని వెదుక నేలకలదం
తట నా| వలమంత్రపదతెక్కడ| గలదోయనిచూడ నేలకా
దా చూచేది ♦ వినేదయు నేదితినేది♦ అలతొలుత దానినివలో
కనముచేసి| కలకాలమెఱుకను గలదానివిడు మెఱుకే కాదా చూ
చేది వినేది యనేదితినేది॥ ౨౨౦॥

తా. మొదటిమంత్రమునందు చెప్పబడిన దానిమార్గమును యెక్కడనోయని విచారింపనేల. అది(బయలు) అంతటనునిండియున్నది, రెండవ మంత్రమునందు ప్రతిపాదింపబడిన దాని (అనగా యెఱుక యొక్క)మార్గమెద్దియని యడుగవలయునా అదియేకదా సర్వమును చూచునదియు వినునదియు, మాటలాడునదియు, తినునదియును. నీవు మొదటిమంత్రమునందు ప్రతిపాదింపబడియుండు దానినెఱిగి, రెండవమంత్రమునందలి దానివిడిచిపెట్టుము. అనగా పరిపూర్ణమునుగ్రహించి యెఱుకను త్యజింపుము. ౨౨౧.

కం॥ ఇదితప్పనేమిలేదని | మొదటిది మొఱపెట్టుచుండు
మదమునవినుమీ| యిదియేమి లేదుపొమ్మని| వదలక రెండవది
తెన్ప వదరుచుండునురా♦బయలెఱుకలు ఇదినిశ్చయమురా♦అ
దిగానసీరెంటి నరసినీవిస్పాడు| విదితముగ నెఱుకను విడురమం
త్రమిట్టు వదరుచుండునురా ♦ బయలెఱుకలు ఇదినిశ్చ య
మురా॥ ౨౨౨॥

తా. మొదటిమంత్రమైనద్వాదశాక్షరిపరిపూర్ణముతప్పనింకే దియు లేదని మొఱపెట్టుచుండును. రెండవదియో ఎఱుక లేనే లేదని చెప్పుచుండును. పరిపూర్ణ మెఱుకల స్థితి యిదియేయని తెలియుము. కావున నీవిప్పుడు రెంటిని గుర్తెఱిగి, యెఱుకను త్యజింపుము. ౨౨౩.

కం॥ పరిపూర్ణ మిదిగోయిదిగో| యెఱుక ... జూపించి లే

నిమొకను లేదం। చెఱంగించిన గురుండే సరి। యెఱుకను నిల్పెటిగురుం డెందుకోయన్నా ♦ తద్బోధనీ కెందుకోయన్నా ♦ శరణన్న వారి మస్తకమందుం జెయివెట్టి । తిరముగ నెఱుకను దీసి వేయుని వాండెందు కోయన్నా ♦ తద్బోధ నీకెందుకో యన్నా॥ ౨౨౨॥

తా. పరిపూర్ణమును. ఎఱుకయొక్క సాహాయ్యము చేతం జూపించి లేని యెఱుకను నశింప జేయువాడే గురువు. ఎఱుకను పోగొట్ట జాలని మాంత్రపుగురువు కాడు. అట్టివాని బోధయు సద్బోధ కాజాలదు. నీకట్టి గురువును, అట్టిబోధయు వలదు. శరణుజొచ్చినవానిని శిరమున చేయుంచి అనగా నాదరముతో ఎఱుకనుండి విడిపించువాడే గురువని నమ్ముము. అట్లు కానివాడు నిరర్థకుడు. ౨౨౨.

కం॥ పరిపూర్ణ బోధనెఱుంగని। గురుశిష్యులు బోధకాఅ కుంగోరంబనిపడె । గురువర్యుం డొకని మఱలను। హరువర మునంబుట్టి నట్టియా శిఖండికిని ♦ సతియైనట్టి యబలతండ్రికిని ♦ వమలసిద్ధుల్నిం దేవలయు నీయల్లుండు నేను। వరియింతుమని చెప్పి వరుసపంపిన యట్టులా శిఖండికిని ♦ సతియైనట్టి యబల తండ్రికిని ॥ ౨౨౩॥

తా. తొల్లి మహేశ్వర ప్రసాదమున ద్రుపదేశ్వరుడు శిఖండి యనునొక కూతుంగనియె. ఆబిడ్డ పురుషరూపమును చెందునని వరము గావున నాశిశువుయొక్క స్త్రీత్వమును గోప్యముగానుంచి యెల్లరకును పురుషశిశువేయని వెల్లడి చేసిరి వివాహకాలము సన్నమైనందున శాలుని తీసికొనిపోక నే యొక చంద్రాయుధమునకు కాశీరాజుకూతును పరిణయము జేసిరి. కొద్దిదినంబులకా కాశీరాజతనూజయు, భర్తయు తనవంటి స్త్రీయేయని దెలిసికొని తనతండ్రికి యీలాగు వర్తమానమంపెను నాకును నీయల్లునకును నిరువురు పురుషులను వెంటదీసికొని రమ్మని వ్రాసెను. ఇంతలగా రాజాగ్రహించి సేనాపరివారములతో ద్రుపదదేశముపై దండెత్తెను శిఖండియు భయకంపితుడై యడవికి పారిపోయి, అక్కడనొక యక్షుండగుచు, యాతని పురుషత్వమును దానుగ్రహించి తన స్త్రీత్వమును నాతనికిచ్చియుంపెను. అటుల పురుషాకారముతో నామగువను

యథావిధిం జేపట్టి సుఖంబుననుండెను ఇతడే భీష్మునివధియించినవాడు ఎటులనైతే. పురుషత్వములేని శిఖండియు, భార్యయు, పురుషుని గోరి రో, అట్లె పరిపూర్ణ జ్ఞానము లేని గురుశిష్యులిద్దరును మఱియొక గురు నొద్దకుంబోయి పరిపూర్ణమును దెలిసికొనవలయును. ౨౨౩.

కం॥ పరిపూర్ణ బోధ నెఱిఁగిన। గురువరుచే బోధగొనిన గొ
ప్పఫలంబా। బరిపూర్ణ బోధ నెఱుఁగని। గురువుచే బోధగొని
నగొప్పఫలమానా♦అదియెట్లన్న గూడిరతిలోనఁ♦ బురుషుని
చేసంతు పొలఁతినడయునుబడయుఁ। దరమానెవారికిఁ దమ
వంటివారిచే గొప్ప ఫలమానా ♦ అదియెట్లన్నఁ గూడిర
తిలోన॥ ౨౨౪॥

తా. పరిపూర్ణము నెఱిగిన గురునొద్ద దీనిందెలిసికొన గొప్ప ఫలమిచ్చునుగాని, అచలబోధను దెలియనివానివద్ద నుపదేశము జెంది నయెడలఫలమిచ్చునా, ఇవ్వజాలదు. అదియెట్లనగా, స్త్రీపురుషులిద్దరు సంభోగించినయెడల శిశువుల బడయవచ్చునుగాని, ఒకేజాతివారు అనగా పురుషులతోడ పురుషులును, స్త్రీలతో స్త్రీలును సంభోగించినబిడ్డలు కలుగునా కలుగనేరదు. పరిపూర్ణబోధ తెలియని యితర మతస్థుల వలనయెఱుకపోజాలదు. కావునపరిపూర్ణము నెఱిగినగురువు నేసంపాదించుకొనుము. ౨౨౪.

కం॥ దృష్టాంతము దొఱకెనునీ। యోష్ఠము గదలించఁగా
నెనిజకల్లనుచుᱼ। దృష్టాంత మడుగబోధకు। స్పష్టముగాగప్పూ
రముదీపముఁ జూపరోయి ♦ యీ యుక్తిలోపముఁ జేయకో
యి ♦ తుష్టినొందెదరిట్లుతోచి చెప్పితిగాని। శ్రేష్టమిాబోధచే
కొన్న వారికి దీపము జూపవ్రాయి ♦ యీ యుక్తిలోపము
జేయకోయి॥ ౨౨౫॥

తా. ఈబోధనీనోటనుండిజాఱగానే యెవరేనియుదృష్టాంతము లడిగినచో వారికి కప్పూరమును ప్రజ్వలింపజేసి దృష్టాంతముగాజూపుము. ఇట్లుచేయుటకు వెనుకదీయకుము. ఎటులనైతే ప్రకాశించు కర్పూరమెదుట నన్నియు స్పష్టముగా తెలియునో అట్లు పరిపూర్ణజ్ఞానమను వెలుతురియందు అన్నియు స్పష్టముగా దెలియును. ఈ దృ

ష్టాంతమును జూపిన యెడల జనులు తృప్తినొందుదురు. కావుననే నిట్లు జెప్పితిని. ౨౨౫.

కం॥ ఎఱుక భ్రమగల్గుశిష్యుని । పరితాపము మాన్పనట్టి
పండితు డితడే। గురువరుడుగాని గురువులె। గురువులమని పొట్ట
కొఱకు గొణగేవారెల్ల ♦ వారికిబోధ దెలియుటకల్ల ♦ పరిపూ
ర్ణమునలేని యెఱుక నేర్పడ దెలిపి। యెఱుకనువిడిపించ నెఱుగ
క గురువులైగొనిగే వారెల్ల ♦ వారికిబోధదెలియుటకల్ల॥ ౨౨౬॥

తా. ఎఱుక యొక్క భ్రమను జెందియున్న శిష్యునిదుఃఖమునుమాన్పవాడె గురువు తక్కినవారు గురువులుగారు వారు ఉదరపోషణార్థము కొఱకు గొణగువారని దెలియుము. పరిపూర్ణముగందు లేనటువంటి యెఱుకను చూపి దానినిపోగొట్టజాలనివారుగురువులుగారు. వారుమోసగాండ్రని దెలియుము. ౨౨౬.

కం॥ గురువు శుశ్రూష యొనర్చుట । నెరిగించెద నెట్టులని
యనేర్పడవినుమీ । యనులిష్టదైవమునకుం । బరిచర్యయొనర్చు
నట్లు భక్తింజేయుమనను ♦ గురుమూర్తి కత్యుక్తింజేయుదుతను ♦ ని
రతమరమరలేకనిపుసల్పితి వేసి। గురుబోధ మెఱుగుసద్గురునిచే దె
లిసేవ భక్తింజేయుదుతను ♦ గురుమూర్తి కత్యుక్తింజేయుదుతను॥ ౨౨౭॥

తా. గురునికి శుశ్రూష చేయుపద్ధతిని దెలిపెదను వినుము. ఇష్టదైవములకు నేలాగున నైతే ధూపదీపనైవేద్యములర్పించి పూజయొనర్తుమో: అట్లె మనస్సునసంశయములుంచుకొనక గురుని అర్చించెనేని పరిపూర్ణముయొక్క పరమరహస్యమును శిష్యుడు తెలిసికొనును. ౨౨౭.

కం॥ తనుమనధనములుగురునకు। వినయంబున ధారవోసి వే
డ్కగురునిచే। ననువైనబోధవడసిన। ఘనమతిమంతునకుసాటి
గలరాయీభువిని ♦ లోకులు। మ్రొక్కవలదా తాముపిని ♦ తాను
నితరులని తాననక యేమాట। వినక పరిపూర్ణతదనకు వారికిసాటిగ
లరాయీభువిని ♦ లోకులు మ్రొక్కవలదా తాము విని॥ ౨౨౮॥

తా. గురునికి, ఆత్మార్పణంబును ధనార్పణంబును, భక్తిం జేసి యాతనివలన బోధనందిన మహాత్మునకు సాటియెవ్వరును లేరు అట్టి వానిని జూచినప్పుడు వానికందరును నమస్కారముచేయవలయును నే

ను నీవుఅను భేదము దెలియునట్టియు మాట్లాడనట్టియు విననట్టియు, అనగా వృత్తిరహితమైనట్టియు. నెవ్వరును సాటిలేదని దెలియుము. ౧౨౮.

కం॥ జలమునెడఁ బాయనోల్లని। జలచరముల దీవిపూని సచ్ఛిష్యుఁడుహృ। జ్జలజంబను పీఠముపై। నిలిపితరము మానిగురుని నేగొల్చుసుమ్మీ॥ తదుక్తులే నే దలచునమ్మీ॥ కలకాలమిారీతిగ డపుచు నే। ప్రాప్తం తలిదండ్రి దొర దాత దైవమను చుగురువునే గొల్చుసుమ్మీ॥ తదుక్తుల నేదలఁచునమ్మీ॥ ౧౨౯॥

తా. నీటిని విడిచి వెలుపలరానిష్టపడు మత్స్యాదిజలజంతువు లవలె శిష్యుడు తనహృదయకమలమునం దెప్పుడును గురురూపము నే ధ్యానించుచుండునుగాని యితరమైనసాటిపై మనస్సును పోనివ్వడు. గురువాక్యములను సదా తలచుచుండును. తన జీవితకాలమంతయు నీలాగుననే చేయుచుండును గురువునే తలిదండ్రులనుగాను దొరగాను దైవముగాను భావించుచుండును. ౧౨౯.

కం॥ సతిపొరుగూరికిపోయిన। పతిరాకడగోరినట్లు భావము లోనన్। మతిమంతుఁడు సచ్ఛిష్యుఁడు। సతతము గురు రాకగోరు సత్యము వినరా॥ వాసితోటిసాటెవ్వరనరా॥ హితుని రాకడకు స్నేహితుఁడు గోరినయట్లు। అతిదరిద్రుఁడు ద్రవ్యతతిని గోరినయట్లు సత్యము వినరా॥ వానితోటిసాటెవ్వరనరా॥ ౧౩౦॥

తా. పరదేశంబునకుంబోయిన భర్తరాకకు భార్య యేలాగు నెదురుచూచుచుండునో, మిత్రుని రాకకు నేలాగు నెదురుజూతురో దరిద్రుండైనవాడు ధనప్రాప్తిని యేలాగు నెదురుజూచునోఅట్లె. మంచిశిష్యుడు తనగురుని రాక కెదురుజూచుచుండును. అట్టిశిష్యుని సమానులీలోకమున లేరు. ఇది నిజమైనమాట. దీనినినమ్ముము. ౧౩౦.

కం॥ అతివలరతిచతురతలా। యతిలచేవారితండ్రులరయ రనుచుఁద। శ్రుతులరయ నేర్పరట్లనె। మతిమంతుఁడు గురుని బోధ మానినఁగాని॥ తద్బోధతా మానఁడుపూని॥ అతిదరిద్రుని చే విద్యార్జనాఘనుఁడు। చతురుని విత్తమార్జించిన తంతులు మానినఁ గాని॥ తద్బోధతా మానఁడుపూని॥ ౧౩౧॥

తా. స్త్రీలచాతుర్యమును వారితండ్రులు తెలియజాలరు. వారి

పతులు తమభార్యలు తెలుపకయే వారి చాతుర్యములను దెలిసికొం దురు. అటులనే బుద్ధిమంతుడైనశిష్యుడు తనగురుడు చెప్పకయే బోధను దెలిసికొనును. దరిద్రుడు తనయొద్ద విద్య నేర్చుకొనుటకు వచ్చిన ధనవంతునియొద్ద క్రమేణ ధనములాగునట్లు బుద్ధిమంతుడైన శిష్యుడు గురునియొద్దనుండి క్రమేణ బోధను దెలిసికొనును. ౨౩౧.

కం॥ పరిపూర్ణబోధ దెల్పెడు। పరియంతము శేవ జేసి బహు
నమ్మికగా గురుమూర్తికి దరువాతను ! మరికన్నుల గనని వాని
మార్గము ఛీఛీ తలచరాదా మాటలు ఛీఛీ ♦ గురువాజ్ఞవినని దేగు
రువై శిష్యులఁ గూర్చి। గురుబోధ దెల్పెడు గురువంచ కునియొ
క్క మార్గము ఛీఛీ ♦ తలఁచగా దా మాటను ఛీఛీ॥ ౨౩౨॥

తా. పరిపూర్ణమును గురుడు తనకు దెలియ జెప్పునంతవఱకు వా తనికి శుశ్రూషాదులొనర్చి. బోధను దెలిసికొనిన పిమ్మట గురునికంట బడని శిష్యుడు శిష్యుడు కాడు. వాడు ద్రోహి, వానినమ్మకుము. వానిని గుఱించి తలచిన గూడ పాపము సంభవించును. గురునియనుమతిం బడయకయే. తానును కొందఱు శిష్యులను గూర్చుకొని వారికుపదేశము జేసెడు వేషధారిని నమ్మకుము. వాడు మోసగాడు. టక్కరి. ౨౩౨.

కం॥ తనశిష్యులు విసతనునతి। వినయంబున గొలుచు కొఱకు
వినుతులొనర్చు ౯ । దన గురువును గురునింటికిఁ । జను దెంచినఁ
జూచి శుశ్రూషతానొనర్పండు ♦ లేమినిఁ దెలిపి చనుమను
చుండు ♦ వినుము కుత్సితశిష్యాగ్రణివీడు వీఁడెల్లు । ఘనబో
ధోక్తస్థితిఁ గనునో గురునకు శుశ్రూషతగ నొనర్పండు ♦ లే
మిని దెల్పి చనుమనుచుండు॥ ౨౩౩॥

తా. కొందఱు, తమశిష్యులు తమ్ముగొప్పవారని యెంచి తమ్ము పొగడి ఱ సేవించుటకొరకై తమగురువుల మహాత్మ్యంబును తమశిష్యులయెదుట కీర్తింపుచుందురు. అట్టివారలు తమగురువు లే తమయింటికి వచ్చినపుడు వారలను సరిగా నాదరింపరు. అతనికి శుశ్రూషాదులు సరిగా చేయరు. అతనితో తమదారిద్ర్యమును దెల్పుకొని వానిని అంపించివేయుదురు. ఇటువంటివారికి పరిపూర్ణజ్ఞానమే లాగు కలుగునో ఆలోచింపుడు. ౨౩౩.

కం॥ కుటిలాత్ముడైన శిష్యుం। డిటువలెదా బల్కు-గురుడు
నింటికిరాగా। నెటుబోవుచుండిరాకో। యిటకిక దర్శనము మ
ళ్ళియెప్పుడయ్యెనో♦ యెవరికి దెలియునెప్పుడేమౌనో♦ యెటు
దోచదేమైనని త్తనుంచనుకొంటె। తటుకున నొక రాగిదుడ్డయి
నలేదిపు డెప్పుడయ్యెనో♦ యెవరికిదెలియునెప్పుడేమౌనో॥ ౨౩౪॥

తా. కుటిలుండైనశిష్యుడుతనగురునింటికివచ్చినపుడు వానితో
నిట్లని చెప్పును అయ్యావిూరెక్కడికి బోవుచున్నారో మాకుదర్శనమి
చ్చితిరి.ఇంక యెప్పుడు దర్శనమిత్తురో తెలియదు. రాబోవు సంగతు
లలో నేవియెప్పుడెప్పుడు జరుగునో యెవ్వరికిని తెలియదు. తమకే
మైనను కానుక సమర్పించు కొందామంటే నాదగ్గిర నొకరాగి కా
సైనను లేదు. నాకేమియు దోచ లేదు. ౨౩౪.

కం॥ జపములు తపములు సలుపుచు। విపరీతస్మరణ జేయు వే
దాంతార్థం। బపరిమితంబుగ జెప్పును। గపటాత్ముడు శిష్యకో
టిగని మెచ్చుకొఱకు ♦ మెచ్చిద్రవ్యమును నిచ్చుకొఱకు♦ అప
కీర్తిసేతల కమరినట్లగుపడి। యుపముచే బ్రతుకుచునుండులో
కులు తన్ను గనిమెచ్చుకొఱకు ♦ మెచ్చి ద్రవ్యమును నిచ్చు
కొఱకు. ౨౩౫॥

తా. కపటాత్ముండైన శిష్యుడు యెల్లప్పుడునుజపతపములు సే
యుచుండును. ఎదియోఒకస్మరణ జేయుచుండును. ఎప్పుడుజూచినను
వేదాంతము మాట్లాడుచుండును.ఇదియంతయు జేయుటపరమార్థము
కొఱకుగాదు. తన్ను తనశిష్యులుచూచి మెచ్చుటకొఱకును తనకు బ
హుమతు లందరునిచ్చుటకొఱకును యీవిధమున జేయును. ఈబ్రతు
కు మిగుల నీచమైనది. ౨౩౫.

కం॥ గురుమూర్తి కెదురహంకృతి। దొరకొన్నను దొంగ
త్రోవద్రొక్కిన చెవులం। గురునింద వినిన జేసిన। నరునకు బరిపూ
ర్ణబోధ నలవియె తెలియ♦ గూడదు వాని దెలియకకలియ ♦
గురుడు దెలిసిన పుస్తకరీతిచే బూర్ణ। మరసితినని యెంతో ము
రిసిన గురుబోధ నలవియె తెలియ ♦ గూడదు వాని దెలియ
కకలియ॥ ౨౩౬॥

తా. గురుని యెదుట నహంకారము జెందిన వాడును, తప్పుద్రోవలయందు బోవువాడును, గురునిందనువిన్న వాడును, గురునినిందించు వాడును, పరిపూర్ణబోధను దెలియలేరు అట్టివానితో సహవాసము జేయకూడదు. గురునికి దెలిసిన పరిపూర్ణమును దెలుపు నచలగ్రంథముచే నేను పరిపూర్ణమును దెలిసికొంటినని వాడెంత చెప్పినను వానికి బోధ కలుగనేరదు. ౨౩౬.

కం॥ నాలుగుశుశ్రూషణములు । లోలతగావించుకొనుచు
లోకాతీతం । బాలోకించియుగురుచే । నీలోకముజోలివిడువు
మింతేచాలన్నా ♦ నీతో గూడ నిదిమఱువకన్నా ♦ కీలు దెలియ
నిచదువుచాలాచదివెందుకు। చాలించునీవిట్టికీలు దెలిసితివేని
నింతే చాలన్నా ♦ నీతో గూడ నిదిమఱువకన్నా ॥ ౨౩౭॥

తా. గురునకు నాలుగువిధములైన యర్పణములు సేయవలయును. అవి యెవ్వియనగా. తన్వర్పణము, మనోర్పణము, ధనార్పణము, వచనార్పణము. తన్వర్పణమనగా గురునకు చరణసంవాహనాది శుశ్రూషలచేయుట మనోర్పణమనగా గురువునందు దోషబుద్ధియుంచక పూజ్యబుద్ధియెనుంచుట, ధనార్పణమనగా, గురువు గృహస్థులైన పక్షమున భార్యాది సకలధనములను నాతని వశము జేయుటలేక గురువు త్యాగియైన పక్షమున ధనమునంతయు త్యజించి గురుశరణ పొందుట వచనార్పణములనగా గురునిస్తుతించి తనదీనతను దోపజేయుట. ఇట్టి చతుర్విధశుశ్రూషలచే గురుని సంతోషింపజేయుచుండుము. అన్నిటిని త్యాగముచేసి గురువాక్యమే శరణమని నమ్మియాతనినాశ్రయింపుము దీనిని మఱువకుము. ఈకీలును నెఱుగజేయజాలని చదువు నిరర్థకములు నీకికీలు దెలిసినయెడల చాలును అదినిన్ను కడతేర్చును. ౨౩౭.

కం॥ దేశికుని చరణతీర్థము । కాశీ గంగయని గురుని గను
గొన్ననువి। శ్వేశుండని తనకును నుప దేశంబొనరించునట్టి దే
తారకమని ♦ మనసందు దానె తీరుగని ♦ యే సీమయందున్నగా
శ్రీప్రయాగరా। మేశుని పురమై ప్రకాశించునా సీమ యదే
తారకమని ♦ మనసందుదానీ తీరుగని॥ ౨౩౮॥

తా. గురుని పాదజలములను కాశీగంగాజలములుగాను, గురువును

కాశీవిశ్వేశ్వరుడేయనియు. అతనుపదేశించుబోధయే తారకమంత్రమనియు మనస్సునందు భావింపవలయును. అతనుపదేశముచేయుప్రదేశము కాశీరామేశ్వరాది పుణ్యక్షేత్రములకు సమానముగా నెంచవలయును. ౨౩౮.

కం॥ గురుచరణజలముగోదా। వరియని గురుమూర్తిరా
మభద్రుండనితత్పురమును భద్రాచలమని। గురుమంత్రమె
తారకమని గుఱిగల్గినట్టి ♦ తిరిగిరాని ముక్తిగెలిగినట్టి ♦ గురువు
న్నచోటె సుందరమైన శ్రీశేష। గిరిరంగనాయక పురమనద
గియుండుగుఱిగల్గినట్టి। తిరిగిరాని ముక్తిగెలిగినట్టి॥ ౨౩౯॥

తా. గురుని పాదోదకమే సప్తగోదావరంబనియు, శ్రీగురువు రామచంద్ర స్వరూపుడేయనియు, ఆతడుండు పట్టణంబు భద్రాద్రినాథుని వాసస్థానంబైన భద్రాచలంబేయనియు. ఆతనుపదేశముజేయుమంత్రము తారకమంత్రమనియు నెమ్మనంబున నెంచియుండు శిష్యావతంసుడు, భవనాశరహితంబైన పరిపూర్ణంబును జెందును శ్రీగురునివాసస్థానము, రంగనాథువాసస్థానమైన శ్రీరంగ పట్టణమునకు సమానమని చెప్పుదురు. ౨౩౯.

కం॥ గురుడునరుడంచు దలచిన। గురుమంత్రము మరచి
యున్న గురుపుత్రులనా। దరణసేయొనర్చకయుండిన। గురువు
ను విడనాడి రెండోగురుని జేరినను ♦ సద్గురునిబోధ నెఱిగిదూఱి
నను ♦ యెఱుక మహాత్మ్యము నెఱిగిన యిటువంటి నరునకుద
ప్పదు నరకముమఱియొక్క గురునిజేరినను ♦ సద్గురుబోధ
నెఱిగి దూఱినను॥ ౨౪౦॥

తా. శ్రీగురుని నరసామాన్యుగా భావించినను. గురువుచే దెలియబడ్డమంత్రమును మఱచినను. గురుసంతానమును అనాదరణ జేసినను ఒకగురుని వదలిపెట్టి మఱియొకగురుని నాశ్రయించినను, గురుబోధను కావలయునని నిందించినను, ఎఱుక నేనిజమని నమ్మిదానియందనురక్తుడై యుండినను, పైజెప్పినవాటిలో దేని జేసినను ఘోరనరకవాసము శిష్యునకు తప్పదు. ౨౪౦.

కం॥ జ్ఞానవైరాగ్య భక్తస। మానసదీక్షాన దేవమంత్రిప

తనత । ధ్యానమభి మంత్రములుపర । మానని యతిగోరినట్టి
మనుజ సంఘముకు♦బోధను దెల్పు మనినవారలకుఁ ♦ దాను
బోధించుట తగదుబోధించినఁ। దానునేనను భ్రాంతి తొలఁగు
టెలాగనిన మనుజ సంఘముకు ♦ బోధను దెల్పు మనిన
వారలకు॥ ౨౮౧॥

తా. కర్మభక్తి జ్ఞానమార్గములయందును వైరాగ్యాదుల యందును గంగాదిపుణ్యనదులయందు స్నానమాచరించుట యందును, పంచాక్షర్యాది దేహిలోపాసనల యందును. ధ్యానమునందును, మంత్రములయందును, నమ్మకము కలిగి ఇవియెల్లను పరమార్థసాధకములనియెంచువారలకు, వారెన్ని మాటలు దెలుపమని వేడినను నీబోధను దెలుపకుము. అట్లువారికి తెలిపిననుకూడ వారికి నేను నీవు అనుభేదబుద్ధివదలనేరదు. వారాభ్రాంతియందేయుందురు. ౨౮౧.

కం॥ ఇంగితము నెఱిఁగిసద్గురు। పుంగవుచేనరుఁడు భక్తిము
క్తిక్రియలట। సంగాసంగము వెడలిన। శృంగారమె వానిచే
ష్టచూచువారలకు♦వాఁడున్నట్లు తోఁచువారలకు ♦ మంగళ
సూత్రమెభృంగి శృంగారమో। శృంగారవతికి నాశృంగార వ
తికిట్లుచూచువారలకు♦ వాఁడున్నట్లుతోఁచువారలకు॥ ౨౮౨॥

తా. జ్ఞానియైన శ్రీగురునికటాక్షముచే, భక్తిముక్తిక్రియల, చేరికయును. చేరకయుండుటయును రెండునువిడిచిపెట్టినవానిచేష్టలన్నియు చూచుటకు వింతలుగా నుండును. మానినియైనపతివ్రతకు మంగళసూత్రమేలాగు ప్రధానభూషణముగానుండునో అట్లేపురుషులకు పరిపూర్ణజ్ఞానమేయుత్తమభూషణములు. ౨౮౨.

కం॥ జనులందఱు గురుబోధను।గనిరాజనులందు నేనుగలి
యకయున్న।న్నను మన్నింతు రెవారని। మనసునం దలపోయ
బోధమర్మ మబ్బునా ♦ అబ్బినవారి ధర్మమబ్బునా♦జననమ
రణములేని ఘనమైనత్రోవనే।గనన్నైతినీబోధ గనకున్న యీ
బోధ మర్మమబ్బునా♦ అబ్బినవారి ధర్మమబ్బునా। ౨౮౩॥

తా. సత్పురుషులందురునుపరిపూర్ణబోధను గలిగియుండగానే సుమాత్రమువారితోగలియకుండినపక్షమున బాగుండునాయనియెంచి

పరిపూర్ణజ్ఞులతో నెవ్వఁడేనితానును జేరనేని వానికాబోధయొక్క మర్మములు తెలియునా. అనగా తెలియదు. అటుల దెలిసినను వారియొక్క పుణ్యమువంటి పుణ్యమితనికి రాజాలదు. భవనాశరహితమైన పరిపూర్ణబోధ దెలియనివారికి దానిమర్మ ధర్మములు దెలియ నేరవు. ౨౪౩.

కం॥ హృదయ గ్రంధీవిడుటకై। సదయతనీబోధ దెల్పఁజన
దాగురుఁడై । వదలకచిత్తము లోపలఁ। బదయుగములు ద
లఁపవలదె భక్తుఁడైనపుడు ♦ భ్రాంతి రహితా సక్తుఁ డైనపు
డు ♦ కుదురవి వీరెండుగురుశిష్యులకుఁగాక। కదలిక లేనట్టిఘ
నబోధో క్తస్థితి భక్తుఁడైనపుడు ♦ భ్రాంతి రహితా సక్తుఁ
డై నపుడు॥ ౨౪౪॥

తా. శిష్యా, హృదయమునందలిముడివీడునట్లు అనగా నెల్ల సందేహములుదీరునట్లు గురువైనవాడు దయతో నుపదేశము చేయవలయును. శిష్యుడైనవాడు తానును, శ్రీగురు చరణారవిందంబులకు మనస్సునందెల్లప్పుడును తలచుచుండవలయును. గురునియందు భక్తిగలవాడైన పక్షమునను భ్రాంతులన్నియుపోవలయునను నిష్టమున్నయెడలను శిష్యుడాలాగు గురునిదలంచుట కర్తవ్యముకాదా. గురువుతానాలాగు సందేహములు వీడునట్లుపదేశముచేయకపోయినను శిష్యుడాలాగు గురునిసేవించకపోయినను. పరిపూర్ణజ్ఞానము యుక్తమైనవిధమందు దెలియ నేరదు. ౨౪౪.

కం॥ గురుఁడాసవదలకుండిన। మఱిశిష్యుఁడుద్రవ్యలోభమ
ఘ్నుండైనక్ । మరియాద దక్కిరువుర। కెఱఁగుండుము వీ
రలతి హీనులోయన్నా ♦ గట్టిగదురభి మానులోయన్నా ♦ గు
రుఁడుశిష్యునిఁగన్న కొడుకుగాఁగనకున్న। గురునిపై శిష్యుడాగు
ఱి నిల్పకుండిన హీనులోయన్నా ♦ గట్టిగా దురభిమాను
లోయన్నా॥ ౨౪౫॥

తా. గురుడు అత్యాశగలవాడుగానుండినను శిష్యుడు అమితలోభిగానుండినను, గురుశిష్యులకిద్దరికిపొందుగలుగ నేరదు ఇట్టివారిని హీనులనుగా నెఱుగుము. వీరుదురభిమానులు. గురుడుశిష్యునిపై పుత్రవాత్సల్యముంపకున్నను, శిష్యుడుగురుని జనకునిగాభావింపకున్నను వారి

ద్ధరికి పొందుకలుగ నేరదు వారు నీచులు. ౨౪౫.

కం॥ గురుగురు బోధలచేతను। బరిపూర్ణం బెఱిఁగి యెఱుక వదలినయతని । గురుతెలుఁగ నరులశక్యము । యెఱిఁగిన నరులట్టి బోధ నెఱిఁగెదరో యన్న ♦ దా రెఱిఁగిన మఱుగుండ దన్న ♦ చిఱుత పాపనిరీతి మఱి పిశాచము భాతిఁ దిరుగుచు నుండు వెక్కలిమాడ్కి గురుఁడెల్లెఱిఁగెదరో యన్న ♦ దారెఱిఁగిన మఱుగుండదన్న ॥ ౨౪౬॥

తా. పరిపూర్ణబోధను గురునిచే గ్రహించి. పరిపూర్ణము నెఱిగి యెఱుకను త్యజించిన మహాత్ముని దెలిసికొనుట యసాధ్యము. అట్టి మహాత్ములను దెలిసికొనను వారిబోధను దెలిసికొనుట సాధ్యము కాదు అట్లు యెఱిగిన పక్షమున వారికేలాటి సందేహములును ఉండవు పరిపూర్ణబోధ నెఱిగినవారు చూచువారికి బాలురరీతిగాను పిశాచములరీతిగాను, వెఱ్ఱివాండ్ర వలెను వర్తింపుచుందురు కావున వారిని దెలియుటకష్టము. ౨౪౬.

కం॥ మలయాద్రి యున్న చెంచులు। కిల చందన భూరుహము లెయింధనమటంచు । క్కలిగలుగఁ బట్టియట్టులె । చులకన సుమియింటగల్గు సూరిభూషణుడు ♦ బహుమాన్యుడు దూరస్థుడు ♦ తెలియనివారికి దెలిసేది కఠినము । తెలివిచే దెలిసితే తెలియ జేసినబోధ సూరిభూషణుడు ♦ బహుమాన్యుడు దూరస్థుడు॥ ౨౪౭॥

తా. మలయపర్వతమున వాసము జేయు చెంచువాండ్రు చందన పుకట్టెల నేపొయ్యికిగట్టియలుగా నుపయోగింతురు వీలననగా అక్కడ చందనపువృక్షములు విస్తారము అట్లే గురువును దగ్గరయుండిన యెడల నాతనిమీదభక్తి యెక్కువగానుండదు. కావున గురువు దూరముగా నుండవలయును అప్పుడే యాతనిమీద నధికభక్తియుండును. ౨౪౭.

కం॥ దూరమునను౦డి విన్నను। జేరును సజ్జనుడు గురుని చెంతకు బోధకై । గోరియు దుష్టుడు గోరడు। దూరస్థుడు గాక గురుని గూడియుండి ♦ యెట్లనియన్న దూరాన నుండి ♦ కోరితు మ్మెదతమ్మి జేరి తేనియగ్రోలు । నారీతి నెఱుగవు చేరికప్పలు

మ్మితోఁ గూడియుండి ♦ యెట్లసియున్న దూరాననుండి ॥౨౮౮॥

తా. పూదేనెయుండా స్త్రిగల మధుపములు [తుమ్మెదలు] సరసిజము లెంతదూరముననున్నను వానిలోఁ జేరి మధుపానము జేయును. కప్పలు తామరపుష్పముల చెంతనున్నను వానిలోని మధువును పానము సేయజాలవు, అట్లె పరిపూర్ణ బోధయందాసక్తిగల సజ్జనులు యెంతదూరదేశమున నున్నను సద్గురుని పాదారవిందముల జేరి బోధను దెలిసికొందురు. అట్లుగాని దుర్జనుడైనవాడు సద్గురు చెంతనున్నను బోధను గననోల్లడు. ౨౮౮.

కం॥ వాసిని దెలిసిన శిష్యుని । యాశ్రమమునకుఁ దగినబోధ
యతనికిఁ దెలియం । జేసి ముదమంద జేసెడి దేశికుడే ముఖ్యు
డనుచు దెలిసికోవోయి ♦ కనియాతని గలిసికోవోయి ♦ చేసి
నదయతో నీయాశ సంపూర్తిలు । వ్రాసినవేసుకో చూచెదుత
రువాత దెలిసికోవోయి ♦ కనియాతని గలిసికోవోయి ॥ ౨౮౯॥

తా. మంచిచెడ్డలను తెలియనేర్చిన శిష్యుని, ఆతనియాశ్రమమునకు (అనగా బ్రహ్మచర్య, గార్హస్థ్య, వానప్రస్థ, సన్యాస, ఆశ్రమములలో నేది యూ దానికి) తగిన బోధ నతనికుపదేశము చేసి ఆతని సంతోషింప జేయనేర్చిన గురుడే ఉత్తముడు. అట్టివానిని కనిపెట్టి, ఆతని నాశ్రయింపుము. అట్లు చేసిన యెడల నీ యభీష్టములన్నియు తీరును, నీవిది నిజమని నమ్ముము. కావలయునన్న నేను వ్రాసియిచ్చెదను చూడుము॥ ౨౮౯॥

కం॥ మంతనమున గురుబోధను । నెంతో వింతనుచు నమ్మి
తిం తేగదయో । వింతలు గనరావని ధా । వంతయమునందేటి వా
సి బ్రతుకంతకంతే ♦ చింతలు లేని గతిగానఁడంతే ♦ అంతకంత
కు వాని కలిచాద స్వమేగాని । సంతసమాటములేటి సంభోగిం
చెడువాని బ్రతుకంతకంతే ♦ చింతలు లేని గతిగానఁడంతే ॥ ౨౯౦॥

తా. శిష్యా, కుటిలుడైనవాడు నొకపరిపూర్ణము నెఱిగిన సద్గురునొద్దకువచ్చి యాతని బోధను గల చింతగానంక వినని యెంచి యాతనికి శుశ్రూషాదులొనర్చి యాతని యొద్ద వింత లేమియుగానక మిగుల విచారగ్రస్తుడై యుండును. ఎట్లనగా ధర్మపత్ని యొక్క పొందును మేలుగాదని యెంచి వారకాంతలతోడి సాంగత్యము చేయు జారపురుషునను,

తాను యిచ్చించిన సుఖములు సుఖములేకావని తెలిసికొని విచార
గ్రస్తుడై యుండును. ౨౫౦.

కం॥ తనగురుబోధను దాఁజది। వినవినుజనవితతిమదికివింత
యియీబో। ధనునేర్పకున్న వ్యర్థము।జననంబనిశోఁచిశరణు
శరణనునట్లు♦ వెంటనె వారు దరిఁజేరునట్లు ♦ ఘనమైనయుక్తిఁ
జేకొను వాఁడేశిష్యుడు। అనుమాన మేమియుఁగనరాదువిన
వోయిశరణనునట్లు ♦ వెంటనెవారు దరిఁజేరునట్లు॥ ౨౫౧॥

తా. తాను ఈపరిపూర్ణబోధను చదువునప్పుడు మిగుల నాసక్తితో వినునట్టిజనులసమూహమునకు, వినువారలు అయ్యా మేమీబోధదెలిసికొనకపోయినయెడల మాజన్మమునిరర్థకము, అని చెప్పి శరణాగతులయిబోధను దెల్పుమని చెప్పునటుల, వారికిసందేహములెల్లయువీడునట్లుబోధించువాడె శిష్యుడు. వాడేపరిపూర్ణమును దెలిసినవాడు.

కం॥తనభార్యరూపురేఖలు। తనపుత్రులసద్గుణములుతన
సంపదయు। దనపెరటిచెట్టుమందును। దనగ్రామపుసాధుజ
నులుతనకు మెప్పానా ♦ యీయిలలోనెంతటివారికైన ♦ విన
లేదనీవహల్యను జూచిమోహించె। ఘనవాహనుండుచక్క
నిభార్యగలిగుండి తనకుమెప్పానా। యీయిలలోనెంతటివా
రికైన॥ ౨౫౨॥

తా. శిష్యా, తనభార్యయొక్క రూపరేఖావిలాస సౌందర్యమును, తనకుమారుల మేలిగుణములును, తనకలిమియు, తనపెరటిలోకాయుచెట్టుమందును, తనగ్రామమునందుండెడు సాధుజనులును, తానుమెచ్చుకొనడు. అది యెట్లనగా దేవేంద్రుడు తనకు మిగుల సౌందర్యవతియైనశచీదేవి భార్యగానుండియు, ఆమెయొక్కసౌందర్యస్థితిపడక, పరభార్యయైన అహల్యనుచూచిమోహించి, ఆమెకొఱకాడి పడరానికష్టములకును, శాపములకునుపాత్రుడయ్యెను. ౧౫౨॥

కం॥ జతనముగదాఁచి చదువుము। రతనమ్ములహారమిది
యురసికులగలమా। యతనము దసికనేబహు। యతనముగా
వించిశెప్పి యిచ్చితినేను ♦ బోధకుబందోబస్తారమూను। ర
తనాలెల్లా రాళ్ళురతనాలంచసియుంటే।రతనాలీపద్యాలేరసికు

తెలియఁగదరివినీకిచ్చితినేను♦బోధకుబందోబస్తారచూడ॥ ౨౫౩॥

తా. శిష్యా, ఈకందార్థములే రత్నములు. అట్టిరత్నములయొక్క-సమూహమైన నీగ్రంథమే రత్నహారము. ఇది రసికజనులకంఠము నందుండునది. దీనిని సేసుగాను మిక్కిలిశ్రమపడితీసుకొని వచ్చియిచ్చితినిదీనినిమిక్కిలి భద్రముగానుంచుకొనుము. ఈపద్యములుపరిపూర్ణబోధకుబందోబస్తుగానుండును. దీనిని బాగుగాచదువుకొనుము రాళ్లు రత్నములుగావు. ఈపద్యములేరత్నములని తెలిసికొనుము. ౨౫౩.

కం॥ వినర్చి చెప్పనేర్చిన । మనుజులకే దీనిలోనిమర్మము
దెలియున్। వినఁజెప్ప నేరకుండిన। మనుజులు నీబోధలోనిమ
ర్మమెఱిఁగెదరా ♦ దీనందుండె ధర్మమెఱిఁగెదరా♦ జనులేకొ
బ్బరికాయ తిననేర్పుగలవారు। తినవచ్చునాకోతి తనకాకా
యబ్బిన మర్మమెఱిఁగెదరా ♦ దీనందుండె ధర్మమెఱిఁ
గెదరా॥ ౨౫౪॥

తా. ఈగ్రంథముతనకులభించి నంతనేతనకు బోధయంతయు దెలియునను. కొనరాదు. వినను, చదువను, గురువుయొద్దనుండి, నేర్వకున్న, దీనియందలి మర్మము దెలియనేరదు గురుముఖముగాదీనిం జదువనేర్చినవానికిదీనియొక్క-మర్మము దెలియునుగానిసామాన్యులకు దెలియనేరదు. [మనుజులకు] టెంకాయనుతిననేర్చినవారికే టెంకాయలభించినపుడు తినసాధ్యపడునుగాని, తినను తెలియనికోతిటెంకాయదొరకినను తిననేర్చునా. నేరదు. ౨౫౪.

కం॥ తానెంత లెస్సచదివిన । దీనినిఁదెలియంగఁగలఁడెదేశి
కవర్యుం । బూనిక సేవించనియెడ । మానవులది యెట్లటన్న
మఱివినవోయి♦ నామాటందు మనసుంచవోయి♦ వానకాల
ములోని వర్షమొకబిందు । వైనమింటను నిల్వదదినిశ్చయ
మేకద మఱివినవోయి♦నామాటందుమనసుంచవోయి॥ ౨౫౫॥

తా. ఈగ్రంథమునుతానెంతబాగుగాజదివినను గురుకారుణ్యప్రసాదము లేకపోయిన యెడల, ఇందలిమర్మము మనస్సున కెక్కదు, ఒక్క-యంశమేనియు మనస్సున నిలువదు. వర్షాకాలములోని నీటిబిందువులలో నొక్కటియైనను ఆకాశమునందుండదో అట్లే ఒక్కయంశమే

నియు మనస్సున నిలువదు. ౨౫౫.

కం॥ నన్నాశ్రయించినావని । యన్నా యీబోధనీకునతు
కుటకొఱకై । యెన్నో యుక్తులు చెప్పితి । విన్నా వాదీనినీవు వి
డువకెప్పటికి ♦ నాయాజ్ఞను గడువకెప్పటికి ♦ నన్నునీవునిన్ను
నేఁగన్న వేఱెట్టిదో । నన్నునీవు విడవునిన్ను నే విడ లేనువిడువ
కెప్పటికి ♦ నాయాజ్ఞను గడువకెప్పటికి॥ ౨౫౬॥

తా. నీవునాశరణుఁజొచ్చినావునిన్నాదరింపవలయుననుతలంపు
న నీకీబోధను జెప్పితిని. అదినీకుమనస్సున బాగుగా నాటుటకొఱకై
యెన్నెన్నో యుపమానములను జెప్పితిని. నీజెప్పినదానిలో నేదియు
నీవుమఱువవద్దు, నీవెన్నడును నాయాజ్ఞ నతిక్రమింపకుము. మనమిద్ద
రము పరస్పరము జూచినవేళ యెట్టిదోగాని నీవునన్ను విడిచి యుండ
లేవు. నేనును నిన్ను విడిచి యుండజాలను. ౨౫౬.

కం॥ పతియైననుసతియైనను । సతిసాహాసపరులుగాకయాం
తర్యమునన్ । రతివేళలజ్జపడస । తతికలుగదుచూడు మట్లత
గదులజ్జింప ♦ గురుశిష్యులకిట్లతగదులజ్జింప ♦ మదినినీవిట్లనమ్మ
తిచేసి యే యేసం । గతిసన్నడుగుము బోధస్థితినీకుదృఢపఱతుఁ
దగదులజ్జింప ♦ గురుశిష్యులకట్లతగదులజ్జింప॥ ౨౫౭॥

తా. శిష్యాదంపతులలో జాయయైననుపతియైననురతిసమయ
మునందుల్లాసమునుండకసిగ్గుతో నున్న యెడలసంతోషముకలుగనేర
దు. అట్లెగురుశిష్యులదగ్గరలో నెవ్వరైనను సిగ్గుపడిచెప్పవలసినపుడు చె
ప్పకపోయినను, అడగవలసినపుడుఅడగకయైననునుండిన సఫలము క
లుగ నేరదు. కావుననీవులజ్జనువదలి ధైర్యముతో నీకుగోచరముకా
ని సంగతులనుఅడుగుము. నేనునునీసంశయములనుదీర్చెదను. ౨౫౭.

కం॥ రతికొఱకుఁగాదెసతిపతి । కతిహితమతి సేవసేయున
టువలెబోధ । స్థితినీకుఁగుదురుటయును । మ్మతితో గురు సేవసే
యుమానీతిమంతా ♦ అభిమానము పోనీతిమంతా ♦ అతనికిద
యరాగ మరనిమిషమునబోధ । స్థితినీకుఁగుదిరించునిగ్గువిడిచి
కొలువుమానీతిమంత ♦ అభిమానము పోనీతిమంతా॥ ౨౫౮॥

తా. భోగెచ్ఛంగదా చర్యలునిజనాయకులకు పరిచార్యలో

నర్చుట. అట్లు నీవు సుబోధ బాగుగా నలవడుటకొరకై గురునకు పరిచర్య సేయుము. దేహముమీది యభిమానము వదలిపోవును. నీవు లజ్జవిడిచి గురుపరిచర్య చేసినయెడ నీమీద గురునకత్యంతానురాగము కలుగును. నిన్ను అరనిమషములోపల పరిపూర్ణజ్ఞానిగా జేయును. ౨౫౮.

కం॥ నీమానసమున సంశయ । మేమాత్రము నిల్వంబోకు
మింక నాకోడే । నామాట నిశ్చయము నే । నేమాత్రము దాం
చ లేదు నీకోడుసుమిన్నా ♦ యింతకు మిక్కిలి యింక లేదు లెమిన్నా।
నామీంద తలంపుంచిన నుమఱువకింక నేను। నీమీంద దయయుం
తు నిజమిందుకే మొట్టు నీకోడుసుమిన్నా ♦ యింతకు మిక్కిలి
యింక లేదు లెమిన్నా॥ ౨౫౯॥

తా. శిష్యా నీమనస్సున సంశయము లేవియు నుంచుకొనకుము. నాకు దెలిసినదంతయు నీకు జెప్పితిని, నాకోడు నే నేమియు దాచలేదు దానికి మించినదిక యేమియు లేదు. నామీద జ్ఞాపకముంచినన్ను మఱవకుము నీయాన. నేను నీమీద దయయుంచి నిన్ను మఱవకుందును ఇది యేమనకిరువురకు వాగ్దత్తము ౨౫౯.

కం॥ నాగురుబోధను నిచె । బాగుగ విని నిందసేయు భ్రష్టు
ల మాటల్లోఁగొని విడిచెడ విడిసి । కేగురుండీలాటిబోధ నెఱింగిం
చండోయి ♦ యెఱుకలోని దెఱింగించునోయి♦ ఆగురుబోధల
నన్నిటి నెఱింగుంచి । నాగురుబోధనే నయముగ నీకిచ్చి తెఱింగిం
చండోయి ♦ యెఱుకలోని దెఱింగించునోయి॥ ౨౬౦॥

తా. ఈబోధను నీవెఱింగించినప్పుడు నీచెవినిసింపదించు భ్రష్టుల మాటలు విని బేలుపోకుము. నీకెట్టిగురుడును, ఈలాటిబోధను నెఱిగింపడు తక్కినవారి బోధలయంతయు నెఱుకయందుండును. అట్టి యెఱుకతో సంబంధించిన బోధలన్నియు నాకుం దెలియును. అటు దెలిసియుంచియు నీకదిడుపదేశము చేయక, ఉత్తమమైనట్టి, అస్మద్గురుప్రసాదమైనట్టి ఈబోధను నీకచ్చుచున్నాను. ౨౬౦

కం॥ నిక్కముగ బీరపీచుల। చిక్కుసుమీవిచ్చ రాదు ఛీయీ
యెఱుకకే । మక్కువనే బోధించిన । చక్కని బోధాగ్ని చేత
సాధించుపోరా♦ విచ్చెను చింత చాలించుకోరా♦ చొక్కమా

సీ॥ బోధ కెక్కడి కీజ్ఞాను । దక్కినబోధల దిక్కునూడకు దీనిసా
ధించుపోరా । విచ్చెనుచింత చాలించుకోరా॥ ౨౬౧॥

తా. ఎటుకతో సంబంధించిన బోధలు బీరకాయపీచుల చిక్కుల వలెమిగులచిక్కుగానుండును. అట్టిచిక్కునువిచ్చుటకు నెవ్వరికినిసాధ్యము కాదు. అట్లువిచ్చుటయుతగదు. అట్లు సద్గురుడుచేయడు. నీవాటి నంతయువదలిపెట్టుము. ఎటుకను, నేనుబోధించిన పరిపూర్ణజ్ఞానముచేత నశింపజేయుము. అట్లు జేసితివేని విడరానిచిక్కులన్నియు వీడి చింతలన్నిటిం బాపును. ఈపరిపూర్ణబోధను యింకేబోధయు నీడుకాజాలదు ఇతరబోధలనుతలయెత్తియైనను చూడకుము. ఈయచలబోధను సాధింపుము. ౨౬౧.

కం॥ అడవి యుసిరికేయు జలనిధి । బొడమినలవణంబటం
చుంబొంగడిసరీతిగ । బుడమిని నీస్థలమందున । గడువేడుకనీ
వు నేనుగలి యుటవినరా ♦ నీనా ప్రేమ గలిసెంగన్గొనరా ♦ విడు
వు నీవు నన్ను విడలేను నేనిన్నుం । గడువేడ్కనీవు నెక్కడంబోకని
లచిట్లుగలియుటవినరా ♦ నీవా ప్రేమ గలిసెంగన్గొనరా॥ ౨౬౨॥

తా. ఆరణ్యప్రదేశమునందు కాచు యుసిరికకాయలు సముద్రజలమునందుండులవణమును జేరి యెట్లురుచియిచ్చునో అట్లె మనమిద్దరము ను ఇక్కడ జేరితిమి నేను నిన్నువదలను నీవు నన్నువదలవు ఉసిరికయు లవణమును జేరి రుచియిచ్చునటుల మన మిరువురమును జేరి నప్పుడు మిగుల ప్రకాశింతుము. ౨౬౨.

కం॥ పెద్దలనిందయొనర్చకు । బెద్దలసేవించుకొనకుంబిరిది
వియకుమే । పెదలతో వాదించకు । బెద్దలుబోధించుమాట
పెడచెవులవినకు ♦ పెద్దలునడుచు నడతనేమనకు ♦ పెద్దలకన్న
నేంబెద్దనంచనుకోకు । పెద్దలంగనుంగొన్న । బ్రియముతో మ్రొ
క్కుము పెడచెవులవినకు ♦ పెద్దలునడచునడతనేమనకు॥ ౨౬౩॥

తా. పెద్దలనునిందింపకుము, పెద్దలనుసేవించుటకు వెనుకదీయకుము వారితో వాదములుపెట్టుకొనకుము. వారుచెప్పుదానినిసావధానముగావినుము వారునడుచుప్రకారము నీవునుండుము వారలకంటె నీవుపెద్దవనియనుకొనకుము వారిని కన్నప్పుడువారికి నమస్కారాదు

లోనర్పుము. ౨౬౩.

కం॥ పెత్తనమున నేనుంగిలఁ। జెత్తనువిసనలసెఁ జీమచిన్న
తనము నే। హత్తుకొని దినుసుజక్కెర। నిత్తఱిసీరెంటినీకు నిష్ట
మేదైతే ♦ చేకొనుమదెస్పష్టమేదైతే ♦ పెత్తనమునఁ జేఱు పెం
పొందుచుండును। జత్తములోఁ దెలియు చిన్నతనమే మేలు। ఇ
ష్టమేదైతే ♦ చేకొనుమదెస్పష్టమేదైతే॥ ౨౬౪॥

తా. ఏనుగు పెద్దతనము వహించియు భూమింపబడియు అమక సఫునుదినవలసివచ్చెను. అట్లుకాని అడవిగలచీమపుట్టినాడిచక్కెర నుతినును. కావున నీరెంటిని బాగుగా గాంచి నీకేది యిష్టమో తెలిసిచే యుము బాగుగా విచారించిచూచిన యెడల పెద్దతనమువహించిన యెడ లచేటుకలుగునని తెలియునగును. కావున యెల్లప్పుడును చిన్నతనములో అనగా అడకువలో నుండుట యే మేలు. ౨౬౪.

కం॥ తననుశరణన్న వారల। మనస్సెట్టిదో తెలిసిచూచి మ
ఱిదెల్పఁదగుఁ। వినువారికిఁదగినట్టిది। యుపదేశమువారలభా
వములతో చాతుర్యమున ♦ వికాసమున నతిచాతుర్యమున ♦ ఘన
మాయునయీబోధకరుణవిచ్చెతిదీనిఁజ। చ్చినదనుకనినరనచ్చి
నదాఁక మఱువకునుతి చాతుర్యమున ♦ వికాసమున నతిచా
తుర్యమున॥ ౨౬౫॥

తా. తనకెవరైతే శరణుజొత్తురో వారిమనోభీష్టంబులు బాగుగా నెఱిగి వారిమనోభావంబులకుందగిన బోధలనను గ్రహింపవలయునని పె ద్దలు చెప్పియున్నారు. నేనునునీహృదయము ... నీకేసద్బోధను జేసి తిని నీవునుదీనిని చచ్చునంతకు. హృదయమందుంచి మరచియుండకుము.

కం॥ చెప్పఁదగుగురుఁడుబోధను। జెప్పినపని జేసెనేని శిష్యా
గ్రణికిక। జెప్పఁదగుం జెప్పినపని। తప్పినవాడం చెనేని యు
దలచిబోధ। యుద్దరికుండఁ దగదట్టివేధ ♦ చెప్పినముంగానిబో
ధ చెప్పెడిపనులన్ని। చెప్పఁగూడనువాని తప్పులు పెట్టిదయు
దలఁచిబోధ ♦ యుద్ధరికుండఁదగదట్టివేధ॥ ౨౬౬॥

తా. గురువు,తనశిష్యుడు తాను చెప్పినపనులు చేయుచుండిన యెడలఅతనికిబోధ దెలుపవలయును. అట్లుచేయక పోయినను కూడ అత

నిపై కోపము చేయక బోధింపవలయును అతనికి చేయరానిపనులను చేయుమని చెప్పియతనిని కష్టపరుప గూడదు. ౨౬౬.

కం॥ ఇవివిను మనినను సుజనులు। చెవియొగ్గద రివియుస్పృష్టిం జేసిన్ కృతికిబల్। చవిం బుట్టింతు న వెట్టన। శివుండు కళానిధినిం
జక్కం జేసిన లేదా ♦ నీ మదిశంక బాసెన లేదా ♦ అవనిలో శ్రీరాముల వగుః నేనాహల్యా। నెవరేమియనకుండ సవరించినుగుణిగం
జేసెన లేదా ♦ నీ మదిశంక బాసెన లేదా॥ ౨౬౭॥

తా. సజ్జనుల సొందకుభోయిదీనిని వినుమని చెప్పిన యెడల వింనురు. తక్కిన వారలను గూడ రుచిగలుగునట్లుగా సవరించి చెప్పవలయును. గురుపత్నియైన తారను సంభోగించిన చంద్రుని పంచ మహాపాతకములలో నొకటియైన పాతకమునుండి విముక్తుంగా జేసి తన శిరమునందు శివుఁడు ధరియించెను. దేవేంద్రుడు మారువేషముతో నహల్యతో సంభోగించెను. గౌతమహర్షి తన భార్యయైన అహల్యను పాషాణంబగునట్లుల శపించెను. రాముని పాదస్పర్శముచేత నహల్యను పవిత్రురాలుగా జేసెను. ఎట్లనగా చంద్రుని శివుండు మహాదేవుడు మోక్షము, నహల్యను, శుద్ధములుగా చేసినట్లు ఆ ట్లనుసరించి శిష్యుని చేయవలయును. ౨౬౭.

కం॥ గురుసూచనలైన నరులను। మఱిమఱి విలువన్నుఁ జను పుణ్యపద్యములక్। గురుసూచనయెఱుంగని యానరులను విను మంచిజనుల నగుబాగుగదరా ♦ అది యెట్లన్న నిం కనేం జెల్పెద రా ♦ పురుష సంగతి లేని పాలంతి కెక్కడి కళాశాస్త్రము। మరసి మొప్పైన నారికి ప్రౌఢ సతీవలెన గుబాగుగదరా ♦ అది యెట్లన్న నికనే జెల్పెదరా। ౨౬౮॥

తా. పరిపూర్ణమును గురించి గురూపదేశము బొందిన వారికి, ఈపద్యములను వినిపించిన ప్రయోజనము గలదు. అట్లు గురుని అనుగ్రహము లేనివారికి పద్యములను వినుపించుటయు వ్యర్థముగాదు. పురుష సాంగత్యము లేదని యెఱుంగని చిన్న ముగ్ధస్త్రీకి, కళాశాస్త్రము చదివిన ఉపయోగముండదు. దానికే, పురుషునితో సంభోగించుటయు దానిచేతను ప్రౌఢ కుపనిపించిన, ప్రయోజనముకలదు. ౨౬౮.

కం॥ ఎవరున్న నేమిభయమని। సవరింతురుదప్పులున్న సా
ధులువిసిన౯। సవరింతురు సుమ్మివి విని। యవినీతులునింద జే
యునయ్యో దేమోయీ♦ అందులో మనదిపా య్యో దేమోయీ♦
భవనాశస్థితిలేనిపద్ధతి యీబోధనవ్వురుగవినిపించుచాటేలమా
టేలనయ్యో దేమోయీ♦అందులో మనది పా య్యో దేమోయీ॥

తా. మనముచదివినేప్పుడు దానిలోనేమేనియు దప్పులున్న యెడ, సభనిట్టివారలున్నారని చూడక ఇదితప్పుఇదిఒప్పుచెప్పి సవరింతురు. దుష్టులైనవారుతప్పులను జూచిగ్రంధకర్తను దెలియనివాడని నిందింతురుగానివాటినిసవరింపరు. వారట్లుతిట్టుటవలనమనకు రాబోయ్యేదేదియు లేదు. పోపొయ్యేదియులేదు. కావునపరిపూర్ణ బోధను ఎల్లవారియెదురను బహిరంగముగా జెప్పుము. ౨౬౯.

కం॥ పుట్టింటబిడ్డబహుగా।దిట్టయియుండినను నెవరు దిట్ట
రు భువిలో। బుట్టింటివారికోడలు। దిట్టయినను నత్తవారు ది
ట్టేరుసుమ్మీ♦చేతులకొద్దికొట్టేరుసుమ్మీ♦ అటువలెనేబహు
దిట్టయినశిష్యుని। దట్టుడుగురుమూర్తి వట్టివారుచాల తిట్టేరు
సుమ్మీ♦ చేతులకొద్దికొట్టేరుసుమ్మీ॥ ౨౭౦॥

తా. ఇంటపుట్టినబిడ్డ యెంతదుష్టుగానుండినను। తల్లికూతును యేమియు జెప్పదు. ఇంటికోడలే ఆలాగుండెనేని ఆపెను పడరాని పాట్లను చెందజేయుదురు. అనగామిగుల హింసింతురు. అట్లె సద్గురుడైనవాడు తనశిష్యుని పుట్టినింటి బిడ్డవలెజూచును. వాడెంత దుష్టుడైనను వానిపై కోపమునెందడు తక్కినవారలు శిష్యునికొట్టియు తిట్టియు హింసింతురు. ౨౭౦.

కం॥ అందముగఘనులుమెచ్చెద। రెందుకుమెచ్చెదరు దీని
నితరజనంబుల్। చంద్రుడుదయంబందిన। సింధువుచెలరేగిన
ట్లుచెలగునె చెరువుల్♦ కోనేళ్లుబావులునూతు లేరుల్♦మం
దయూనల పొందు మగవారెనుతిచేతు। రెందుకునుతి జేతురిల
షండపురుషులు చెలగునెచెరువుల్♦ కోనేళ్లు బావులునూతు
లేరుల్॥ ౨౭౧॥

తా. శిష్యా. ఈపరిపూర్ణబోధను, దానినితెలిసినగొప్పవారలు

మెచ్చుకలరుగాని, సామాన్యులు మెచ్చజాలరు, చంద్రోదయమైనపు డు సింధువు ఉప్పొంగునేగాని సామాన్యమైన యేరులును, తటాకములును సంతోషింప నేర్చునా. నేరదు. అల్లిమగువలపొందును,రతిసౌఖ్యమెఱింగిన [పురుషత్వముగల] పురుషుడు సంతోషింపజాలునేగాని, నపుంసకు లెఱుగజాలరు. ౨౭౧.

కం॥ కాకంబులుసంపూర్ణతటాకస్థజలంబు లెట్లుద్రావక
తృషచే। గైకొనునోకుంభజలము। లీకలియుగమందు దుష్టు
లింపుమీఱఁగను♦నిర్ద్వంద్వబోధకంపుపాటీనను♦మీకుదీని కెలం
కెమూకేలయిట్టిచీ। కాకుచొక్కడ మైతెగ్గకొందు ముందురు
ఇంపుమీఱఁగను ♦ నిర్ద్వంద్వబోధకంపుపాటీనను॥ ౨౭౨॥

తా. కాకములు నిర్మలంబులైన తటాకాదులయందలి స్ఫటిక జలములచే పిపాసం దీర్చుకొనక మిగుల మలినమైన ఘటములయందుంచియుండు జలములనే పానము చేయును. అదేవిధమున. ఈకలియుగమునందు దుష్టజనులు నిర్మలమైఉత్కృష్టమగు నచల పరిపూర్ణ బోధను జెందక ఉపయోగములేని యోగభ్యాసములయందును, మెలుకయొక్క మార్గములయందును మనస్సును చొప్పించుచుందురు. వారుపరిపూర్ణజ్ఞులనుగేళిసేయుచుందురు. వారిమాటలు మనకువలదు.

కం॥ కుత్సితమతియగు పురుషునిఁ। జెచ్చెర వినుమనుచుఁ
జదువ శిష్టులవలెదా। ముచ్చటపాలుగవినడివి। కుచ్చులకు
ళ్ళాయి కుక్కకూన కెందుకురా♦పిడుదాకుదుగ్ధ పానమెందుకు
రా ♦ హెచ్చైనముత్యాల పచ్చలపతకము।గుచ్చి పేరుగఁ జేసి
తెచ్చి వేసినఁగోతి కూన కెందుకురా♦పిడుదాకుదుగ్ధ పానమెం
దుకురా॥ ౨౭౩॥

తా. కుత్సితమైనబుద్ధి గలమనుజుని యొద్దకు బోయి ఈబోధనువినుమని చెప్పినయెడల, వాడువినయముతో గూరుచుండి సావధానముగా వినునా, వినడు. అదియెట్లనగా శునకమునకు కుచ్చులుకట్టి జిగినాపని చేసినయొక మంచికుళ్లాయిని తలపై నిడిన,అదినూరక కూర్చొని యుండునా,ఉండదు. కుక్కలయొక్క రక్తమును పానము చేయు పిడుదునకు క్షీరపానము చేయించిన ద్రావునా, త్రాగదు. మిగుల విలువగల

ముక్తాహారమును. పచ్చలపతకముతో గూర్చి యొక్క క్రోతిమెడయందు వైచిన, మర్కటము కుదురుగానుండునా, ఉండదు. ఎటులనైన తేకుల్లా యుని కుక్కకును. క్షీరమును పిడుదునకును, ముక్తహారమును క్రోతికిని యిడుటనిరర్థకములో అట్లె కుత్సితునకు బోధించుటయు నిరర్థకము. ౧౭౩.

కం॥ అక్షయబోధస్థితిగల। లక్షణవేత్తలకు మెప్పులైనకృ
తులతోఁ। గక్షుకుఁదప్పులు కుమతి ప। రీక్షింపుచునుండు నె
న్నో రీతులవినుమీ॥ తద్భావమీరీతిగఁ గనుమీ॥ మక్షికమె
ప్పుడు మానిసుగంధాదు లీక్షింపు వ్రణము ప్రత్యక్షమేగద యె
న్నో రీతుల వినుమీ॥ తద్భావమీరీతిగఁ గనుమీ॥ ౧౭౪॥

తా. శిష్యా, నాశములేని-ఈబోధయొక్క స్థితినిన్ని, దీనిలక్షణమున్ను బాగుగా నెఱిగిన పెద్దలయొక్క మెప్పునకువచ్చునటుల నీగ్రంథమును రచియించితిని, దుష్టబుద్ధితనతంౘడియుంచిపోయిన కాణాచియందుతప్పులు కనిపెట్టుచుండును. [ఉంచినధనముచాలదని చెప్పుచుండును.] అదియెట్లంటేని ఈగలు, మంచి సుగంధములైను పరిమళవస్తువలపై వ్రాలి వాని సౌగంధ్యంబునుం గ్రోలక, దుర్గంధములైన కురుపుల మీదను వ్రణముల మీదను వ్రాలి వాటి దుర్గంధమునే గ్రోలును. కావున దుష్టులును గ్రంథమునందలి గుణములను గ్రహించక దోషములనే యెన్నుచుందురు. అట్లుచేయుట సరికాదు. ౧౭౪.

కం॥ రమ్మనిపిలువనిదే ప। ద్యమ్ములు చదువంగవచ్చియవి
నిందించుఁ। సమ్మతిగాకరు మనుజుని। యిమ్మహినదియెట్లటన్న
నిట్లులెవినుమీ॥ వానిబుద్ధినిట్టులెకనుమీ॥ బొమ్మలాటాడిం
చుబొమ్మతానొకటిఫ। పొమ్మని యనిహాస్యమొనరించినను
బోకయట్లులెవినుమీ॥ వానిబుద్ధి నిట్టులెకనుమీ॥ ౧౭౫॥

తా. ఈగ్రంథమునువినిదీనియందలి గుణదోషముల నెఱింగింపుడనివారినిరప్పించిఅడుగుటకుమునుపే[అనగా వారినిరమ్మనిపిలుచుటకుమునుపే]వచ్చి గ్రంథమునందలిపద్యములయందు దోషారోపణముచేసి, గ్రంథమును గ్రంథకర్తనున్ను నిందింతురు. దుష్టులందరు-ఈలాగుననే జేయుదురు. అది యెట్లంటేని. బొమ్మలాటయందు నడుమ నడు

మహాత్స్యము చెప్పఁబొమ్మనునెంతపొమ్మని కసరిననుపోదు. అదిఅక్క డనేయుండి నాటక పాత్రములను ఆతంక పఱచుచుండును. ౨౭౫.

కం॥ వటియించినచన్నులుగల । కుటిలాలిని నిందఁజేయు
గుత్తపురవికఁ । ఎటువలెఁదనతప్పెఱుఁగక । యటువలెగ్రం
థమునుమెచ్చఁ డతిదుర్జనుండు॰ లేనిదెతప్పు వెదకుచునుండు॰
ఇటువంటిబోధనే నెఱుఁగుటెట్లనుకోక । కటువాక్యములు
పలికిఘనులఁగాసిలఁజేయు నతిదుర్జనుండు॰ లేనిదెతప్పు వెదకు
చునుండు॥ ౨౭౬॥

తా. వ్రాలిన స్తనములుగలవృద్ధాంగనంజూచి, కఠినకుచద్వయ ముగలతే బ్రాయపురాలు పరిహాసముచేయును. కుంభములనుబోలి యుండు తన స్తనములును కొంతకాలమునకు ఆలాగువ్రాలిపోవుననిఆ లోచించక పరిహాసింపుచుండును. దుర్జనుడైనవాడును ఈగ్రంధము నందలివిషయమును తానెట్లుదెలియ నేర్తునో అందులకేది యుపాయ మోయనియాలోచింపకగ్రంధమును వృధానింద జేయును. పెద్దలను.ఉ చ్చరింపరాని మాటలాడి, కష్టపెట్టి వారిమనంబులను రోయునట్లు జేయును. ౨౭౬.

కం॥ గురువర మీనాసందున । నెఱుకను తెరగలిగియుం
డెనిన్నాళ్లు సుమీ। కరుణారసేక్షణములం। జెరదీసితి రెఱుక
మాటదీతెక్కడికిఁ॰ జాలునుబోధదూర దెక్కడికిఁ॰ బరిపూ
ర్ణమునలేని యెఱుకను జూపించి । యెఱుక లేదని యంటిరెఱుక
లేదాయెను దీతెవిక్కడికిఁ॰ జాలునుబోధదూరదెక్కడికి॥ ౨౭౭॥

తా. ఇకశిష్యుడుగురునకు జెప్పుచున్నాడు, గురురాజా, ఇన్నినా ళ్లుగురునకునునాకునునడుమ నెఱుకయనుపరదాయొకటియుండెను. దే వరివారి యనుగ్రహముచేనా తెరతొలగి పోయెను. ఎఱుక నేటితోన శించెను. దానిమాటయె యింక లేదు. తమరుబోధించినపరిపూర్ణబో ధయికనన్ను విడిచిపోదు, దేవరవారు, యెఱుకనులేదని తెలియజెప్పిదా నిని పోగొట్టితిరి. తమరనుగ్రహముచే యెఱుక పాటిపోయెను. ౨౭౭.

కం॥ ధారుణిఁగొంతచరించితి । చారించితిఁగానియీవిచా
రమునేనె । వ్వారలుసెప్పగవినలే । దారయమీనోటవిన్నా

నయ్యాగురుమూర్తి ♦ తరమా నుతిఁ జేయ మీకీర్తి ♦ సారసనే
త్రపురారిసీరజ భృందారకముఖులైన। నేరరుమిముఁదెలియ
నయ్యాగురుమూర్తి ♦ తరమానుతిఁ జేయమీకీర్తి॥ ౨౭౮॥

తా. గురువర్యా నేనును ఈలోకమునందనేక దేశములుదిరిగితిని. అనేకులతో తత్వవిచారము చేసితినిగాని యింతవఱకునీసాటిలేని పరిపూర్ణబోధను నేనెందునువిననైతి. ఈయుత్కృష్టమైనబోధనుతమదగ్గఱనుండియే నేనుదెలిసికొంటిని, మీయొక్కయశస్సునుపొగడుటకునాకుశక్యమాశక్యముకాదుఅయ్యా మిమ్ముంబొగడుటకుబ్రహ్మావిష్ణుమహేశ్వరాదులునుయింద్రాది దేవతలును నేరరు.మిమ్ముదెలసికొననేరరు. ౨౭౮.

కం॥ ఘటమెదుటఁ బెట్టిచూపిన। యటువలె బయలుండ జూపియతిమాయలచే। నటియించుచున్న యెఱుకను। దృటిలోవిడిపించితిపుడు తీఱెనాశంక ♦ మదిఁబుట్టను ప్రీతింక ♦ ఎటుదోఁచ కిలువెడలి యటుమిమ్ముఁజూచిన। ప్పటినుండిద యఁజేసిప్పటిదాఁకఁ భోధింపఁ దీఱెనాశంక ♦ మదిఁబుట్టనుప్రీతినింక॥ ౨౭౯॥

తా. ఒకపాత్రమునుకన్నెదుటంబెట్టిచూపించినటులపరిపూర్ణమును స్పష్టముగా కనుపఱచితిరి. అనేకవిదములైన మాయలతో మెలగెడునెఱుకను ఒక్కక్షణములోపల విడిపింపజేసితిరి నామదినున్న సందేహములన్నిటిని బాపితిరి. ఇకనామనంబున నేలాటి సందియములును కలుగవు. నేనేమియు దోచక సంసారాబ్ధినుండి దరిజేరుటకు తెరువేదియుగానక స్వగృహమునువదలిమిమ్ము నాయదృష్టవశంబున గన్నమొదలుయింతవరకు మీరునాకు బోధించితిరి అంతబోధ విని నందుననాకెల్లసంశయములును దీరెను. ౨౭౯.

కం॥ ఒరులునేననక యుండిన। దెలిఁగింపుమదేమొ బయలు నేనొరులంచుఁ। ఎఱుకెవ్వరు భేదనవలె। నెఱుకనునున్నదనియుంటె యదిలేదంచనుకో ♦ నేనునినునీమదిని లేదనుకో ♦ ఎఱిఁగియీలేనెఱుక యట్లలేకుండినం। బరిపూర్ణమనుదాని నెట్లు గుర్తెఱిఁగెద వదిలేదంచనుకో ♦ నేనునిను నీమదిని లేదనుకో॥ ౨౮౦॥

తా. (ఇంక గురువు చెప్పుచున్నాడు) తనకును యితరులకును భేదము నెంచకుండుటయే బయలు. తన్నును ఇతరులను భేదబుద్ధితో జూచుటయె ఱుక. నిజముగా మనకును. ఇతరులకును పరస్పరము భేదములేదు, కావున ఎఱుక లేనిది అట్టి లేనిదే యెఱుకనుఉన్నదని చెప్పిన యెడల పరిపూర్ణమును లేదని చెప్పవలయును. కావున యెఱుక లేనిదె ను. నేను నీవు అనునది లేనే లేదని తెలియుము. ఎఱుక మొదటయుండును. అట్టి యెఱుక చేత పరిపూర్ణమునుగని యెఱుకను త్యజింపవలయును. ఎఱుకను మొదటనే లేదని చెప్పిన యెడల పరిపూర్ణమును ఎఱుగుటయెట్లు కావున పరిపూర్ణమునుగన్న తరువాత యెఱుక లేక పోవును. ౨౮౦.

కం॥ నాబుద్ధికిసరి పడ్డది। నీబుద్ధేగాని యెన్ని నేర్పులఁగనిశ్
శీ బద్ధుల యాబుద్ధులు। నాబుద్ధికిమెప్పురావు నాతండ్రివిన
రా ♦ సెబాసు నిన్నే తండ్రిగనరా ♦ ఈబుద్ధినిఁక మానకేబుద్ధిఁ
బూనకు। మేబుద్ధిఁబూనిన నీబుద్ధి చెడిపోవు నాతండ్రివినరా ♦ సె
బాసు నిన్నే తండ్రిగనెరా॥ ౨౮౧॥

తా. ఎల్ల విధములను, నాబుద్ధికిసరియైనది నీబుద్ధి యేను నీబుద్ధిని నేడుమిగుల మెచ్చెదను. మంద బుద్ధుల యొక్క బుద్ధులనేనెల్లను వారి బుద్ధు లెఱుకతో సంబంధించియుండునా కూననాముద్దులపట్టి నే చెప్పెదా నింవినుము. నివంటికుమారునిగన్న తండ్రియే తండ్రి వాడే ధన్యుడు ఈబుద్ధి నియెప్పుడునువిడువకు. ఇంక నేయుపదేశమును గ్రహింపకు. ఇంక నే బోధ నైననువింటివేని నీబుద్ధి చెడిపోవును గావున నీబోధను మఱవకుము ౨౮౧.

కం॥ కొట్టితిఁదిట్టితిశ్రమలం। బెట్టితినీమనసు చెవులఁబెట్టక
పెడగా। బెట్టితి మొట్టితి వెడలం। గొట్టితినీమనసు దెలియగోప
ము లేక ♦ సరి తెలిసితివోపిక పోక ♦ పట్టుమిచ్చెదనింక పట్టేమి
లేదాయె। బట్టుమిచ్చెదబోధ గట్టివాడవురోరి కోపము లేక ♦ స
రి తెలిసితివోపిక పోక॥ ౨౮౨

తా. బిడ్డా, నిన్ను కొట్టితిని, తిట్టితిని. నిన్ను పెట్టరాని బాధలం బెట్టితిని నీవు చెప్పుమాటలమనసరిగా వినకయునుంటివి. నీతలమీద మొట్టితివి. నిన్నింటనుంచి వెడలగొట్టితిని, నిన్నిలాగు యిడుములం బెట్టినదన్నియును నీయొక్క మనస్సును శోధించుటకొఱకేయని తెలియుము. నీవు

క్క మనస్సును బాగుగా దెలిసికొంటిని. నీవుమిగుల గట్టివాడవు. ఇది గో నీకుబోధనిచ్చుచున్నా నుగ్రహింపుము నీవుకడ తేరిపోదువు. ౨౮౨.

కం॥ నీవెంతకొట్టితిట్టిన। నేవిడిచెదువాడగాను నీచరణం బుల్ । చావైన బెండ్లి యైనన్। నేవిడువనటంటిగట్టి నిజభక్తుం డౌరా ♦ నేగనుగొంటి నీనిష్ఠలౌరా♦ కావున నీకిట్టి ఘనమైన బోధను। వేవేగ దయచేసితి నీవిదివిడువకునిజభక్తుడౌరా♦నే గనుగొంటినీనిష్ఠలౌరా॥　　　౨౮౩॥

తా. నీవునేనెంత కొట్టినను తిట్టినను నాపాదములే శరణముల నిజెప్పి దృఢమనస్సుతోనుంటివి. వివాహమైనను చచ్చినను నాచరణ ములయందే కావలయునని చెప్పితివి. నీవేనిజమైన శిష్యుడవు. నీవే నిజమైనభక్తుడవు. నీయొక్క నియమనిష్ఠలన్నియు నేను జూచి మెచ్చు కొంటిని కావున నీవట్టివాడవయినందుననే నీకీబోధ నిచ్చుచున్నాను, ఇంతశీఘ్రముగా నీకనుగ్రహించినదియు దానంబట్టియే. ఈబోధను గ్రహించి వదలిపెట్టకయుండుము.　　　౨౮౩.

కం॥ నానోటిమాటవెంబడి। దానెప్పుడు సంచరించె దగు నీచిత్తం। బేనడిగనియీబోధ ని। దానంబిచ్చితినిదీని దాచుకో సుమ్మా♦నిత్యమునీవుచూచు కోసుమ్మా♦ యేనరుడైననిన్నీ బో ధనడిగిన। వానిమనసరయక వానికిజెల్పదు దాచుకోసుమ్మా♦ నిత్యము నీవు చూచుకోసుమ్మా॥　　　౨౮౪॥

తా. నేచెప్పినటుల నడచెడువాడవు కాబట్టి నీకీబోధ ననుగ్ర హించితిని. నేను నీచిత్తవృత్తిని బాగుగాకనిపెట్టియే నీకీపరిపూర్ణ బో ధం దెలియ జెప్పితిని. దీనినినీవుభద్రముగా దాచుకొనుము. ఇదయేనీకు కాణాచి. అట్లుదాచి ప్రతిదినమును దానినిమనస్సునకు తెచ్చుకొని స్మ రించుచుండుము. నేనెటులనైతే నీమనంబుశోధించినపిదప నీకీబోధను జెప్పితినో అట్లెనీవునుచిన్నవరైనను ఈబోధను ఉపదేశముచేయుమని యడిగినపక్షమున, వారిమనస్సులను శోధింపక బోధనునొసంగకుము.

కం॥ కన్నదివిన్నదిలేకయు। నున్నదిపరిపూర్ణమనుచు నూ హానెత్తీగినన్ । గన్నదికన్నట్లెచనును। నన్నరయగ నెవ్వరు న్నారామీందనడుగ♦ విన్నావా యున్నవారెవ్వరనగ♦ నిన్ను

బోలికగాను గన్నులపండుగై। తిన్నగ గలిగుండు నిన్నను తెలి
దీయ నామీాదననుగ♦ విన్నా వాయున్న వారెవ్వరనగ॥ ౨౮౫॥

తా. కనునదియు వినునదియు కానిదే పరిపూర్ణమని ఊహచేసె ఱుగుము. పరిపూర్ణము కనను వినను నేరదు. అది యెల్లెడల నిండియుండును. అట్లునీ వెఱిగినపక్షమును, పరిపూర్ణమును కని యెఱుక తనకు తానె నశించిపోవును. అట్లు యెఱుక బోయినతరువాత ఎఱుగువారును అడుగువారును ఉండరు. తరువాత యుండువారలు పరిపూర్ణ మొక్కటిదక్కయింకెవ్వరును లేరు. నీవునీవు అను చెప్పుచున్న యెడల కన్నుల పండుగగా నుండునుగాని ఆనేను నీవు అను అహంకారమను తెరను తీసి వైచిన వెనుక నంతయు పరిపూర్ణముగానె తెలియబడును. ౨౮౫.

కం॥ లేనిజగమెఱుక లేదని। మానుగనది దెలిసినపుడు మర్మ
ము లేకనె। గానబడు బట్టబయలై। మానుగ గలిగుండు నెందు
జూచిననందు♦ అందముగాను జూచినముందు♦ అందునిండ
నరాక యెందుజూచినబయలు। సందుసందులనిండి పొందశక్య
ముగాక చూచిననందు♦ అందముగాను జూచినముందు॥ ౨౮౬॥

తా. జగమెఱుకల రెంటిని లేదని దృఢముగా నెఱిగిన వెనుక, కొంచెమైనను మఱుగు లేక పరిపూర్ణము స్పష్టముగా కనబడును. ఏవైపు నెందుజూచినను గానంబడుచునుండును. ఇక్కడ యున్నది ఇక్కడ లేదని చెప్పుట కలవికాక, ఎల్ల యెడలను, యెల్ల సందులయందు బొందులయందును పరిపూర్ణము అందముగా గాన్పించుచుండును. దానిని పొందుటకు నెవ్వారికిని శక్యము కాక యునుండును. ౨౮౬.

కం॥ నమ్మనిజమ్ముగ మనమున। ముమ్మాటికి నెఱుక జోలి
మూరొక్కనక మదిన్। నమ్ము మచలమ్ము లెన్నగ। నిమ్మళము
గనిల్చిచూడ నీవు నిల్వలేవు♦ నమ్మకు మెఱుక యదినమ్మ లేవు♦
తమ్ములలోన నిమ్ముగ వెలిగెడు। తమ్మొదయని నేను నమ్మ
బల్కితి సుమ్ము నీవు నిల్వలేవు ♦ నమ్మకు మెఱుక యదినమ్మ
లేవు॥ ౨౮౭॥

తా. నే చెప్పిన మాటలను నమ్ముము ముమ్మాటికిని నీకు యెఱుక జోలివలదు. పరిపూర్ణ మొక్కటియే నిజమని నమ్ముము. బాగుగా నాలోచిం

చిచూచి తివేని నీవేలబద్ధమని తెలిసికొనుచున్నవు. బాగుగా నాలోచించి చూచినయెడల నీవు అనుసందేనిల్వదు. నీకు మొదటనే తామరలయందు మధుపానముచేయు తుమ్మెదవంటి దెలుకయని నీకుజెప్పలేదా అట్టి యెలుకను వదలిపెట్టుము. ౨౮౭.

కం॥ తెలవాయనునీకజన్మము। కలయమ్యోజగంబు తెల్లఁగ నుగోనుచుండఁగ । గలమేలుకొన్న పిమ్మట । నిలువగ లేదయ్యె నెలుకనిక్కముసుమ్ము ♦ నమ్మినదానినీవికనమ్ము ♦ ఎక్కడఁ జూచినఁబిక్కటిల్లుచు బయలు । మక్కువఁగలిగుండునికుక్కల నంతట। నిక్కముసుమ్ము♦ నమ్మినదానినీవికనమ్ము। ౨౮౮॥

తా. ఎలుకయను కలనుండి మేలుకొంటివి. పరిపూర్ణమును మేలుకువనుకాంచితివి ఎలుక అబద్ధమని తెలిసికొంటివి. జగమెలు కలు రెండును కల్లలాయెను. పరిపూర్ణోదయమాయెను. అట్టియుదయమైనపిదప ఎలుక నిలువలేక పారిపోయెను. ఎలుక లేదని దృఢముగా నమ్ముము. పరిపూర్ణమొక్కటియే నిత్యమైనదియు సత్యమైనదియు కావున దానినే నమ్మియుండుము. ఎవంకజూచినను పరిపూర్ణము నిండి వ్యాపించియుండును. ౨౮౯.

కం॥ ఖండాఖండములొందక । నిండినపరిపూర్ణమొకటిగనెట్ నెలుకనుదా । ఖండించిచిజడంబుల । దండిగఁబరిపూర్ణమెలుఁగ నుండువారెవరు ♦ మండితముగను నిండువారెవరు ♦ఎండ లోపలనున్న దండచేఁతెటిచాటు । మొండిదేహము లేకయుండునట్లనెచూడుముండువారెవరు ♦ మండితముగను నిండువారెవరు॥ ౨౯౦॥

తా. అఖండమైనటువంటిదియు, [అనగా భాగింపనలవికానిదియు] సర్వదిశలయందు నిండినదియునైన ఈపరిపూర్ణమును తెలిసికొనుము. చిద్రూపముగాను జడస్వరూపముగాను (అనగా శరీరాత్మలరూపము) పరిణమించియుండునీయెలుకను పాఱద్రోలుము. అట్లెలుక పోయినపిమ్మట పరిపూర్ణము నెఱుగువారెవ్వరును లేరు. అనగా పరిపూర్ణ

మొక్కటియేనుండును. ఎల్లను నొక్క పరిపూర్ణమే నిండియుండును. ఎండయందు జీకటి కనుపడక దాగి యుండునటుల, నీపరిపూర్ణమునందును, ఎఱుకతో సంబంధించిన నీశరీరాదులు గానంబడవు.

కం॥ ఇదిమర్మమనుచు నెఱుఁగక । విదితజ్ఞులనుచు నన నేడు
వేత్తలమాటల్ మదిలోనిల్పకు మంత్రము । మదిలో మఱచుం
డఁబోకుమా బోధరీతి♦ నిశ్చలముగ నిలుపు విఖ్యాతి♦ ఇదియ
ది యని యెఱుగ యొప్పునగలిగి। తై దప్పకు మీబోధ దైవ
మనెఱుజ్ఞప్తిమాంబోధరీతి♦నిశ్చలముగనిలుపువిఖ్యాతి॥ ౨౯౦॥

తా. ఎవరైనను, మేము వేదాంతవేత్తలము, శాస్త్రజ్ఞులమని చెప్పుచు నీయొద్దకేతెంచి యేమనియు బోధించిరేని, నే బోధించిన పరిపూర్ణముయొక్క గుట్టును నావల బెట్టి వారిమాటలను వినబోకుము నేజెప్పినదాని యెన్నడును మఱువకుము, ఈబోధననుష్ఠించి యశస్సును జెందుము. ఎఱుకను గుఱించి తలవకుము. ఈబోధయే దైవమని నమ్మియుండుము. ౨౯౦.

కం॥ కలవంటిది యెఱుకను దన । కలలో పలనైనఁగాని గానఁ
గఁబోకఁ । గల మేలుకొనినపిమ్మటఁ । గలయని చూడకు
ము నీప్రకాంక్షలు లేక ♦ యెన్నడు నీవాకాంక్షలఁబోక ♦ కాం
క్షాకాంక్షల రెంటి కలనైనఁదలచక । కాంక్షలు గల యెఱుక
కాలిపోయిన వెనుక కాంక్షలు లేక ♦ యెన్నడు నీవాకాంక్ష
లఁబోక॥ ౨౯౧.

తా. స్వప్నప్రాయమైన యెఱుకను, నీస్వప్నమునందు గూడ స్మరింపవలదు ఎఱుకయను కలనుండి మేల్కొనిన పిమ్మట, ఆకలను గుఱించి (అనగా యెఱుకను గుఱించి, తలవకుము. కలయందలి సంగతులనెవరైనను మరలదలతురా. నీవు రాగద్వేషంబులను విడిచిపెట్టుము. కలలోనైనగూడ నీకు వాటితలంపువలదు. అట్టి రాగద్వేషసహితమైన ఎఱుక నశించిన పిదప, నీకు పరిపూర్ణమునం దేలాటి భ్రాంతులునుండవు. పరిపూర్ణము రాగద్వేషాది రహితము. ౨౯౧

కం॥ లేనివియైజగ మెఱుకలు । మానసమున సత్యమట్లమాన
కతోఁచుఁ । లేనివిలేవని చూచినఁ। దానన్నదిలేక బయలుతా
నేయైయుండు ♦ తెలివిలోఁదెలివి తెలివి లేకుండు ♦ అలసినఁదె
లిసినఁ గలసిన మెలసిన । వలసినన దివెల్లివిరిసినరీతినిఁదానేయై
యుండు ♦ తెలివిలోఁదెలివి తెలివిలేకుండు॥ ౨౯-౨॥

తా. శిష్యా. సత్యములుకానివియు, సత్యములు కానివియునైన
జగమెఱుకలు రెండును. మనస్సునకు సత్యముగానే తోచుచుండును,
ఈరెండును లేనివని బాగుగా నెఱిగినపిదప, తానుఅనునది ఉండదు.(అన
గాఅహంకారాదులుండవు ఒక్కబయలే మిగిలియుండును. తెలివిలో
తెలివి లేకుండును [అనగాఅన్నిటియు నెఱుగు నెఱుక సరియైన జ్ఞానము
కాదు పరిపూర్ణజ్ఞాన మొక్కటియే సరియైనజ్ఞానము. అలసినను తెలిసిన
ను, చేసినను, మెలగినను ఏమిచేసినను పరిపూర్ణముసర్వమునిండినదై
మార్పులేమియు లేక నుండును. ౨౯-౨.

కం॥ మాటలకుమరునులక్ష్యము । బాటలచేఁజెముసుగుఱి
యు మర్మమెఱిఁగినఁ । మాటలు లేకయు బయలే। మాటకు
నొకచాటులేక మఱియుండునన్నా ♦ చూపులచేతఁ జూడరా
దన్నా ♦ రేపుమాపును లేను ప్రాపుదాపును లేను । ఆపదసం
పదయునిశము లేనిది మఱియుండునన్నా ♦ చూపులచేతఁజూడ
రాదన్నా॥ ౨౯-౩॥

తా. మాటలచేతనే లక్ష్యములు [చూపబడునది అనగా గుఱు
తుగలది ఎఱుక] కలుగును, ఆమాటలచేతనే గుఱించుచున్నట్టి ఎఱుక
యు తనయొక్కమర్మమెఱిగినయెడనాశము చెందును ఈపరిపూర్ణము
ను మాటలు వర్ణింపజాలవు. దీనినినశింపచేయనుజాలవు. ఈపరిపూర్ణ
ముఏమాటలచాటునను నుండదు. దానిని కన్నులు జూడజాలవు. దా
నికి రేపుమాపులును అనగా మొదలు కొనలును దగ్గరదూరములును
సంపదలునుదారిద్ర్యములును లేవు అట్టి యవస్థలతోడిసంబంధముఎ
ల్లప్పుడును లేక వానిచేత చలింపక పరిపూర్ణము ఎల్లప్పుడును నొక
టే విధముగా నుండును. ౨౯-౩.

కం॥ తరమా పరిపూర్ణముగన । గురుకృప లేనట్టినరులు గురుతులిసుట్లకై । పరమార్థమెఱుగ శక్యమె । గురుకృపచే దెలిసె నేని
గురుతుండదయ్యా ♦ మఱుగెఱిఁగిన మఱినిల్వదయ్యా ♦ మఱుగు దెలిసినమీఁద మఱి యెఱుక తాఁ బోవు । మఱుగుచేత నె బహు
మాయల బెట్టును గురుతుండదయ్యా ♦ మఱుగెఱిగిన మఱి
నిల్వదయ్యా॥ ౨౯౮॥

తా. శిష్యా. గురుకటాక్షము లేని మనుష్యమాత్రుడు పరిపూర్ణమును స్వయముగా దర్శింపలేడు. గుర్తుగల ఎఱుకను త్యజింపను జాలడు. అట్టి గురుకృప లేని వానికి పరిపూర్ణము దర్శింప సాధ్యముకాదు. గురూపదేశమునందిన వానికి గుర్తులేవియు నుండవు. అనగా ఎఱుకతోడి సంబంధములుండవు. అట్టి వానికి పరిపూర్ణమెఱుకల మర్మమెఱిగినపిదప ఎఱుక తానెందును నిలువజాలక పారిపోవును. వాటిమర్మము నెఱుగక యుండిన యెడల అనేకవిధములైన మాయలకు లోబడియుండును ౨౯౮.

కం॥ ద్వయదోషరహితమగుచును । ద్వయగోషముపొం
దబోక ద్వయశూన్యుడవై । ద్వయమద్వయములు గాకను ।
ద్వయమద్వయమనెడి యెఱుక దగులక తాను ♦ మిగులుట లేక
వగపు నుమానూ ♦ పగలు రాత్రులు గాక పరిపూర్ణమై బయలువై ।
వెలుగక మలవక తొలగక నలుగక దగులక తాను ♦ మిగులుట
లేక వగపు నుమానూ॥ ౨౯౯॥

తా. ద్వివిధదోషములచే విడువబడినవాడవై అనగా ఆదోషములం జెందక, రెండును లేనివాడవై అనగా శరీరాత్మలు లేనివాడవై. వీటి రూపమైన ఎఱుకతోడి సాంగత్యము లేకయుండుటచేత దుఃఖము లేకయుండుము, పరిపూర్ణము, వెలుగక, మలగక, తొలగక, నలుగక, తగులకయుండుము అట్టి పరిపూర్ణమును దర్శించి యెఱుకను వదలిపెట్టుము. ౨౯౯

కం॥ కూడి గురుశిష్యులిద్దరు । వేడుకతో బయలనున్న విధ
మాటేమెఱుకే । పీడిరిది లేసిదనుమా । చాటున నిక నేమిదోచ

దదియేమోకాని ♦ వింటిరెమీర లిదియందులోని ♦ చూడు
మీరెఱుకను వేడితివిడుమంచు। నీడుజోడును లేని యేకమైవిల
సిల్లునది యేమోకాని ♦ వింటిరెమీరలిదియందులోని॥ ౨౯౬॥

తా. శిష్యా గురుశిష్యులిరువురు పరిపూర్ణమునందున్న విధము. నెఱిగిన వెంటనే ఎఱుకను పాఱద్రోలిరి. ఎఱుక లేనే లేదని బాగుగా నెఱుగుము అది దేనిచాటునను లేదు. పరిపూర్ణమెఱుకల రెంటిని బాగుగా దెలిసికొని, నిజముకాని యెఱుకను వదలిపెట్టుము. ఈడుజోడు లేనిదియు, నిత్యమైనదియు, సత్యమైనదియు ఒక్క పరిపూర్ణమే యని నెఱుగుము. ౨౯౬.

కం॥ ఎఱుక నెఱుంగనిబయలున। గురుడును శిష్యుండనువారి
గొడవలునికమీ। రెఱుగరు. ఎఱుక నెఱుంగరు.। ఎఱిగినవ
న్నియునుమీరె యేనునుళ్ళక్కి ♦ యుళ్ళక్కిదా నెప్పుడుళ్ళక్కి ♦
మఱియింకమాటాడ మాటలేదాయెను। సరిలేనిబయలైతె
సరిపోయె నటుమీద నేనునుళక్కి ♦ యుళ్ళక్కిదా నెప్పుడు
ళ్ళక్కి॥ ౨౯౭॥

తా. ఎఱుకను నెగని పరిపూర్ణమునందు, గురుశిష్యులకుం జరిగిన సంవాదములు మొదలగు సంగతులుగానరావు. పరిపూర్ణము నెఱిగినతరువాత యెఱుకను జూడజాలరు. అనగా యెఱుక యేనశించి పోవును. ఇంతవరకు మనలకు తెలిసియుండు సంగతులన్నియు నబద్ధము నీవు నేను అనునదియు నబద్ధము. మనమిరువుర బద్ధము. అబద్ధమెప్పుడును నిజముగాదు. పరిపూర్ణమును దర్శించినపిదప, మనమిరువురు మాటలాడుటయనునది యేనుండదు. సమానరహితమైన పరిపూర్ణోదయమైన పిదపనంతయునుళ్ళక్కి. ౨౯౭.

కం॥ అలభద్రాచలమునిన బ। యలుగనుగుత్రెఱుగ వలయు
నెఱుక యేవిఘ్నం। దులద్రోచి గురునికృపచే। నిలువక విఘ్నేగిపో
వనిశ్చయమిదెరా ♦ కృష్ణదాసు నిశ్చయమిదెరా ♦ ఇలలోన

నెవరైన నీకందార్థములలో। పలి గూఢార్థము తెలియభక్తిమ
నుచెందరు వారు నిశ్చయమిచెరా ♦ కృష్ణదాసు నిశ్చయమి
చెరా॥ ౨౯౮.

తా. శిష్యా. పరిపూర్ణమును భద్రాచల క్షేత్రముగా నెంచవలయును. ఎఱుకను భద్రాద్రివాసుడైన శ్రీవిష్ణునిగా నెంచవలయును. గురుకృపచే యెఱుకయను విష్ణుని పోగొట్టవలయును. అట్లు విష్ణువు [ఎఱుక]మాయమైపోయిన యెడల. పరిపూర్ణ మొక్కటిమాత్రమునిత్యముగానుండును. ఇదయేగ్రంధకర్తయైన కృష్ణదాసులవారినిశ్చయము. ఈగ్రంధమును బాగుగాజదివి, దీనియందలిగూఢార్థములను గురుముఖముగా నెఱిగినమనుజుని కేలాటి భ్రమలునుండవు. ౨౯౮.

కం॥ భాగవతులనారాయణ। యోగికి జానకి యనియెడు
యువతీమణికిన్ । బాగుగ బుత్రుడనై భూ । భాగమునం గృ
ష్ణుడనుచు బ్రభవించినాను ♦ అనంతకిబ్రభుడనైనాను ♦ నా
గురుకృపచేత నయమైనయీబోధ। నేగంటికన్నంతనీకు దెల్పు
టకిట్లు ప్రభవించినాను ♦ అనంతకిబ్రభుడనైనాను॥ ౨౯౯॥

తా. శిష్యా. నాదుతండ్రి భాగవతుల నారాయణ యోగినాదుతల్లి జానకియనెడు స్త్రీరత్నము. వారలిద్దరికిని జనియించిన నన్ను కృష్ణదాసుడందురు. అనంతమ్మయనెడు యువతీమణిని చేబట్టితినినా గురుకృపచేత నీబోధ నెఱిగితిని. అట్లెఱిగిన దెల్లయు నీకుందెల్పుటకయ్యే నేనీ భూమియందవతరించితిని. ౨౯౯.

కం॥ దేశాటనంబు జేసితి। వ్రాసితిగ్రంథములుకొన్ని వర
గురుశిష్యుల్ । చేసెడుచర్చలువింటిని। రోసితి మోహార్యవేషు
రూఢిగవినుమీ♦ నీవిట్టియారూఢతగనుమీ ♦ దేశికుదయబు
ట్టజేసితి సుశ్రూషోప । దేశముగని యుపదేశ మిచ్చితిమెచ్చి
రూఢిగవినుమీ ♦ నీవిట్టి యారూఢతగనుమీ॥ 300॥

తా. నేనును అనేక దేశములను దిరిగితిని. కొన్ని గ్రంథము

లను రచియించితిని. గురుశిష్యులొనర్చు సంవాదము లనేకముల వింటిని మోక్షము మొదలగు వాటిపైగల వాంఛను వదలితిని. ఒక గురు నొద్దకు బోయి ఆయనకు, ధనార్పణము, మనోర్పణము, వాక్యార్పణము, ఆత్మార్పణము మొదలైన చతుర్విధ శుశ్రూష లను జేసి, వారి యనుగ్రహమును సంపాదించితిని వారిచే నుపదేశ మందితిని అట్టి యుపదేశము నీకు జెప్ప కృతార్థుండనైతిని. ౩౦౦.

కం॥ ఏపురుషుడు గురువర్యుని । శ్రీపాదముబట్టలేడో చె
లువుగనాతం । డీపుస్తకమునుజూచిన। నేపట్టున నిలువ కేగుని
దినిజమయ్యా ♦ నరులార మీామది దెలియరయ్యా ♦ ముదము
నననువెడలి మోక్షసతీశుడై సదయుడౌ సద్గురునిసముఖమున
కునేగునిదినిజమయ్యా♦ నరులారమీామద దెలియరయ్యా॥౩౦౧॥

తా. శిష్యా, ఏపురుషుడైతే, సద్గురుని పాదపద్మములను బూ జింపడో అట్టివాడీగ్రంథమును జదివినను, విన్నను. నిలువక పాఱిపో వును. ఇదిసత్యము. దీనిని సత్యమని మీారు బాగుగా నెరుగుడు. సం తోషముతో దారాగృహాదులను వదలి, మోక్షకాంతకు ప్రభువైన [అనగా మోక్షముచెందిన] దయావంతుడగు సద్గురుని పాలికేగి యాతనిచే బోధను గొన్నవారును జననమరణ రహితులగుదురు.

కం॥ఘనులీకందార్థంబులు । విని యీసారాంశమును గ్ర
హించినవారై। ల్లనుమదమోక్షమునొందుదు । రనవరతము ని
హసుఖంబు లందుదురిలను ♦ అష్టైశ్వర్యానందులై తగను♦
పొందుగ ధనకనక పుత్రపౌత్రులుగల్గి। సందేహముడిగి ని
శ్చలచిత్తములసౌఖ్య మందుదురిలను ♦ అష్టైశ్వర్యానందు
లై తగను॥ ౩౦౨॥

తా. ఈకందార్థములవినిన్ని, ఇందలి సారాంశమును గ్రోలిన పెద్దలు కడపట మోక్షము జెందుదురు. ఈ భూమియం దున్నంతకాల ము సుఖముగానుందురు. అణిమాద్యష్టైశ్వర్యములతో గూడుకొ న్నవారై ధనకనక పుత్రపౌత్రాదులు గలిగి సుఖంబున నుందురు.

పరలోకమునందును మోక్షసుఖము నొందుదురు. అనగా ఇహపర ములయందును సుఖంబున నుందురు. ౩౦౨.

గద్య.

ఇది శ్రీసుదచలగురువర్యుడు. శివరామదీక్షితుని శిష్యుడైన అప్పయమంత్రికి శిష్యుడగు పరశురామ వంశోద్భవ సీతారామ స్వాముల కత్యంత ప్రియశిష్యుండును. సుజన విధేయుండును, పరిపూర్ణజ్ఞుండును భాగవతుల నారాయణయోగి పుత్త్రుండును నైన భాగవతుల కృష్ణదాసాఖ్యునిచే రచియింపఁ బడ్డదియు ఎఱుక అబద్ధమనియు, పరిపూర్ణ మొక్కటియే నిజమనియు దెల్పెడు.

శుద్ధనిర్గుణ తత్త్వ కందార్థము

సర్వం సంపూర్ణము.

